2903


సంక్రాంతి సినిమా
సంచిక
1/-

అంజలీ పిక్చర్సు వారి

పరదేశి

తెలుగు. తమిళం.

ప్రొడ్యూసర్ .. ఆదినారాయణరావు

కెమెరా
కమల్ ఘోష్

రచన
కృష్ణశర్మ

ఆర్టు
టి.వి. యస్ శర్మ . వాలి

మ్యూజిక్
ఆదినారాయణరావు





చూశారా!
ఆంధ్ర దేశమం
ప్రేక్షకులలో నూత
ఉదయింప చే
మధుర వసంతం....
నేడే చూడండి
నిర్మాత-దర్శకుడు
బి.యన్.రెడ్డి
స్టూడియో....
వాహిని



... అజంతా వారి ...

వయ్యారిభామ

యస్. వరలక్ష్మి, సులోచనాదేవి, నాగేశ్వరరావు, సి.యస్.ఆర్

కుటుంబరావు, కృష్ణవేణి, గంగారత్నం

డైరెక్షన్... పి. సుబ్బారావు

మ్యూజిక్... రాజేశ్వరరావు, పాటలు... సముద్రాల, ...మాటలు... ఆత్రేయ

ఆర్టు... ప్రసాద్, కెమెరా... జితిన్ & చౌదరి, మేకప్... మంగయ్య .... డాన్స్... ఈశ్వరలాల్

ప్రొడ్యూసర్స్... యస్. లక్ష్మీనారాయణ & పి. సుబ్బారావు. స్టుడియో... న్యూటోన్

డిస్ట్రిబ్యూటర్లు: ఆంధ్ర: విజయలక్ష్మీ ఫిలింసు, విజయవాడ. సీడెడ్: వసంత పిక్చర్సు, గుంతకల్లు.

ఇతర వివరములు: అజంతా పిక్చర్సు, మద్రాసు 17.

రాజ్యం పిక్చర్సు వారి

దాసి

రాజ్యం · కాంతకుమారి · హేమలత ·
కనకం · సూర్యకాంతం · కాంతమ్మ ·
N.T. రామారావు · రంగారావు ·
రేలంగి · శ్రీవత్స · దొరస్వామి

ప్రొడ్యూసర్
రాజ్యం
సూపర్‌విజన్ డైరెక్టర్
ప్రసాద్

డైరెక్టర్
C.V. రంగనాథ దాస్

కథ — సదాశివబ్రహ్మం —
పాటలు — ఆత్రేయ
కెమెరా —
మ్యూజిక్ — సుబ్బరామన్
ఆర్టు —
డాన్సులు — కృష్ణమూర్తి

రాజ్యం పిక్చర్స్ — మదరాసు - 17

జనవరి విడుదల



లక్ష్మీకాంత . కృష్ణకుమారి కనకం .
జగ్గయ్య చంద్రశేఖర్ రేలంగి .
రామమూర్తి . నటించిన

భారతలక్ష్మి వారి,

ప్రియురాలు



డైరెక్టర్
గోపీచంద్

పాటలు
అనిసెట్టి

మ్యూజిక్
రాజేశ్వరరావు అద్దేపల్లి

ప్రొడ్యూసర్
డి. కృష్ణమూర్తి

ఆంధ్ర: గోకులకృష్ణా ఫిలిమ్స్, విజయవాడ.
సీడెడ్: శాంతి పిక్చర్స్, గుంతకల్లు.
మైసూర్: జయంత్ పిక్చర్స్, బెంగుళూరు.
నైజాం: శ్రీమయూర్ ఫిలిమ్స్, సికిందరాబాదు.

జెకొస్లొకియాలో ప్రఖ్యాతిగాంచిన 'స్కోడా' కంపెనీవారిచే తయారుచేయబడిన

ట్రాక్టర్లు, డీజిలు యింజన్లు

స్కోడా డీజిలు యింజను ల్ నుండి 80 హార్సుపవరు వరకు హ్యాండ్ స్టార్టింగు వాటర్ కూలింగ్ మరియు

★

26 హార్సుపవర్ "జెటర్" ట్రాక్టరు డీజిలు ఆయిలుతో పనిచేయును. బొంబాయి ప్రభుత్వమువారితో ప్రత్యేక సర్టిఫికేట్టు పొందినది. అన్ని రాష్ట్రములలో ప్రసిద్ధిచెందినది. దీనిపైగల అన్ని ట్రాక్టరుల కంటె తక్కువ ఖర్చుతో ఎక్కువ పనిచేయును. ధర తక్కువ. నవీనపద్ధతులతో తయారు చేయబడినది. వాయిదాల పద్ధతిమీద కూడా యివ్వబడును. విడిభాగములు, సర్వీసు ఎల్లప్పుడు లభించును. ట్రాక్టర్లకు పనికివచ్చు అన్ని వ్యవసాయ పనిముట్లున్నూ, ట్రైలర్లు దొరకును. ఒకసారి మా షో రూముకు దయచేసి చూడండి.

ఏజంట్లు: కృష్ణా, గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరి, విశాఖపట్టణం జిల్లాలకు

ది పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్

ప్రొప్రయిటరు: వల్లూరుపల్లి కేశవరావు చౌదరి

S. B. 42. కాళేశ్వరరావు మార్కెట్టు, విజయవాడ 1.

బాలసుధ

శ్రీ పాటిబండ్ల కృష్ణమూర్తి శాస్త్రి అండ్ సన్స్, రాజమండ్రి.

మద్రాసు ఆఫీసు: నం 10, గణపతిమొదలివీధి, రాయపేట, మద్రాసు - 14.

మనోరంజితమైన

ప్రేమలీల

ఊదు వత్తులు

ది యునైటెడ్ కన్సర్న్

శ్రీ వాణీ కాలేజి

స్టేషన్ రోడ్ స్థా 1928 రాజమండ్రి.
1952 & 53 సంవత్సరాల S. S. L. C., ఆంధ్రా & బెనారస్ మెట్రిక్, అలహాబాదు & ఆంధ్రా యింటరు, బి. ఏ. పరీక్షలకు బోధించు ట్యూషన్. ఫెయిలైతే ఫీజు వాపసు.
ప్రాస్పెక్టసు 0-2-0

GUARANTEED PRIZE TO EACH & EVERY WINNER

ముగింపు తేది 27-1-1952 — బహుమతులు 15-2-52

కాంపిటీషను నెం. 4-A

అంతా సరిగానున్న అన్సరుకు	రు.	1,000
ఒక తప్పుతో నున్న ప్రతి అన్సరుకు	రు.	150
రెండు తప్పులతో నున్న ప్రతి అన్సరుకు	రు.	20
మూడు తప్పులతో నున్న ప్రతి అన్సరుకు	రు.	5

How to win_Fill up each dash with one apt letter

1.	Difficult to bear a severe	L O S S
2	It is really a—to live a peaceful life	J O —
3	Speak the truth and you will be--to God	—E A R
4.	This is everywhere without your knowledge	S—Y
5	A word meaning nothing	N I —
6	Animal	—A T
7	It is usually dear to everyman	—I F E
8	Beggars do not this anything	O W —
9.	He is always hoping to win	L O--E R
10	Money	G—L—
11.	Merry	G—Y
12	Scheme	P L A—

ప్రవేశరుసుము: [illegible] రు. 2-8-0 [illegible]

కాంపిటీషను నెం. 4-B

అంతా సరిగానున్న ప్రతి అన్సరుకు	రు.	1,000
మొదటి రెండు వరుసలు సరిగానున్న ప్రతి అన్సరుకు		100
మొదటి ఒక వరుస సరిగానున్న ప్రతి అన్సరుకు	రు.	20

50

ఇక్కడ చూపిన గడులలో 5 నుండి 20 వరకు (8, 5, 17, 20, 19, 18, 6, 7, 14, 15, 11, 10, 9, 12, 16, & 13) గల అంకెలను [illegible] మొత్తం 50 (ఏబది) [illegible] ఒకసంఖ్య ఒకసారి మాత్రమే వాడవలెను.

ప్రవేశరుసుము: [illegible] రు. 2-8-0 [illegible]

నిబంధనలు:— (కాంపిటీషను నెం. 4-A కు 4-B కు) [illegible]

[illegible]

నోబుల్ ట్రస్ట్ కో., సామర్లకోట. (S. I.)

NOBLE TRUST Co., SAMALKOT (S I.)

FRUITOL

THE FRUIT COCK-TAIL

SWAN

Preferred for mellow moments

MANUFACTURERS

THE INDIA CANNING INDUSTRIES LTD

VIJAYAVADA - 2

Madras & South Contact

Sovereign Sales Agency Ltd..

11-12 Second Line Beach, Madras1·

రాజులు ఆఫీసర్స్ నస్యం

ఒక చిటికెడుపీల్చితే దానినాణ్యత మీకే తెలుస్తుంది.

అన్ని చోట్ల దొరకును.

కె. జి. రాజులు అండ్ బ్రదర్సు

నస్యం తయారీకులు : : విజయవాడ 2.

శతమూలికాది లేహ్యము

[illegible] 40 దినములకు మందు రు 18.

శ్రీ భుజంగరావు వైద్యశాల

[illegible]

వినపాముల సీతారామయ్య అండ్ కో.,

పాత్కురోడ్డు :: విజయవాడ.

గుంటూరు బ్రాంచి :: రైలుపేట, గుంటూరు.

ఏజన్సీలు : ఒంగోలు - చీరాల - [illegible] - తెనాలి - [illegible] - రాజమండ్రి.

"పెట్టర్", "పెట్టర్-ఫీల్డింగ్" ఇంజన్లు, "కిర్లోస్కర్" పంపులు, చెఱకుగానుగలు, "కిర్లోస్కర్-బ్రమ్" మోటారు పంపుసెట్లు.

కృష్ణా, గుంటూరు, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు.

గాస్ లాంతర్లు

400 కాండిల్ ఎవర్ నికెల్‌పాలిష్ గ్రాండ్ కొత్తవరుకు 10 సం॥ గ్యారంటీ దీనిభాగములు చాలా కాలం వుండును. మెషీనుపై అమెరికా కాలోతయారైనవి. పెద్దసైజు కిరసనాయిల్ శీఘ్రం మార్కెట్లలోని అన్నిటిలోకి శ్రేష్ఠ మైనది. వత్తి, రెంచి వగైరాలతో యివ్వబడును. ధర రు 39/. పోస్టేజి రు8/- ధరలు త్వరలో రు 72/-లకు హెచ్చింపబడును గాన వెంటనే ఆర్డరు యివ్వండి.

Midland Trading `o., Ltd
Post Bo› 16605, (F) Calcutta 4

ఫోటో మార్కు పరిమళ వక్క పొడి

ప్రస్తుతంలభించుచున్న వక్కపొడులలో మా ఫోటోమార్కు పరిమళ వక్కపొడి శ్రేష్టమైనది

5 వీశలు (15 తులములు) ప్యాక్ లోను, విడిగా ఒకమణుగు ప్యాకెట్టు తక్కువ ధరలకు (F. O. R. మదరాసు డెలివరి) సప్లయి చేయగలము.

శ్రీకాకుళం, రాజమండ్రి, విజయనగరం మొదలగుచోట్లలో ప్రసిద్ధిపొందినది.

మీకు కావలసిన విక్రయదారుల వివరములకు మాకు వ్రాయండి.

యం. సుబ్బరాయులుశెట్టి అండ్ సన్సు,

132, ఆదియప్పనాయుడు వీధి, మద్రాసు - 1

తంతి: "SUPERIOR"   టెలిఫోను: నం. 4784.

శ్రీ గంపెళ్ళ నారాయణమూర్తిగారి అద్వితీయ

బ్లడ్‌టోన్

రక్తమును శుద్ధిచేసి నరములకు బలమునిచ్చి ఆరోగ్యమును వృద్ధిచేయు టానిక్

BLOOD TONE

మోడల్ ఫార్మసీ

విజయవాడ

నపుంసకతైలం


అంగ, నరములు బలహీనత చెంది చిక్కినను, తిరిగి యథాప్రకారమై స్త్రీ సౌఖ్య మనుభవించుటకు ఈ తైలం ప్రఖ్యాతి చెందినది.

1 సీసా రూ. 10/ పోస్టేజి వి.పి. రూ 1-0-0.
ఆర్డరుతో రు 1/- పంపవలెను.

డా॥ రత్నం సన్సు మెడికల్‌హాల్
మలకపేట బిల్డింగ్సు,
హైద్రాబాద్, దక్కన్.



పి. కన్నాంబ



సచిత్ర వారపత్రిక

జనవరి 1952

సంపాదకుడు:

శివలెంక శంభుప్రసాద్

ఆంధ్రపత్రికా ముద్రణాలయము, మద్రాసు. 1

వెల: ఒక రూపాయి.

సంపుటము 44 సంచిక 10

★ తెలుగు టాకీలు ★
(1931—1950)

1931

1 కృష్ణా మూవీటోన్ — 'ప్రహ్లాద'

1932

2 సాగర్ పిక్చర్సు — 'పాదుకా'
3 ,, ,, — 'శకుంతల'

1933

4 కృష్ణామూవీటోన్ — 'సావిత్రి'
5 ఈస్టిండియా ఫిలిమ్సు — 'సావిత్రి'
6 [illegible] — 'చింతామణి'
7 సరస్వతీ టాకీస్ — 'పృథ్వీపుత్ర'
8 ఇంపీరియల్ — [illegible]
9 ఈస్టిండియా — 'రామదాసు'

1934

10 వేల్ పిక్చర్సు లిమిటెడ్ — 'సీతాకళ్యాణం'
11 ఈస్టిండియా ఫిలిమ్సు — 'లవకుశ'
12 అరోరాఫిలిం కంపెనీ — 'శ్రీకృష్ణ తులాభారం'

1935

13 అరోరా — 'అహల్య'
14 భారత లక్ష్మీ పిక్చర్సు — [illegible]
15 రాధాఫిలిం కంపెనీ — 'కుచేల'
16 ,, ,, — 'లంకా దహనం'
17 స్టార్ కంబైన్సు లిమిటెడ్ — 'హరిశ్చంద్ర'
18 వేల్ పిక్చర్సు లిమిటెడ్ — 'కృష్ణలీల'
19 అరోరా ఫిలిం కంపెనీ — 'అనసూయ'

1936

20 శ్రీ సత్యనారాయణ ఫిలిం కంపెనీ — 'ప్రమీలార్జునీయం'
21 ఓరియంటల్ క్లాసికల్ పిక్చర్సు — 'భక్త కబీర్'
22 ఈస్టిండియా ఫిలిం కంపెనీ — 'సతీ-అనసూయ'
23 శ్రీ కృత్తివెంటి నాగేశ్వరరావు — 'ప్రేమ విజయం'
24 సరస్వతీటాకీస్ లిమిటెడ్ — 'ద్రౌపదీ వస్త్రాపహరణం'
25 లక్ష్మీ ఫిలిమ్సు — 'ద్రౌపదీ మాన సంరక్షణం'
26 [illegible] ఫిలిమ్సు — 'సతీ సులోచన'
27 శ్రీ [illegible] — 'సంపూర్ణ రామాయణం'
28 [illegible] — 'వీరాభిమన్యు'
29 [illegible] పిక్చర్సు లిమిటెడ్ — 'మాయా బజార్'
30 శ్రీరామా ఫిలిమ్సు — 'సతీ తులసి'

1937

31 వెంకట నారాయణ [illegible] — 'విజయదశమి'
32 స్టార్ కంబైన్సు లిమిటెడ్ — 'సారంగధర'
33 [illegible] లిమిటెడ్ — 'దశావతారాలు'
34 [illegible] — [illegible]
35 [illegible] మూవీటోన్ కంపెనీ లిమిటెడ్ — 'మోహినీ రుక్మాంగద'
36 భారత లక్ష్మీ పిక్చర్సు — 'రుక్మిణీ కల్యాణం'
37 [illegible] మూవీటోన్ — [illegible] 'నారాయణ'
38 అరోరా ఫిలిం కార్పొరేషన్ — 'విప్రనారాయణ'
39 [illegible] — 'బాలయోగిని'

1938

40 [illegible] — 'తుకారాం'
41 శ్రీరామా ఫిలిమ్సు — 'చిత్ర నళీయం'
42 ఆంధ్రాటాకీస్ — 'సత్యనారాయణ వ్రతం', [illegible] 'రంగా', [illegible]
43 రోహిణీ పిక్చర్సు — 'గృహలక్ష్మి'
44 జయా ఫిలిమ్సు — 'జరాసంధ'
45 [illegible] ఫిలిం కంపెనీ — [illegible]
46 టి. వి. రామానందం, రాధా ఫిలిం కంపెనీ — 'కచదేవయాని'
47 కుబేరా ఫిలిమ్సు — 'మార్కండేయ'

సం.	సంస్థ	చిత్రం
[illegible]	సారథి ఫిలిమ్సు లిమిటెడ్	'మాలపిల్ల'
[illegible]	ఆంధ్ర సినీటోన్ లిమిటెడ్	'[illegible]'
[illegible]	ఆంధ్ర టాకీస్	'మోహినీ భస్మాసురం'

1939

సం.	సంస్థ	చిత్రం
51	ఫేమస్ ఫిలిమ్సు	'[illegible]'
52	ఈస్టిండియా ఫిలిం కంపెనీ	'వరవిక్రయం'
53	శారదా రాయలసీమ ఫిలిమ్సు	'[illegible]'
54	వాహిని పిక్చర్సు లిమిటెడ్	'వందేమాతరం'
55	రామగోపాల్ పిక్చర్స్ అండ్ ఆంధ్ర సినీటోన్	'[illegible]'
56	జయా ఫిలిమ్సు	'[illegible]'
57	[illegible] ఫిలిమ్సు	'[illegible]'
58	సారథి ,,	'[illegible]'
59	లక్ష్మీ సినీటోన్ కంపెనీ	'[illegible]'
60	[illegible] ,,	'[illegible]'
61	జగదీశ్ ఫిలిమ్సు	'[illegible]'
62	డి. వి. [illegible] అండ్ [illegible] ఫిలిం కంపెనీ	'[illegible]'

1940

సం.	సంస్థ	చిత్రం
63	[illegible] పిక్చర్సు	'[illegible]'
64	[illegible] ఫిలిమ్సు	'[illegible]'
65	[illegible] పిక్చర్సు	'[illegible]'
66	భవానీ పిక్చర్సు	'[illegible]'
67	వాహిని ,,	'[illegible]'
68	[illegible] ,,	'[illegible]'
69	ఆర్. యస్. పిక్చర్సు	'[illegible]' '[illegible]'
70	[illegible] ఫిలిమ్సు	'[illegible]'
71	[illegible] ,,	'[illegible]'
72	జగదీశ్ ,,	'[illegible]'
73	[illegible] ,,	'[illegible]'
74	ఫేమస్ టాకీస్	'[illegible]'

1941

సం.	సంస్థ	చిత్రం
75	ఫేమస్ ఫిలిమ్సు [illegible]	'[illegible]'
76	డాక్యుమెంటర్ ఫిలిమ్సు	'మహాత్మా గాంధి'
77	రోహిణీపిక్చర్సు	'తెనాలి రామకృష్ణ'
78	శోభనాచల ,,	'దక్షయజ్ఞం'
79	[illegible] ,,	'[illegible]'
80	రాజరాజేశ్వరి ,,	'తల్లిప్రేమ'
81	వాహిని ,,	'[illegible]'
82	భాస్కర్ ,,	'భక్తిమాల'
83	కస్తూరి ,,	'అపవాదు'
84	సుందరం సౌండ్ స్టుడియోస్	'[illegible]'
85	వాణీపిక్చర్స్	'చంద్రహాస'
86	ప్రతిభాపిక్చర్స్	'[illegible]'
87	ఆర్. యస్. పి. పిక్చర్స్	'తారాశశాంకం'

1942

సం.	సంస్థ	చిత్రం
88	జెమినీపిక్చర్	'జీవన్ముక్తి'
89	శోభనాచల	'ప్రహ్లాద'
90	[illegible]	'[illegible]'
91	[illegible]	'[illegible]'
92	జగదీశ్ ,,	'[illegible]'
93	[illegible]	'[illegible]'
94	[illegible]	'[illegible]'
95	[illegible]	'[illegible]'
96	[illegible]	'[illegible]'
97	[illegible]	'[illegible]'

1943

సం.	సంస్థ	చిత్రం
98	[illegible] పిక్చర్సు	'[illegible]'
99	[illegible] ఫిలిమ్సు	'[illegible]'
100	[illegible] ఫిలిమ్సు అండ్ [illegible]	'[illegible]'
101	[illegible] ఫిలింస్	'[illegible]'
102	ప్రతిభాపిక్చర్సు	'[illegible]'

1944

సం.	సంస్థ	చిత్రం
103	[illegible] ఫిలిమ్సు	'[illegible]'
104	[illegible]	'[illegible]'
105	ప్రతిభా పిక్చర్సు	'[illegible]'
106	జగదీశ్ ఫిలిమ్సు	'[illegible]'

1945

సం.	సంస్థ	చిత్రం
107	[illegible] ఫిలిమ్సు	'[illegible]'
108	రాజరాజేశ్వరీ పిక్చర్సు	'[illegible]'
109	[illegible] ఫిలిమ్సు	'[illegible]' '[illegible]'
110	[illegible] ఫిలిమ్సు	'మాయాలోకం'

1946

సం.	సంస్థ	చిత్రం
111	వాహినీపిక్చర్సు	'స్వర్గసీమ'
112	ఫేమస్ సినీ అండ్ [illegible] లిమిటెడ్	'[illegible]'
113	[illegible] ఫిలిమ్సు	'[illegible]'
114	[illegible] పిక్చర్సు	'[illegible]'
115	ప్రతిభాపిక్చర్సు	'[illegible]'

116	ప్రభాకర ప్రొడక్షన్సు	'మంగళసూత్రం'
117	సారథీ ఫిలిమ్సు	'గృహప్రవేశం'
118	రేణుకా ఫిలిమ్సు	'త్యాగయ్య'
119	తిలక్ పిక్చర్సు	'వరూధిని'
120	భారత్	'వనరాణి'

1947

121	శోభనాచల పిక్చర్సు	'గొల్లభామ'
122	వాహినీ పిక్చర్సు	'యోగి వేమన'
123	జ్యోతి పిక్చర్సు	'సేతుబంధనం'
124	శారదా ప్రొడక్షన్సు	'పల్నాటియుద్ధం'
125	వెంకట్రామా పిక్చర్సు	'బ్రహ్మరథం'
126	శోభనాచల పిక్చర్సు	'సంసారనారద'

1948

127	భరణీ పిక్చర్సు	'రత్నమాల'
128	వైజయంతీ ఫిలిమ్సు	'వింధ్యరాణి'
129	చిత్రపతి పిక్చర్సు	'రాధిక'
130	ప్రతిభా పిక్చర్సు	'బాలరాజు'
131	శ్యామలా ఫిలిమ్సు	'గీతాంజలి'
132	శోభనాచల పిక్చర్సు	'మదాలస'
133	మురళీ పిక్చర్సు	'భక్త శ్రీ సూళ'

1949

134	స్వతంత్ర ఫిలిమ్సు	'ద్రోహి'
135	శోభనాచల పిక్చర్సు	'కీలుగుఱ్ఱం'
136	పద్మనాభా ప్రొడక్షన్సు	'రక్తరేఖ'
137	భరణీ పిక్చర్సు	'లైలామజ్ను'
138	స్వస్తిక్ ఫిలిమ్సు	'ధర్మాంగద'
139	ఎం. ఆర్. ఏ. ప్రొడక్షన్సు	'మనదేశం'
140	వాహినీ పిక్చర్సు	'గుణసుందరి'

1950

141	జెమినీ పిక్చర్సు	'అపూర్వసహోదరులు' (18678)
142	అశోకా ఫిలిమ్సు	'వాలిసుగ్రీవ' (16450)
143	ఎం. ఆర్. ఏ. అండ్ శోభనాచల	'లక్ష్మమ్మ' (16000)
144	ప్రతిభా పిక్చర్సు	'శ్రీ లక్ష్మమ్మ కథ' (18888)
145	రాగిణీ ఫిలిమ్సు	'తిరుగుబాటు' (18500)
146	విజయా ప్రొడక్షన్సు	'షావుకారు'
147	శోభనాచల అండ్ బి. వి. సుబ్బారావు	'పల్లెటూరి పిల్ల'
148	ప్రకాష్ ప్రొడక్షన్సు	'మొద[illegible]'
149	ఏ. వి. యం. ప్రొడక్షన్సు	'జీవితం'
150	ప్రతిభా పిక్చర్సు	'స్వప్నసుందరి'
151	ఎలైట్ పిక్చర్సు	'పరమానందయ్య శిష్యులు'
152	నందలాల్ బటేవియా	'మాయారంభ'
153	నవీనా ఫిలిమ్సు	'ఆహుతి'
154	పక్షిరాజా	'జీవనపాట్లు'
155	యూనిటీ పిక్చర్సు	'సాయిబాబా'
156	సాధనా ,,	'సంసారం'

1951

157	టి. యన్. టి. ప్రొడక్షన్సు	'అదృష్టదీపుడు'
158	సరస్వతీ టాకీస్	'ఆకాశరాజు'
159	పద్మనాభా ప్రొడక్షన్సు	'చంద్రవంక'
160	శోభనాచల పిక్చర్సు	'తిలోత్తమ'
161	జెమినీ పిక్చర్సు	'మంగళ'
162	రాజరాజేశ్వరి పిక్చర్సు	'సౌదామిని'
163	సారథీ ఫిలిమ్సు	'అగ్నిపరీక్ష'
164	విజయా ప్రొడక్షన్సు	'పాతాళభైరవి'
165	విజయలక్ష్మి ,,	'పేరంటాలు'
166	మోహినీ పిక్చర్సు	'నిర్దోషి'
167	స్వాతి పిక్చర్సు	'రూపవతి'
168	అశ్వినీ పిక్చర్సు	'మాయలమారి'
169	జ్ఞానాంబికా పిక్చర్సు	'మంత్రదండం'
170	మోడరన్ థియేటర్సు	'సర్వాధికారి'
171	ఆర్. ఎస్. ప్రకాష్ ప్రొడక్షన్సు	'మాయపిల్ల'
172	ప్రకాష్ ప్రొడక్షన్సు	'దీక్ష'
173	వినోదా ప్రొడక్షన్సు	'స్త్రీ సాహసం'
174	యస్. యస్. కె. ఫిలిమ్సు	'పల్లెటూరు'
175	మోడరన్ థియేటర్సు	'ఆడజన్మ'
176	వాహినీ పిక్చర్సు	'మల్లీశ్వరి'

(కూర్పు : శ్రీ అప్పిచెర్ల సుబ్బారావు)

1951 లో విడుదల అయిన
తెలుగుచిత్రాలు

1951లో ఈ 22 తెలుగు చిత్రాలు విడుదల అయినవి :

1.	జెమినీవారి	"మంగళ"—	జనవరి 14
2.	ఏ. ఏ. పిక్చర్స్ వారి	"చంద్రవంక"—	ఫిబ్రవరి 2
3.	శోభనాచలవారి	"తిలోత్తమ"—	ఫిబ్రవరి 16
4.	శ్రీయా ఫిల్మ్స్‌వారి	"ఆకాశరాజు"—	ఫిబ్రవరి 16
5.	రోహిణీవారి	"నిర్దోషి"—	ఫిబ్రవరి 24
6.	విజయావారి	"పాతాళభైరవి"—	మార్చి 15
7.	రవి వారి	"పెంకిపిల్ల"—	ఏప్రిల్ 7
8	సారథీ వారి	"అగ్ని పరీక్ష"—	ఏప్రిల్ 7
9	శ్రీ రాజరాజేశ్వరీవారి	"సౌదామిని"—	ఏప్రిల్ 11
10.	విజయలక్ష్మీవారి	"పేరంటాలు"—	మే 25
11.	టి. ఎన్. టి. వారి	"నవ్వితే నవరత్నాలు"—	జూన్ 7
12.	అశ్వినీవారి	"మాయలమారి"—	జూన్ 15
13.	స్వాతీవారి	"రూపవతి"—	జులై 11
14.	వినోదావారి	"స్త్రీ సాహసం"—	ఆగస్టు 9
15.	ప్రకాష్ వారి	"దీక్ష"	సెప్టెంబరు 5
16	కె. అండ్ కె., తిరుమలైవారి	"జీవితనౌక"—	సెప్టెంబరు 14
17	జ్ఞానాంబికావారి	"మంత్రదండం"—	సెప్టెంబరు 29
18	మోడరన్ థియేటర్స్‌వారి	"సర్వాధికారి"—	అక్టోబరు 5
19.	ప్రకాష్ శంకర్ వారి	"మాయపిల్ల"—	అక్టోబరు 26
20.	ఎసెస్కే వారి	"పెళ్లికూతురు"—	నవంబరు 10
21.	మోడరన్ థియేటర్స్‌వారి	"ఆడజన్మ"—	నవంబరు 24
22.	వాహినీవారి	"మల్లీశ్వరి"—	డిసెంబరు 20

ఈ యేడు చిత్రాలు విడుదల చేసినవారిలో మోడరన్ థియేటర్స్‌వారు తప్ప మరే కంపెనీవారు కూడా ఒక తెలుగుచిత్రాన్ని మించి విడుదల చేయలేదు.

పై చిత్రాలలో 5 చిత్రాలు ఇతర భాషాచిత్రాలకు తెలుగు తర్జుమాలు. అవి : జెమినీవారి "మంగళ", కె. అండ్ కె. వారి "జీవిత నౌక", మోడరన్ థియేటర్స్‌వారి "సర్వాధికారి", "ఆడజన్మ", ఎసెస్కేవారి "పెళ్లికూతురు".

పై చిత్రాలలో 7 తెలుగు చిత్రాలు ఇతర భాషలలో కూడా తీయబడ్డాయి. అవి : శోభనాచలవారి "తిలోత్తమ", రోహిణీవారి "నిర్దోషి", విజయావారి "పాతాళభైరవి", శ్రీ రాజరాజేశ్వరీవారి "సౌదామిని", అశ్వినీవారి "మాయలమారి", వినోదావారి "స్త్రీ సాహసం", ప్రకాష్ వారి "దీక్ష".

"చంద్రవంక", "ఆకాశరాజు", "పెంకిపిల్ల", "పేరంటాలు", "మాయలమారి", "రూపవతి", "స్త్రీ సాహసం", "మంత్రదండం", "మాయపిల్ల" చిత్రాలు ఆయా కంపెనీల తొలిచిత్రాలు. కారణాంతరాలచేత ఇందులో కొన్ని కంపెనీలు చిత్రనిర్మాణం నుంచి విరమించుకున్నవి. మిగిలినవి— స్వాతి, వినోదా వగైరాలు—మళ్లా కొత్త చిత్రాలు ప్రారంభించినవి.

రోహిణీ, వాహినీ సంస్థలకు చెందిన హెచ్. ఎం. రెడ్డి, బి. యన్. రెడ్డిగార్లు చాలాకాలం చిత్రనిర్మాణానికి దూరంగా ఉండి 1951లో "నిర్దోషి", "మల్లీశ్వరి" చిత్రాలు విడుదల చేయడం ఒక విశేషం.

1951లో విడుదలైన 22 చిత్రాలలో 16 చిత్రాలు జానపద చిత్రాలు. సాంఘికచిత్రాలు మొత్తం చిత్రాలలో సుమారు నాలుగోవంతు మాత్రమే. అన్ని చిత్రాలలోకీ అధికంగా ప్రజాదరణ సంపాదించి శతదినోత్సవాలూ, జూబిలీలూ జరుపుకున్న చిత్రం విజయావారి "పాతాళభైరవి" జానపదచిత్రం.

—

స్టూడియోలు



శోభనాచల స్టూడియో

స్థాపితం 1938 లో. అధిపతి మీర్జాపురం రాజా. మేనేజరు ఆర్. వి. చిన్నారావు. మద్రాసులోని స్టూడియోలు అన్నిటిలోకీ అధికంగా తెలుగుచిత్రాలు ఈ స్టూడియోలోనే తయారవుతాయి.



సావిత్రి

వాహినీ స్టూడియో

1949 లో పని ప్రారంభించింది. దీని నిర్మాణం ప్రారంభించినది బి. యన్. రెడ్డి. కాని నిర్మాణం పూర్తి కాకముందే విజయా ప్రొడక్షన్స్ వారి స్వాధీనం లోనికి వచ్చింది. మేనేజింగ్ డైరెక్టర్ బి. నాగిరెడ్డి. దేశంలోని గొప్ప స్టూడియోలలో ఒకటి.

ఈ స్టూడియోలో ప్రస్తుతం ఈ క్రింది టెక్నీషియనులు పని చేస్తున్నారు:

కెమెరా : మార్కస్ బార్ట్లే, ఆది ఇరానీ
సౌండు : కృష్ణయ్యర్ బి. ఏ., శివరాం బి. ఏ., వి. యస్. ఐ.
ఆర్టు : గోఖలే, కళాధర్
లాబ్ : సేనగుప్త
డాన్సు : పసుమర్తి కృష్ణమూర్తి
ఎడిటింగ్ : జంబులింగం
మ్యూజిక్ : ఘంటసాల
స్క్రిప్టు : పింగళి నాగేంద్రరావు
డైరక్షన్ : కామేశ్వరరావు
ప్రొడక్షన్ : నాగిరెడ్డి, చక్రపాణి

1951 లో ఈ స్టూడియోలో ఈ క్రింది చిత్రాలు తయారై వెలువడ్డాయి:


పాతాళ భైరవి (ద్విభాషా చిత్రం)
మాంత్రికుమారి
మల్లీశ్వరి
స్త్రీ సాహసం (రెండు భాషల)

ప్రస్తుతం ఈ స్టూడియోలో ఈ క్రింది చిత్రాలు తయారవుతున్నాయి:

టింగ్ రంగా
రాగిణీవాం రంగ చిత్రం
ప్రేమ
పరదేశి
పెళ్ళిచేసి చూడు (ద్విభాషా చిత్రం)
చంద్రహారం (ద్విభాషా చిత్రం)
శిక్షావాలా
శాంతి




వాహినిస్టూడియో అధిపతి బి· నాగిరెడ్డి



కృష్ణయ్యర్



కె. కామేశ్వరరావు



వల్లభజోస్యుల శివరాం




జంబులింగం



రామారావు




చక్రపాణి



పింగళి నాగేంద్రరావు





ఆది ఇరాని



మార్కస్ బార్ట్లే




ఘంటసాల




సేన్ గుప్త



గోఖలే



కళాధర్



ఎనుముత్తి కృష్ణమూర్తి



యండమూరి జోగారావు, విజయా [illegible]



పద్మనాభం, బాలకృష్ణ



న్యూటోన్ స్టూడియో

స్థాపితం 1938. మేనేజింగ్ డైరెక్టర్ ఆర్. ఎమ్. రామనాథన్.

ఈ స్టూడియోలో ఈ క్రింది టెక్నీషియనులు పనిచేస్తున్నారు. వీరు భాగస్తులు కూడాను.

టెక్నికల్ డైరెక్టర్ : జితెన్ బెనర్జీ

సౌండ్ ఇంజనీర్ : దిన్షా కె. టెహరానీ

ఆర్ట్ డైరెక్టర్ : ఎఫ్. నాగూర్

లాబ్ : టి. ఆర్. యతిరాజులు

1951 లో ఈ స్టూడియోలో తయారైన ఈ క్రింది చిత్రాలు వెలువడ్డాయి:

చంద్రవంక

నవ్వితే నవరత్నాలు

అగ్నిపరీక్ష (తమిళం)


ఈ స్టూడియోలో ప్రస్తుతం తయారవుతున్న చిత్రాలు:

మానవతి (కొంతభాగం)

[illegible]

అమ్మలక్కలు

[illegible]



జితెన్ బెనర్జీ
న్యూటోన్ టెక్నికల్ డైరెక్టర్



కృష్ణకుమారి


శోభనాచల వారి
శత్రుగమనముగల ఉద్రేకపూరితమైన సాంఘిక చిత్రము...
డైరెక్టర్...
మీర్జాపురం రాజా వారు



జెమినీ (మూవీలాండ్) స్టూడియో

పూర్వం ఎం. పి. పి. స్టూడియోగా, 1940 నుంచి ఎస్. ఎస్. వాసన్ ఆధిపత్యంలోని జెమినీస్టూడియోగా మారింది. తమిళం, తెలుగు, హిందీ భాషలలో ఈ స్టూడియో చిత్రాలను తయారు చేస్తున్నారు. ఉదయశంకర్ "కల్పన" ఈ స్టూడియోలోనే తయారయింది. ఇక్కడ తయారైన స్టూడియో చిత్రాలు 17, ఇతర ప్రొడ్యూసర్ల చిత్రాలు 14.

ఈ స్టూడియోలో ఈ క్రింది టెక్నిషియనులు ప్రస్తుతం పని చేస్తున్నారు:

చీఫ్ ఎగ్జిక్యూటివ్: కె. బి. బి. శర్మ
ప్రొడక్షన్ కంట్రోలర్: కె. కె. మహాదేవన్
సౌండ్ ఇంజనీర్: [illegible]
ఫొటోగ్రాఫర్లు: కె. రామనాథ్, కె. ఆర్. రామస్వామి, శ్యామసుందర్, ఎస్. డి. గాంధీ
కెమెరా: ఎల్లప్ప, వి. బి. రామకృష్ణన్, నటరాజన్
ల్యాబ్: బి. రామస్వామి
ఎడిటింగ్: ఎస్. కె. గోపాల్, చంద్రు, ఎన్. ఆర్. కృష్ణస్వామి, ఉమానాథ్ రావ్
డాన్స్: జయశంకర్
సంగీతం: ఎం. డి. పార్థసారథి, ఈమని శంకరశాస్త్రి
డైరెక్షన్: పాటలు, మాటలు, కొత్తమంగళం సుబ్బు
ఆర్టు: కె. ఆర్. శర్మ, సయ్యద్ అహ్మద్, ఎం. ఎస్. జానకిరాం
పబ్లిసిటీ: బి. కె. ఎస్. చారి

1951 లో ఈ స్టూడియోలో తయారైన తెలుగు చిత్రాలు:
మంగళ (స్టూడియో చిత్రం)
సౌదామిని

ప్రస్తుతం మరికొన్ని స్టూడియో చిత్రాలు తెలుగుభాషలో కూడా తయారవుతున్నాయి.



ఎస్. ఎస్. వాసన్



కె. వి. వి. శర్మ



వి. రంగారావు




సయ్యద్ అహ్మద్



సహదేవ్ రావ్ తక్కరే



ఎస్. కె. గోపాల్



వి. కే. ఎన్. చారి



ఈమని శంకరశాస్త్రి



కొత్తమంగళంసుబ్బు



సి. ఇ. బిగ్స్



సి. వి. రామకృష్ణన్



శ్యామసుందర్




జానకిరామన్



కే. ఆర్. శర్మ



పి. ఎల్లప్ప



కె. జె. మహాదేవన్



కే. ఆర్. రామస్వామి



ఎస్. ఆర్. కృష్ణస్వామి



ఉమానాథరావు



వి. రామస్వామి



ఎస్. సి. గాంధి




నటరాజన్



చంద్రు



ఎం. డి. పార్థసారథి



నెప్ట్యూన్ స్టూడియో



డబ్ల్యు. ఆర్. సుబ్బారావు చీఫ్ కామెరామాన్



బాబూ దాస్ స్టూడియో మేనేజరు

పూర్వం దీని పేరు సుందరం సౌండ్ స్టూడియోస్. 1946 నెప్ట్యూన్ స్టూడియోస్ గా మారింది. 1951 లో జూపిటర్ వారి యాజమాన్యం క్రిందికి వచ్చింది. మేనేజింగ్ పార్ట్నర్ ఎం. సోమసుందరం. మేనేజరు బాబూదాస్.

ఈ క్రింది టెక్నీషియనులు ప్రస్తుతం ఈ స్టూడియోలో పనిచేస్తున్నారు:

కెమెరా: డబ్ల్యు. ఆర్. సుబ్బారావు, బి. రామలింగం

లాబ్ (జూపిటర్): ధీరేన్‌దాస్ గుప్తా

సౌండు: ఎ. గోవిందస్వామి, వి. చంద్రశేఖరన్, ఎస్. విశ్వనాధన్

1951 లో ఈ స్టూడియోలో తయారై ఈ క్రింది చిత్రాలు వెలువడ్డాయి:

ఆకాశరాజు
నిర్దోషి
మాయపిల్ల
స్త్రీసాహసం (సగం)

ఈ స్టూడియోలో ప్రస్తుతం ఈ క్రింది చిత్రాలు తయారవుతున్నాయి:

మరదలు పెళ్ళి
చిన్నకోడలు
చిన్నమ్మకథ
భాస్కర్ ప్రొడక్షన్స్ నం 1
రాజేశ్వరి

★

బి. రామలింగం
కెమెరామన్

★

ఎస్. విశ్వనాధం
సౌండ్ రికార్డిస్టు

ఎం. సోమసుందరం (సోము) స్టూడియో మేనేజింగ్ పార్ట్నర్

స్వార్థం జీర్ణించి, బీద గొప్పల
వ్యత్యాసాలతో కుళ్లిపోయిన
నేటి ప్రపంచానికి
సర్వమానవ సమానత్వం
చాటు

వినోదా వారి

శాంతి

చంద్రకుమారి.... సావిత్రి....సి. హేమలత
డా॥ గోవిందరాజుల సుబ్బారావు... రామచంద్ర కాశ్యప
ఆరణి... పేకేటి శివరాం...

కథ కొప్పతి.. పాటలు సముద్రాల జూ॥. సంగీతం సుబ్బరామన్ ఛాయ రంగా కళ వాలి & గోడ్గాంకర్
దర్శకత్వం.. వేదాంతం రాఘవయ్య

పూర్ణా రిలీజ్

నిర్మాతలు వినోదా పిక్చర్సు.. మద్రాసు 17.



— పి. భానుమతి



—కృష్ణవేణి



నాగేశ్వరరావు



నెప్ట్యూన్ స్టూడియోకు చెందిన సౌండ్ ఇంజనీర్లు, (పైన) వి. సి. శేఖర్ -(ప్రక్క) గోవిందస్వామి.



స్టార్ కంబైన్స్

[illegible] 1946[illegible] [illegible] 1949[illegible] [illegible]

[illegible]

[illegible] ఈ స్టూడియోలో పని చేస్తు[illegible].

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

1951లో ఈ స్టూడియోలో తయారై విడుదల అయిన చిత్రాలు:

దీక్ష

నిర్దోషి (రెండుభాగాలు)

స్త్రీసాహసం (రెండుభాగాలు)

ఈ స్టూడియోలో ఇప్పుడు తయారవుతున్న చిత్రాలు:

మానవతి

మా ప్రైవేట్‌వారి నం 1

[illegible]

జయలక్ష్మి (స్టూడియో చిత్రం) దీనికి తెలుగులో డబ్బింగ్ జరుగుతోంది.



ప్రొడ్యూసర్లు, డైరెక్టర్లు

తుమ్మలపల్లి రామచంద్రరావు (చంద్ర)

జెమినీవారి "మంగళ"కు డైరెక్టరు. జననం 1912. 1936 లో సినిమా పరిశ్రమలో ప్రవేశించి అసిస్టెంటు డైరెక్టరుగా, ఎడిటరుగా, దర్శకుడుగా పనిచేశారు. 1942 నుండి జెమినీలో అసిస్టెంటు డైరెక్టరుగా, ఎడిటరుగా పనిచేస్తున్నారు.

ఎఫ్. నాగూర్

ఎ. ఎ. పిక్చర్స్‌వారి "చంద్రవంక"కు డైరెక్టరు. జననం 1910. 1935 లో సినిమారంగంలో ప్రవేశించి అసిస్టు డైరెక్టరుగా, డైరెక్టరుగా, ప్రొడ్యూసరుగా పనిచేశారు. 1937-38 నుంచి న్యూటోన్ స్టూడియోలో అసిస్టు డైరెక్టరుగానూ, భాగస్వామిగానూ ఉంటున్నారు. 1951 లో నాగూర్ సినీప్రొడక్షన్స్ స్థాపించారు. మొదటి తమిళచిత్రం "అమరకవి" త్వరలో విడుదల కానున్నది. "సందేహం" అన్న చిత్రాన్ని తెలుగు, తమిళభాషలలో తయారు చేయనున్నారు.



హెచ్. ఎం. రెడ్డి

రోహిణీవారి "నిర్దోషి" ప్రొడ్యూసరు, డైరెక్టరు. టాకీయుగం రాకపూర్వమే ఉత్తరదేశంలో చిత్రనిర్మాతగా కీర్తి గడించారు. 1924 లో సినిమారంగంలో అసిస్టెంటు డైరెక్టరుగా ప్రవేశించి కొద్దికాలంలో డైరెక్టరు హోదా అందుకున్నారు. మొట్టమొదటి హిందీ టాకీచిత్రం "ఆలం ఆరా", మొట్టమొదటి తెలుగు టాకీచిత్రం "భక్త ప్రహ్లాద", మొట్టమొదటి తమిళటాకీ "భక్త కాళిదాసు" ఆయన డైరెక్షన్‌లోనే వెలువడ్డాయి. 1934-36 లో కొల్హాపూర్‌లో కొల్హాపూర్ సినిటోన్, శాలినీ సినిటోన్లకు అధిపతిగా ఉన్నారు. 1937 లో మద్రాసులో రోహిణీ సంస్థ ఏర్పరచి "గృహలక్ష్మి", "తెనాలి రామకృష్ణ", "సత్యమే జయం" మొదలైన చిత్రాలు తయారుచేశారు. కొన్ని కారణాంతరాలచేత రోహిణీ సంస్థనుంచి 1943-49 లో చిత్రాలు వెలువడలేదు. 1950 లో "నిర్దోషి" చిత్రం తెలుగు, తమిళభాషలలో ప్రారంభించి 1951 లో విడుదలచేశారు. ఇటీవలనే రోహిణీ సంస్థ మరికొన్ని చిత్రాలను తెలుగు, తమిళభాషలలో తీయడానికి, అందులో ఒకటి హిందీలోకూడా తయారుచేయడానికి ఏర్పాటు చేస్తున్నారు.

బి. నాగిరెడ్డి

విజయావారి "పాతాళ భైరవి"కి ప్రొడ్యూసరు. వాహినీ ప్రొడక్షన్సు, విజయా ప్రొడక్షన్సు మేనేజింగు డైరెక్టరు. 1949 నుండి వాహినీస్టూడియో నిర్వాహకులు. చక్రపాణితో కలిసి "షావుకారు", "పాతాళభైరవి" చిత్రాలకు ప్రొడ్యూసరుగా ఉన్నారు. "పెళ్లిచేసి చూడు", "చంద్రహారం" తయారు చేస్తున్నారు.

చక్రపాణి

విజయావారి "పాతాళభైరవి"కి ప్రొడ్యూసరు. వాహినీ విజయాసంస్థలలో భాగస్థులు. 1939 లో సినిమారంగంలో ప్రవేశించి రచయితగా, ప్రొడ్యూసరుగా పనిచేస్తున్నారు. "ధర్మపత్ని"కి, "స్వర్గసీమ"కూ కథా సంభాషణలూ రాశారు. "షావుకారు"కు స్క్రిప్టూ, కథా రాశారు. నాగిరెడ్డితోబాటు "షావుకారు", "పాతాళభైరవి"కి ప్రొడ్యూసరు. ప్రస్తుతం తయారవుతున్న "పెళ్లిచేసి చూడు" చిత్రానికి కథా, స్క్రిప్టూ రాశారు. "పెళ్లిచేసి చూడు", "చంద్రహారం" చిత్రాలకు ప్రొడ్యూసరుగా పనిచేస్తున్నారు.

కె. వి. రెడ్డి

విజయావారి "పాతాళభైరవి" డైరెక్టరు. జననం 1912. 1937 లో "గృహలక్ష్మి" చిత్రంలో కాంటు ఎప్రెంటిస్‌గా ప్రవేశించి ప్రొడక్షన్ డిపార్టుమెంటులోకి తీసుకోబడ్డారు. వాహినీ సంస్థలో మొదటినుంచీ భాగస్వామిగా ఉండి చీఫ్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేసి, "భక్తపోతన"కు మొట్టమొదటిసారిగా దర్శకత్వం వహించారు. వాహినీవారి "వేమన", "గుణసుందరి కథ" లకు ప్రొడ్యూసరుగా, డైరెక్టరుగా పనిచేశారు. ప్రస్తుతం వాహినీ తరఫున "పెద్దమనుషులు" అన్న సాంఘికచిత్రం తీయబోతున్నారు.

కె. వి. రెడ్డి

కె. బి. నాగభూషణం

శ్రీ రాజరాజేశ్వరీ వారి "సౌదామిని" ప్రొడ్యూసరు, డైరెక్టరు. జననం 1902. 1935 లో "ద్రౌపదీ వస్త్రాపహరణం"లో సినిమారంగప్రవేశం. 1937 లో [illegible] ప్రొడక్షన్ మేనేజరు. 1938 లో [illegible] భాగస్వామి, ప్రొడక్షన్ మేనేజరు. 1939 లో శ్రీ రాజరాజేశ్వరీ [illegible] స్థాపించి వరుసగా "సుమతి", "[illegible]" (తమిళం) "[illegible]", "[illegible] జలంధర్" (తమిళం), "[illegible]" చిత్రాలు తీశారు. 1951 లో "సౌదామిని" తెలుగు తమిళ భాషలలో తయారుచేశారు. ప్రస్తుతం "పేదరైతు" రెండు భాషలలో తీస్తున్నారు.

బి. వి. రామానందం

[illegible] పిక్చర్సువారి "[illegible]" ప్రొడ్యూసరు, డైరెక్టరు. జననం 1904. 1929 లో [illegible] పిక్చర్స్ అన్న డిస్ట్రిబ్యూటింగ్ సంస్థ ప్రారంభించి 1933 దాకా నడిపారు. 1934 లో ప్రొడ్యూసరు, డైరెక్టరుగా "సక్కుబాయి" తీశారు. తరువాత వరుసగా "[illegible]" (1938), "పాండురంగ విఠల్" (1940), "[illegible]" (1949), "[illegible]" (1951) నిర్మించారు. ప్రస్తుతం "[illegible]" అన్న చిత్రాన్ని తయారుచేస్తున్నారు.

కె. భాస్కరరావు

సారథీవారి "[illegible]" జాయింట్ ప్రొడ్యూసరు. జననం 1912. 1946 లో "గృహప్రవేశం"తో సినిమారంగంలో ప్రవేశించి భాగస్వామిగా ఉన్నారు. అదేవిధంగా [illegible] వారి "ద్రోహి"కి కూడా భాగస్వామిగా ఉన్నారు. 1947 లో ప్రీమియర్ ఫిలిమ్స్ స్థాపించి దానికి మేనేజింగ్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు. 1951 అక్టోబరులో భాస్కర్ ప్రొడక్షన్స్ ఆరంభించి, నెప్ట్యూన్ స్టూడియోస్ లో సాంఘికచిత్రం నిర్మిస్తున్నారు.

కృష్ణవేణి

విజయలక్ష్మీవారి "పేరంటాలు" ప్రొడ్యూసరు. జననం 1926. 1934 లో సినిమారంగంలో ప్రవేశించి బాలనటులతో తీసిన "అనసూయ" చిత్రంలో ప్రధానపాత్ర ధరించారు. తరువాత వరుసగా "కచదేవయాని", "తుకారాం" చిత్రాలలో నటించి శోభనాచల పిక్చర్సువారి తరఫున "జీవనజ్యోతి", "మహానంద", "కాళిదాసు", "దక్షయజ్ఞం", "భీష్మ", "గొల్లభామ", "మదాలస", చిత్రాలలో నటించారు. తరువాత "ధర్మాంగద", "తిరుగుబాటు", "మనదేశం", "లక్ష్మమ్మ" చిత్రాలలోనూ, 1951 లో "పేరంటాలు" చిత్రంలోనూ నటించారు. 1949 లో ఎం.ఆర్.ఎ. పిక్చర్స్, 1950 లో విజయలక్ష్మీ పిక్చర్స్ సంస్థలు ప్రారంభించారు. ప్రస్తుతం రెండు కొత్తచిత్రాలు తీయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

కె. బి. నాగభూషణం

కె. భాస్కరరావు

బి. వి. రామానందం

టి. గోపీచంద్ బి. ఏ., బి. ఎల్.

విజయలక్ష్మివారి "పేరంటాలు"కు డైరక్టరు. జననం 1910. మొదటగా సారథివారి "రైతుబిడ్డ" సంభాషణలు రాయటానికి, రామబ్రహ్మంగారికి అసిస్టెంటుగానూ ప్రవేశించారు. "మాయలోకం" సంభాషణలనూ, "గృహప్రవేశం" స్క్రిప్టూ రాశారు. "లక్ష్మమ్మ", "పేరంటాలు" చిత్రాలకు స్క్రిప్టు రాసి డైరక్షను నిర్వహించారు. ప్రస్తుతం "ప్రియురాలు", "పాలేరు" చిత్రాలకు స్క్రిప్టూ, డైరక్షనూ నిర్వహిస్తున్నారు.

గోపీచందు

డి. ఎల్. నారాయణ-వినోదా నిర్వాహకుడు



ఏ. కృష్ణన్

[illegible]

జననం 1916. [illegible] 1933లో [illegible] పని చేశారు. 1936లో [illegible] పని చేశారు. 1938 [illegible] 1940 [illegible] 'ముదుగు' చిత్రాలకు [illegible] 1942లో [illegible] 1950 [illegible] పని చేశారు. 1951లో [illegible] పనిచేసి [illegible] పనిచేస్తున్నారు.

కె. ప్రభాకర్

[illegible] ప్రొడ్యూసరు, డైరెక్టరు. [illegible] చిత్రాలలో నటించారు.

[illegible] 1946లో ప్రభాకర్ ప్రొడక్షన్స్ స్థాపించి [illegible] ప్రొడ్యూ [illegible] 'దా[illegible]' తయారు చేశారు. [illegible] 1951లో స్వశక్తి సంస్థ స్థాపించి 'రూపవతి' తయారుచేశారు. ప్రస్తుతం నవయుగవారి '[illegible]', జగన్నాథ్ వారి '[illegible]', శోభనాచలవారి 'సావాసం' చిత్రాలలో నటిస్తూ, స్వయంగా తెలుగు, తమిళంలలో ప్రమాణ [illegible] 'పగ' అన్న చిత్రం తయారుచేస్తున్నారు.



వేదాంతం రాఘవయ్య

వినోదావారి 'స్త్రీసాహసం' ప్రొడ్యూసరు, డైరెక్టరు. '[illegible]', '[illegible]' చిత్రాలకు డాన్సు డైరెక్టరు.

జననం 1919. డాన్సు డైరెక్టరుగా 'మోహినీ రుక్మాంగద' చిత్రంతో సినిమా రంగంలో ప్రవేశించారు. సారథివారి 'రైతుబిడ్డ', ప్రతిభావారి 'గరుడ గర్వభంగం' మొదలుకొని సుమారు 60 లేక 70 చిత్రాలకు డాన్సు డైరెక్టరుగా పని చేశారు. వినోదావారి సంస్థలో భాగస్వామి, ప్రొడ్యూసరు, డైరెక్టరు. ప్రస్తుతం ఈ సంస్థ తరఫున 'శాంతి', 'వనవాసు' చిత్రాలు తయారుచేస్తున్నారు.

కె. యస్. ప్రకాశరావు

ప్రకాశ్‌వారి 'దీక్ష' ప్రొడ్యూసరు, డైరెక్టరు.

జననం 1914. 1940లో నటుడుగానూ, రామబ్రహ్మంగారికి అసిస్టెంటుగానూ కస్తూరీ ఫిలిమ్స్‌వారి 'అపవాదు' చిత్రంతో సినిమారంగం ప్రవేశించారు. 1942లో సారథివారి 'పత్ని'లో నాయకపాత్ర ధరించారు. కొన్ని ఏళ్లపాటు సారథీ సంస్థలో ప్రొడక్షన్ డైరెక్టర్‌గా పనిచేశారు. సారథివారి 'గృహప్రవేశం' నిర్మాణంతో సంబంధం ఉన్నది. స్వతంత్ర సంస్థకు మేనేజింగ్ డైరెక్టరుగా ఉంటూ 'ద్రోహి' చిత్రం తయారుచేశారు. 1949లో



స్వంతంగా ప్రకాశ్ ప్రొడక్షన్స్ స్థాపించి 'మొదటిరాత్రి'(1950), 'దీక్ష'(1951) నిర్మించారు. ఇటీవల ప్రకాశ్ స్టూడియోస్ నిర్మించి ప్రస్తుతం 'కన్నతల్లి' రెండు భాషలలో తయారు చేస్తున్నారు.

కురుమద్దాల సీతారామచంద్రరావు

[illegible] వారి 'మంత్రదండం'కు డైరెక్టరు.

జననం 1907. 1931లో నటుడుగా 'లవకుశ'లో సినిమా రంగం ప్రవేశించారు. తరువాత 'భక్త కుచేల'లో కుచేల పాత్ర ధరించారు. 'దశావతారాలు'లో అసోసియేట్ డైరెక్టరు అయినారు. తరువాత 'వరవిక్రయం', 'గొల్లభామ', 'పరమానందయ్య శిష్యులు' చిత్రాలకు అసోసియేట్ డైరెక్టరుగా పని చేశారు. ప్రస్తుతం అజంతా వారి 'మయూరిభామ'లోనూ, గోపవరా పిక్చర్సు వారి నాటక సాంఘిక చిత్రంలోనూ పని చేస్తున్నారు.

ఆర్. ప్రకాశ్

ప్రకాశ్ శంకర్ వారి 'నాయుడుపిల్ల'కు ప్రొడ్యూసరు, డైరెక్టరు.

జననం 1901. 1919లో తొలిసినిమా అనుభవం లండన్‌లో నూ, తరువాత హాలీవుడ్‌లోనూ. సుమారు 200 సైలెంటు చిత్రాలు తీశారు. తొలిటాకీచిత్రం 'సతీ'(తమిళం) ఇంపీరియల్ (బొంబాయి) స్టూడియోలో తయారుచేశారు. మొత్తం 37 తమిళ టాకీలూ, 4 తెలుగు టాకీలు తయారుచేశారు. ప్రస్తుతం 'సోదరి' అన్న చిత్రం తెలుగు, తమిళ భాషలలో శ్యామలా స్టూడియోస్‌లో నిర్మిస్తున్నారు.

ఎస్. శంకరరెడ్డి

ప్రకాశ్ శంకర్ వారి 'నాయుడుపిల్ల'కు ప్రొడ్యూసరు.

జననం 1927. మహాత్మా పిక్చర్సు అనే టూరింగ్ సినిమాతో ఎగ్జిబిటరుగానూ, డిస్ట్రిబ్యూటరుగానూ సినిమా రంగంలో ప్రవేశించారు. మెజెస్టిక్ పిక్చర్స్ సంస్థలోనూ, కొద్దికాలం విజయావారి 'షావుకారు' చిత్రానికి అసిస్టెంటు డైరెక్టరుగా పని చేసి అనుభవం గడించారు.



బి యస్ రెడ్డి

వాహినీవారి 'మల్లీశ్వరి' ప్రొడ్యూసరు, డైరెక్టరు, రచయిత.

జననం 1908. 1937లో రోహిణీ పిక్చర్సులో 'గృహలక్ష్మి' తయారైన కాలంలో భాగస్వామిగా సినిమా రంగంలో ప్రవేశించారు. 1938లో వాహినీ పిక్చర్సు స్థాపించి దానికి మేనేజింగ్ డైరెక్టరుగా ఉంటూ, 'వందేమాతరం' చిత్రానికి కథ రాసి, దానికి ప్రొడ్యూసరుగా, డైరెక్టరుగా పని చేశారు. తరువాత 'సుమంగళి' (1940), 'దేవత' (1941), 'స్వర్గసీమ' (1945), 1948లో వాహినీ ప్రొడక్షన్సు ప్రారంభించారు. 1946 డిసెంబరు ఆరంభం 1948 వరకు వాహినీ స్టూడియో నిర్మాణంలో కృషి చేశారు. 1951లో బి. యన్. ప్రొడక్షన్సు ప్రారంభించారు.



శ్రీరంజని


విజయ వారి
డైరెక్టర్
ప్రసాద్

నటీనటులు

అంజలీదేవి

1951 లో నటించిన చిత్రాలు: 'నిర్దోషి', 'మాయల మారి', 'స్త్రీసాహసం', 'తిలోత్తమ', 'సర్వాధికారి'.

జననం 1927. సినిమారంగంలో ప్రవేశం 1946 లో 'గొల్ల భామ' లో. తరువాత ఈమె వరుసగా 'బాలరాజు', 'మదాలస', 'కీలుగుర్రం', 'రక్షరేఖ', 'పల్లెటూరిపిల్ల', 'శ్రీలక్ష్మమ్మకథ', 'స్వప్నసుందరి', 'మాయారంభ' చిత్రాలలో నటించారు ఇవిగాక తమిళ చిత్రాలలోనూ, తెలుగుచిత్రాల తాలూకు తమిళ అనువాదాలలోనూ నటించారు. 'మాయలమారి' తీసిన అశ్వనీ సంస్థలో భాగస్థురాలు. ఈయేడు ఈమె అంజలీపిక్చర్స్ ప్రారంభించి, 'పరదేశి' చిత్రం నిర్మిస్తున్నారు. ఇదికాక శ్రీ రాజరాజేశ్వరి వారి 'పేదరైతు' లోనూ, జూపిటర్ వారి చిత్రాలలోనూ నటిస్తున్నారు.

అక్కినేని నాగేశ్వరరావు

1951 లో ఈయన నటించిన చిత్రాలు: 'తిలోత్తమ', 'సౌదామిని', 'స్త్రీసాహసం', 'మాయలమారి', 'మంత్రదండం'.

జననం 1924. సినిమారంగంలో ప్రవేశం ప్రతిభావారి 'సీతారామజననం'లో. తరువాత వరుసగా 'ముగ్గురు మరాఠీలు', 'పల్నాటియుద్ధం', 'బాలరాజు', 'కీలుగుర్రం', పల్లెటూరిపిల్ల', 'రక్షరేఖ', 'లైలామజ్నూ', 'స్వప్నసుందరి', 'పరమానందయ్య శిష్యులు', 'శ్రీలక్ష్మమ్మకథ', సంసారం'. అశ్వనీ పిక్చర్సు నిర్మాతలలో ఈయనకూడా ఒకరు. ప్రస్తుతం ఈయన అంజలీ పిక్చర్స్‌వారి 'పరదేశి', భరణీవారి 'ప్రేమ', వినోదావారి 'శాంతదాసు', అజంతావారి 'వయారిభామ', ప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారు తెలుగు, తమిళ, హిందీ భాషలలో తీయనున్న చిత్రం, శోభనాచల్ ప్రొడక్షన్స్‌వారి తొలిచిత్రం, అన్నపూర్ణా పిక్చర్స్, మనోహరా పిక్చర్స్‌వారి చిత్రాలలో నటిస్తున్నారు.

భానుమతి

1951లో ఈమె నటించిన చిత్రాలు: 'మంగళ', 'మల్లీశ్వరి'.

జననం 1926. సినిమారంగంలో ప్రవేశం 1939 లో 'వరవిక్రయం' లో. ఇప్పటివరకు 22 చిత్రాలలో నటించారు. భరణీ పిక్చర్స్ ఈమె స్వంత సంస్థ. జెమినీవారి హిందీచిత్రం 'నిషాన్'లో నటించిన ఫలితంగా ఈమెకు బాంబేటాకీస్ వారి 'మంజేర్' చిత్రంలో నటించే అవకాశం లభించింది. ప్రస్తుతం తన స్వంత చిత్రం 'ప్రేమ' లోనూ, జూపిటర్ వారి చిత్రాలలోనూ నటిస్తున్నారు. భరణీపిక్చర్స్ తరఫున 'చాందీరాణి', 'చక్రభేఖ' అనే చిత్రాలను డైరెక్టు చేయబోతున్నారు. 1949, 50 సంవత్సరాల సినీఫాన్స్ పోలుల్లో ఈమె ఉత్తమ నటిగా ఎన్నుకోబడ్డారు.

ఎన్. టి. రామారావు

1951 లో ఈయన నటించిన చిత్రాలు: 'పాతాళభైరవి', 'మల్లీశ్వరి'.

జననం 1923. సినిమాలలో తొలి ప్రవేశం 1949 లో 'మనదేశం', పల్లెటూరిపిల్ల' చిత్రాలలో. తరువాత 'మాయారంభ', 'షావుకారు', 'సంసారం' చిత్రాలలో నటించారు. 1950 నుంచి విజయా ప్రొడక్షన్స్‌వారి పర్మనెంటు ఆర్టిస్టుగా ఉన్నారు. ప్రస్తుతం ఈయన నటిస్తున్న చిత్రాలు: విజయావారి 'పెళ్ళిచేసిచూడు', 'చంద్రహారం', రాజ్యంపిక్చర్స్‌వారి 'దాసి', పీపుల్స్ ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారి 'పల్లెటూరు'.

పసుపులేటికన్నాంబ

19[illegible] లో ఈమె నటించిన చిత్రం: 'సౌదామిని'. మొదటిసారి సినిమారంగంలో ప్రవేశం స్టార్ కంబైన్స్‌వారి 'హరిశ్చంద్ర' లో. తరువాత వరుసగా 'ద్రౌపదీ వస్త్రాపహరణం', 'కనకతార', 'గృహలక్ష్మి', 'చంద్రిక', 'భోజకాళిదాసు', 'తల్లిప్రేమ', 'సుమతి', 'పాదుకాపట్టాభిషేకం', 'ముగ్గురుమరాఠీలు', 'మాయామచ్ఛీంద్ర', 'మాయలోకం', 'పల్నాటియుద్ధం'. ఈమె నటించిన తమిళచిత్రాలు ఏడెనిమిది ఉన్నాయి. శ్రీ రాజరాజేశ్వరీ సంస్థ ఈమె స్వంతం, 1940 లో స్థాపించబడింది. ప్రస్తుతం 'పేదరైతు' అన్న స్వంతచిత్రంలో నటిస్తున్నారు.

నారాయణరావు

1951 లో ఈయన నటించిన చిత్రాలు: 'పేరంటాలు', 'ఆడజన్మ'.

జననం 1915. 1940 లో శోభనాచలవారి 'జీవనజ్యోతి'లో సినిమారంగ ప్రవేశం. తరువాత 'ఛవతి', 'ప్రహ్లాద', 'దీనబంధు', 'చెంచులక్ష్మి', 'తాసిల్దారు', 'స్వర్గసీమ', 'ముగ్గురుమరాఠీలు', 'మనదేశం', 'లక్ష్మమ్మ', 'తిరుగుబాటు', 'మొదటిరాత్రి', 'జీవితం'లలో నటించారు. ప్రస్తుతం సర్వోదయావారి 'మానవతి', వగాణావారి 'సంజరి', జంపనవారి 'మోసగింపు', జగన్నాథవారి 'అక్క', బొంబాయి జ్యోతీప్రొడక్షన్స్ వారి 'కాపురం' చిత్రాలలో నటిస్తున్నారు.

మాలతి

1951 లో ఈమె నటించిన చిత్రాలు: 'అగ్నిపరీక్ష', 'పాతాళభైరవి'.

జననం 1927. సినిమారంగంలో తొలిప్రవేశం 'ఉష' చిత్రంలో. తరువాత వాహినీవారి 'సుమంగళి', 'భక్తపోతన', 'గుణసుందరి కథ'లలోనూ, రేణుకావారి 'భాగ్యలక్ష్మి'లోనూ, స్టార్ కంబైన్స్‌వారి 'మాయామచ్ఛీంద్ర'లోనూ, మరి కొన్ని తమిళ చిత్రాలలోనూ నటించారు. వాహినీవారు తయారుచేయనున్న సాంఘిక చిత్రం 'పెద్దమనుషులు'లో నటించబోతున్నారు.

ముక్కామల కృష్ణమూర్తి బి. ఏ.

1951 లో ఈయన నటించిన చిత్రాలు: 'నిర్దోషి', 'మాయలమారి', 'పేరంటాలు'.

జననం 19[illegible]0. సినిమారంగంలో ప్రవేశం స్టార్ కంబైన్స్ వారి 'మాయామచ్ఛీంద్ర'లో. తరువాత భరణీవారి 'లైలామజ్నూ', ప్రతిభావారి 'స్వప్నసుందరి', పద్మనాభన్ గారి 'అదృష్టదీపుడు' చిత్రాలలో నటించారు. 1951 లో ఎం. కే. ఎం. ప్రొడక్షన్స్ ప్రారంభించి 'మరదలు పెళ్లి' తీస్తున్నారు. సర్వోదయావారి 'మానవతి', భరణీవారి 'ప్రేమ', రాగిణీవారి అందరి చిత్రంలో నటిస్తున్నారు.

తప్పక చూడండి!

జి. వరలక్ష్మి · శ్రీరంజని ·
తారాచౌదరి నటించిన,

సర్వోదయా వారి,

మానవతి

నారాయణరావు · ముక్కామల · సి.యస్.ఆర్. · రేలంగి ·
శివరావు · రమణారెడ్డి · ఆదిశేషు · అబ్బయ్యచౌదరి

ప్రొడ్యూసర్
A. శంకరరెడ్డి

డైరెక్షన్—
Y.V. రావు

ఎస్. వి. రంగారావు

1951 లో ఈయన నటించిన చిత్రం: 'పాతాళభైరవి'.

జననం 1918. సినిమారంగంలో ప్రవేశం 1946 లో 'వరూధిని'లో. తరువాత నటించిన చిత్రాలు: 'పల్లెటూరిపిల్ల' (1948), 'షావుకారు' (1950). 1950 నుంచి విజయావారి పర్మనెంట్ ఆర్టిస్ట్. ప్రస్తుతం విజయావారి 'పెళ్లి చేసి చూడు', 'చంద్రహారం', రాజ్యం పిక్చర్స్‌వారి 'దాసి', అంజలీ పిక్చర్స్‌వారి 'పరదేశి', పీపుల్స్ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారి 'పల్లెటూరు' చిత్రాలలో నటిస్తున్నారు.

ఎస్. వరలక్ష్మి

1951 లో ఈమె నటించిన చిత్రం: 'సౌదామిని'.

జననం 1927. తొలిచిత్రం 'బాలయోగిని'. అనేక తెలుగు, తమిళ చిత్రాలలో నటించారు. ప్రస్తుతం అజంతావారి 'పరూరిభామ'లోనూ, యువావారి 'టింగ్ రంగా'లోనూ నటిస్తున్నారు.

జి. వరలక్ష్మి

1951 లో ఈమె నటించిన చిత్రాలు: 'నిర్దోషి' 'దీక్ష'.

సినిమారంగంలో ప్రవేశం 'బారిష్టరు పార్వతీశం'లో. తరువాత 'ప్రహ్లాద', 'పతియుద్ధం', 'ద్రోహి', 'వింధ్యరాణి', 'మొదటిరాత్రి', 'స్వప్న సుందరి' చిత్రాలలో నటించారు. ప్రస్తుతం 'మానవతి', 'పెళ్లిచేసిచూడు', 'కన్నతల్లి'.



ఎస్. వి. రంగారావు

ఉప్పులూరి వీరవెంకట ప్రభాకర రామశర్మ బి. ఏ.

1951 లో ఈయన నటించిన చిత్రాలు: 'నవ్వితే నవరత్నాలు', 'అడిజన్మ'.

సినిమారంగంలో తొలిప్రవేశం సౌందరరాజన్ అయ్యంగారి 'అదృష్టదీపుడు'లో. ఇప్పుడీయన నటిస్తున్న చిత్రాలు: సాహైటీవారి తొలిచిత్రం, వరుణావారి 'మంజరి', అవర్ ఇండియా వారి 'అవర్ హోం,' మాసెరిన్ థియేటర్స్‌వారు తీస్తున్న తెలుగు చిత్రం.

జేకుమళ్ల కృష్ణకుమారి

1951 లో ఈమె నటించిన చిత్రాలు: 'నవ్వితే నవరత్నాలు', 'మంత్రదండం'.

జననం: 1934. తొలిచిత్రం 'నవ్వితే నవరత్నాలు'. ఇప్పుడీమె నటిస్తున్న చిత్రాలు: 'ప్రియురాలు', 'అడబ్రతుకు', 'మరదలి పెళ్లి', 'చిన్నకోడలు', 'జ్యోతి', 'చిన్నమ్మకథ', 'అమ్మలక్కలు', సౌందర్యా పిక్చర్స్‌వారి క్రొత్తచిత్రం, ప్రసాద్ ఆర్ట్ వారి తొలిచిత్రం, జాగృతీ స్టూడియోస్ వారి 'కాపరం'. ఇంకా ఇతరభాషా చిత్రాలలో కూడా పనిచేస్తున్నారు.

శ్రీరంజని (జూనియర్)

1951 ఈమె నటించిన చిత్రం: 'మంత్రదండం'.

జననం 1927. 1935 లో బాలతారగా సినిమా రంగంలో ప్రవేశించి 'సతీతులసి', 'మార్కండేయ', 'నరనారాయణ' చిత్రాలలో నటించారు. తరువాత తిరిగి 1944 లో ప్రౌఢతారగా 'భీష్మ' లోనూ, అనంతరం 'మదాలస', 'బ్రహ్మరథం', 'గృహప్రవేశం', 'గుణసుందరి', 'శైలామజ్నా' చిత్రాలలోనూ నటించారు. ప్రస్తుతం సర్వోదయావారి 'మానవతి', విజయావారి 'చంద్రహారం', పద్మనాభంగారి 'రాజేశ్వరి', చమ్రియావారి కొత్తసాంఘిక చిత్రం, భాస్కర్ ప్రొడక్షన్స్‌వారి తొలిచిత్రం, భరణీవారి 'ప్రేమ' చిత్రాలలో నటిస్తున్నారు.

ముదిగొండ లింగమూర్తి

1951 లో ఈయన నటించిన చిత్రాలు : 'మంత్ర దండం', 'పేరంటాలు', 'ఆడజన్మ'.

జననం 1908. కోయంబత్తూర్ సెంట్రల్ స్టూడియోస్ వారి 'తుకారాం'లో సినిమారంగంలో నటుడుగా ప్రవేశించి, వాహిని వారి 'వందేమాతరం', 'సుమంగళి', 'దేవత', 'పోతన', 'స్వర్గసీమ', 'వేమన' చిత్రాలలోనూ, 'పంతులమ్మ', 'భక్తిమాల', 'పల్నాటియుద్ధం', 'నారదనారది', 'త్యాగయ్య', 'వరూధిని', 'లక్ష్మమ్మ' చిత్రాలలో నటించారు.

ఇప్పుడు రాగిణీవారి రీవ చిత్రంలోనూ, శ్రీ రాజరాజేశ్వరీ వారి 'పెదరైతు' చిత్రంలోనూ, అవర్ ఇండియా ఫిలిమ్స్‌వారి 'అవర్ హోం'లోనూ నటిస్తున్నారు.

కాంచన

1951 లో ఈమె నటించిన చిత్రాలు : 'చంద్రవంక', 'మాయపిల్ల'.

జననం 1925. సినిమాలలో ప్రవేశం 'మనదేశం' చిత్రంలో. ఇప్పుడు నటిస్తున్న చిత్రాలు : సాహిణి పిక్చర్స్‌వారి ప్రథమ చిత్రం, సాగూర్ గారి 'సందేహి'.

లక్ష్మీకాంత

1951 లో ఈమె నటించి నర్తించిన చిత్రాలు : 'అగ్నిపరీక్ష', 'పాతాళభైరవి', 'నిర్దోషి', 'మాయలమారి', 'పేరంటాలు'.

ఉదయశంకర్ గారి 'కల్పన'లో ఈమె సినిమారంగంలోకి ప్రవేశించారు. తరువాత 'లక్ష్మమ్మ' 'మనదేశం' చిత్రాలలో నటించారు. ప్రస్తుతం 'ప్రియురాలు', 'మరదలుపెళ్లి' చిత్రాలలో నటిస్తున్నారు.

వి. సూర్యకాంతం

1951 లో ఈమె నటించిన చిత్రాలు : 'అగ్నిపరీక్ష', 'సౌదామిని', 'మాపదరి'.

జననం 1926. సినిమాలలోకి ప్రవేశం 1946 లో నారదనారదిలో. తరువాత 'గృహప్రవేశం', 'సౌదామిని', 'రత్నమాల', 'శైలాముజాన్', 'మాయారంభ', 'సంసారం' చిత్రాలలో నటించారు.

ఇప్పుడు విజయావారి 'పెళ్లిచేసిచూడు', 'చంద్రహారం', కృష్ణాపిక్చర్స్‌వారి 'అమ్మలక్కలు', రాజ్యం పిక్చర్స్‌వారి 'దాసి', భరణీవారి 'ప్రేమ', నవయుగవారి 'జ్యోతి', భాస్కర్ పిక్చర్స్‌వారి కొత్త పిక్చర్‌లో నటిస్తున్నారు.

వంగర వెంకటసుబ్బయ్య

1951 లో ఈయన నటించిన చిత్రాలు : 'ఆకాశరాజు', 'చంద్రవంక', 'నవ్వితే నవరత్నాలు', 'మల్లీశ్వరి'.

జననం 1897. 1937 లో 'విప్రనారాయణ' చిత్రంతో సినిమారంగం ప్రవేశించి 'బాలనాగమ్మ', 'మాలపిల్ల', 'రైతుబిడ్డ', 'ఇల్లాలు', 'మీరాబాయి', 'సతి', 'పంతులమ్మ', 'కులదాసు', 'పల్నాటియుద్ధం', 'మనదేశం', 'సాధుకాకు', 'లక్ష్మమ్మ', 'రక్తరేఖ' చిత్రాలలో నటించారు.

ప్రస్తుతం శగుణావారి 'మంచి', రాగిణీవారి రీవ చిత్రం, పద్మనాభన్ గారి 'రాక్షసి' ఎం. కె. ఎం. వారి 'మరదలుపెళ్లి', ప్రతిభావారి 'చిన్నకోడలు', అజంతావారి 'సగూరిభాను', టి. కె. ప్రొడక్షన్స్‌వారి 'పాతాళ' చిత్రాలలో నటించారు.

కాంచన

రేలంగి వెంకట్రామయ్య



టి. జి. కమలాదేవి

1951 లో ఈమె నటించిన చిత్రాలు 'చంద్రవంక', 'పాతాళభైరవి', 'మల్లీశ్వరి'.

జననం 1928. తొలిచిత్రం 'తెనాలి రామకృష్ణ'. సుమారు 15 చిత్రాలలో నటించి పాటలు పాడారు. ప్లేబాక్ పాటలుకూడా పాడారు. ఇప్పుడు పీపుల్స్ ఆర్ట్ వారి 'పల్లెటూరు' లోనూ, నాగూర్ గారి 'సందేహం'లోనూ బుక్ అయి ఉన్నారు.

రేలంగి వెంకట్రామయ్య

1951 లో ఈయన నటించిన చిత్రాలు: 'సౌదామిని', 'అగ్నిపరీక్ష', 'పాతాళభైరవి', 'స్త్రీసాహసం', 'పేరంటాలు'.

జననం 1910— అయితే ఆశ్చర్యం లేదు. పుట్టపెరుగుట సినిమారంగంలోకి తొంగి చూసింది 'తులాభారం'లో 1935 లో. అప్పట్నుంచీ తెరమీద ఏదో ఒక పిక్చర్లో నటిస్తూనే వస్తున్నారు.

ప్రస్తుతం వాహినీవారి కె వి చిత్రంలో, భారత లక్ష్మీవారి 'ప్రియురాలు'లో, సర్వోదయావారి 'మానవతి'లో, పద్మశ్రీవారి 'రాజేశ్వరి'లో, భరణీవారి 'ప్రేమ'లో, విజయావారి 'చంద్రహారం'లో, అంజలీపిక్చర్స్ 'పరదేశి'లో, రాజ్యంగారి 'దాసి'లో, యమునా వారి 'టింగ్ రంగా'లో, భాస్కర్ వారి ఓ పిక్చర్ లో పనిచేస్తున్నారు.

దాసరి గిరిజ

1951 లో ఈమె నటించిన చిత్రాలు: 'పాతాళభైరవి', 'స్త్రీసాహసం', 'అదజన్మ'.

జననం 1935. ఈమె నటించిన మొదటి చిత్రాలు 'పరమానందయ్య శిష్యులు', 'అదృష్టదీపుడు'.

ప్రస్తుతం వాహినీవారి కె వి చిత్రంలోనూ, అశోక్ ఇండియా వారి 'అవర్ హోం'లోనూ, జూపిటర్ వారు తెలుగు, తమిళ, హిందీభాషలలో తీస్తున్న 'మనోహర' చిత్రంలోనూ నటిస్తున్నారు.

బసవరాజు పద్మనాభం

1951 లో ఈయన నటించిన చిత్రం: 'పాతాళభైరవి'.

జననం 1931. మొదట నటించిన చిత్రం 'మాయాలోకం'. తరువాత 'ముగ్గురు మరాఠీలు', 'వింధ్యరాణి', 'రాధిక', 'త్యాగయ్య', 'యోగివేమన', 'షావుకారు' చిత్రాలలో నటించారు. విజయావారి పర్మనెంట్ ఆర్టిస్ట్.

ఇప్పుడు నటిస్తున్న చిత్రాలు: విజయావారి 'పెళ్ళిచేసి చూడు', 'చంద్రహారం'.

వి. బాలకృష్ణ


1951 లో ఈయన నటించిన చిత్రం: 'పాతాళభైరవి'.

జననం 1932. మొదటి చిత్రం 'తెనాలి రామకృష్ణ'. తరువాత 'చంద్రవంక', 'నారదనారది', 'రాధిక', 'ద్రోహి' చిత్రాలలో నటించారు. విజయావారి పర్మనెంట్ ఆర్టిస్టు.

ఇప్పుడు నటిస్తున్న చిత్రాలు: విజయావారి 'పెళ్ళిచేసి చూడు', 'చంద్రహారం' వాహినీవారి 'పెద్దమనుషులు'.

మహంకాళి వెంకయ్య

1951 లో ఈయన నటించిన చిత్రాలు: 'నిర్దోషి', 'పాతాళభైరవి', 'మల్లీశ్వరి'. [తరువాయి 51-వ పేజీలో]



వివరములకు: శుభోదయ ఫిలిమ్స్,
9, బాదుల్లావీధి, మద్రాసు. 17




లక్ష్మీరాజ్యం



లక్ష్మీకాంత



మహాంకాళి వెంకయ్య



కస్తూరి శివరావు



రాజకుమారి



టి. కనకం

జననం 1919. వింధ్యరాణి చిత్రంతో సినిమారంగంలో ప్రవేశించి, తరువాత అదృష్టదీపుడులో కూడా నటించారు. ప్రస్తుతం నటించే చిత్రం విజయావారి 'పెళ్లిచేసిచూడు'. విజయా వారి పర్మనెంట్ ఆర్టిస్టు.

సావిత్రి

1951 లో నటించి, నృత్యంచేసిన చిత్రాలు: 'పాతాళ భైరవి', 'రూపవతి'.

జననం 1937. ఈమె నటించిన మొదటిచిత్రం 'సంసారం'.

ప్రస్తుతం ఈమె నటించే చిత్రాలు: విజయావారి 'పెళ్లిచేసి చూడు', భారతలక్ష్మీవారి 'ప్రియురాలు', శుభోదయావారి 'ఆదర్శం', జంపనవారి 'మేనరికం' (ప్రధానపాత్ర), చద్మినీయా వారి కొత్తచిత్రం, వినోదావారి 'శాంతి'. విజయావారి పర్మ నెంట్ ఆర్టిస్టు.

మాస్టర్ కుందు

1951 లో నటించిన చిత్రం: 'దీక్ష'.

జననం 1938.

ఇప్పుడు నటించే చిత్రాలు: విజయావారి 'పెళ్లిచేసి చూడు', వినోదావారి 'శాంతి', 'దేవదాసు'.

కస్తూరి శివరావు

1951 లో ఈయన నటించిన చిత్రాలు: 'అగ్నిపరీక్ష', 'మాయలమారి', 'స్త్రీసాహసం', 'మాయపిల్ల', 'మంత్రదండం', 'రూపవతి'.

జననం 1913. సినిమా రంగంలో ప్రవేశం 'భక్తమార్కండేయ' అనే సైలెంటుచిత్రంలో (1922) నటుడుగా. మొదటి టాకీ 'చింతామణి' (1933). ఈయన నటించిన తెలుగుచిత్రాలు 80 కి పైగా ఉంటాయి. ఆపరేటర్ పనినుంచి డిస్ట్రిబ్యూటరు పనిదాకా తెలుసును. 1948 లో ఎలైడ్ పిక్చర్స్ కార్పొరేషన్ అనే డిస్ట్రిబ్యూషన్ సంస్థ సాగించారు. 1949 లో ఎలైడ్ పిక్చర్స్ అనే చిత్ర నిర్మాణసంస్థ స్థాపించి 'పరమానందయ్య శిష్యులు' తయారు చేశారు. ఇప్పుడు కొత్త స్టంట్ పిక్చర్ 'శివాజ్ఞ రాజాలు' తీయటానికి యత్నిస్తున్నారు.

ప్రస్తుతం ఈయన పనిచేస్తున్న చిత్రాలు: 'మానవతి', 'ప్రేమ', 'శాంతి', 'మేనరికం', 'కన్నతల్లి', వినోదావారి చిత్రాలు, పద్మినీయావారి చిత్రం.

రాజకుమారి

1951 లో ఈమె నటించిన చిత్రాలు: 'ఆకాశరాజు', 'మాయపిల్ల', 'మల్లీశ్వరి'.

జననం 1924. సినిమాలలో ప్రవేశం 1937 లో 'దశావతారాలు'లో. 'అమ్మ', 'ఉష', 'సుమంగళి', 'దేవత', 'సుగ్రీవ విజయం' చిత్రాలలో నటించారు.

ప్రస్తుతం ప్రతిభావారి 'చిన్నకోడలు'లో, ప్రకాశ్ శంకర్ వారి 'ధర్మదేవత'లో నటించుచున్నారు.

టి. కనకం

1951 లో ఈమె నటించిన చిత్రాలు: 'చంద్రవంక', 'ఆకాశరాజు', 'అగ్నిపరీక్ష', 'సౌదామిని', 'మాయపిల్ల'.

జననం 1926 లో. తొలిచిత్రం 'గృహప్రవేశం' (1946). తరువాత 'శీలుప్రదం', 'గుణసుందరి', 'మాయలారు', 'పల్లెటూరి పిల్ల', 'రక్షరేఖ' చిత్రాలలో నటించారు.

1951 లో స్వంతంగా చేతనా అర్టుప్రొడక్షన్స్ ప్రారంభించి 'దేశకిన్నరి' తయారు చేస్తున్నారు.

ఈమె ఇప్పుడు నటిస్తున్న చిత్రాలు: 'టింగ్ రంగా', 'ప్రియురాలు', 'ఆశాబ్రతుకు', 'సాహసం', 'మానవతి', 'పాలేరు', 'రాజేశ్వరి', 'దాసి'.



కొటపల్లి (నల్ల) రామ్మూర్తి



సూర్యప్రభ

కోటపల్లి (నల్ల) రామ్మూర్తి

1951 లో ఈయన నటించిన చిత్రాలు: 'చంద్రవంక', 'అగ్నిపరీక్ష', 'మంత్రదండం', 'స్త్రీసాహసం', 'పేరంటాలు'.

జననం 1917. సినిమారంగంలో ప్రవేశం 'గొల్లభామ', 'రాధిక' చిత్రాలలో. తరువాత 'కీలుగుర్రం', 'మదాలస', 'పల్లెటూరిపిల్ల', 'పరమానందయ్య శిష్యులు' చిత్రాలలో నటించారు.

ఇప్పుడు యువావారి 'టింగ్‌రంగా', రాగిణీవారి కొత్త చిత్రం, ఎ. యస్. ప్రొడక్షన్స్‌వారి 'ఆడబ్రతుకు', సొసైటీవారి తొలిచిత్రం, భారతలక్ష్మీవారి 'ప్రియురాలు', టి. వి. ప్రొడక్షన్స్‌వారి 'పాలేరు', అంజలీ పిక్చర్స్‌వారి 'పరదేశి', వాహినీవారి 'పెద్దమనుషులు' చిత్రాలలో నటిస్తున్నారు.

సూర్యప్రభ

1951 లో ఈమె నటించిన చిత్రాలు: 'మంగళ', 'తిలోత్తమ', 'స్త్రీసాహసం', 'రూపవతి'.

జననం 1930. సినిమా రంగంలో ప్రవేశం జెమినీవారి 'మిస్ మాలిని'లో. తరువాత నటించిన చిత్రాలు 'చక్రధారి' (తమిళం), అపూర్వసహోదరులు, శ్రీలక్ష్మమ్మ, లావణ్య (తమిళ చిత్రంలో నాయికపాత్ర).

ఇప్పుడు నటిస్తున్న చిత్రాలు: జెమినీవారి కొత్తచిత్రం, వినోదావారి 'దేవదాసు'.



జి. ఎన్. స్వామి

1951 లో ఈయన నటించిన చిత్రం: 'రూపవతి'.

జననం 1913. సినిమాలలో తొలిప్రవేశం 1935 లో 'భక్తధ్రువ'లో. తరువాత నటించిన చిత్రాలు: 'దశావతారాలు', 'భక్తమార్కండేయ', 'చంద్రహాస'.

ఇప్పుడు నటిస్తున్న చిత్రాలు: ప్రతిభావారి 'చిన్నకోడలు' జయాహావారి 'ఆశ', అరుణావారి '[illegible]', సౌందర్య పిక్చర్స్‌వారి 'ప్రేమజలం', గజానన ప్రొడక్షన్స్‌వారి కొత్త చిత్రం.



తిక్కవరపు వెంకటరమణారెడ్డి

1951లో ఈయన నటించిన చిత్రాలు: 'దీక్ష', 'అపజన్య'.

జననం 1921.

ప్రస్తుతం నటిస్తున్న చిత్రాలు: 'మానవతి', 'పాలేరు', 'సంసారి', 'పల్లెటూరు', 'దేశదిమ్మరి'.

రావి కామేశ్వరరావు

1951 లో ఈయన నటించిన చిత్రం: 'ఆకాశరాజు'; 'జీవితనౌక', 'పెళ్లికూతురు' చిత్రాలలో తెలుగు సంభాషణలు 'డబ్' చేశారు.

జననం 1918.

జగతీ పిక్చర్స్‌వారి 'ఇంటిగుట్టు'లో నటిస్తున్నారు.

పువ్వుల సూరిబాబు

1951 లో ఈయన నటించిన చిత్రాలు: 'సౌదామిని', 'మాయపిల్ల'.

జననం 1914. 1933 లో సినిమారంగంలో ప్రవేశించి ఏల్ పిక్చర్సువారి 'సీతాకల్యాణం'లో నటించారు. ఈయన నటించిన చిత్రాలు మొత్తం 18.

ప్రస్తుతం 'టింగ్ రంగా'లో నటిస్తున్నారు.

ప్రతి 'తార'కు ఉండదగిన కారు

సినీ రంగంలోని నటీనటులకు, టెక్నీషియనులకు, దర్శకర్తలకు, ప్రొడ్యూసర్లకు విజ్ఞప్తి ! మారిస్ మైనర్ ను కలిగియున్నందుకు వారు గర్వించవచ్చు. మితవ్యయంతో అత్యద్భుతంగా పని చేయుటకు ఇది ఖ్యాతి గాంచినది. ఈ చిన్న కారు నిజంగా ఎంతగొప్పదో మాకు చేసి నిరూపించడానికి అవకాశం ఇస్తారా ?

మారిస్ మైనర్

ఉజ్జ్వల తారవంటి కారు



అడిసన్ అండ్ కో., లిమిటెడ్,

మద్రాసు - బెంగుళూరు - కోయంబత్తూరు.

అమ్మునట్టి, సర్వీసు చేయునట్టి డీలర్లు జిల్లాలలో కలరు.

చదలవాడ కుటుంబరావు

1951 లో ఈయన నటించిన చిత్రాలు: 'అగ్నిపరీక్ష', 'సౌదామిని', 'పాతాళభైరవి', 'దీక్ష'.

జననం 1915. తొలిగా సినిమారంగ ప్రవేశం 1949 లో విజయావారి పర్మనెంట్ ఆర్టిస్టుగా. 'షావుకారు', 'అదృష్టదీపుడు'లో నటించారు. 'ఆహుతి', 'బీదలపాట్లు' చిత్రాలలో తెలుగుసంభాషణలు 'సెట్' చేశారు. ఇప్పుడు 'పెళ్లిచేసిచూడు', 'రిక్షావాలా', 'కస్తూరిభామ', 'శాంతి', రాగిణీవారి ఓ క చిత్రం, భరణీవారి 'ప్రేమ' చిత్రాలలో నటిస్తున్నారు.

దాసరి సాంబసదాశివరావు

1951 లో ఈయన నటించిన చిత్రాలు: 'తిలోత్తమ', 'సౌదామిని', 'స్త్రీసాహసం', 'దీక్ష'.

జననం 1920. 1940 లో 'దక్షయజ్ఞం'లో శివుడుగా సినిమారంగం ప్రవేశించారు. ఇప్పటికి 22 చిత్రాలలో నటించారు.

ప్రస్తుతం జూపిటర్‌వారి 'మనోహర'లోనూ, బి. ఏ. సుబ్బారావుగారు తీయనున్న 'రాజా-పేదా'లోనూ, ద్రమిలావారి కొత్తచిత్రంలోనూ నటించనున్నారు. నిష్కృతి చిత్రాలకు భాగస్వామి, దర్శకుడు.

చిలకలపూడి సీతారామాంజనేయులు (సి. యస్. ఆర్.)

1951 లో ఈయన నటించిన చిత్రాలు: 'ఆకాశరాజు', 'పాతాళభైరవి', 'అగ్నిపరీక్ష', 'సౌదామిని', 'స్త్రీసాహసం', 'మంత్రదండం'.

జననం 1907. 1936 లో 'ద్రౌపదీ వస్త్రాపహరణం'లో కృష్ణుడుగా సినిమాలలో ప్రవేశం. మొత్తం 37 చిత్రాలలో నాయకపాత్రలూ, గుణపాత్రలూ, హాస్యపాత్రలూ ధరించారు. ప్రస్తుతం ఏయూనా పిక్చర్స్‌వారి 'రిక్షావాలా'లో ప్రధానపాత్ర ధరిస్తూ, డైరెక్టరుగా పనిచేస్తున్నారు.

ఈయన ఇప్పుడు నటించే ఇతరచిత్రం అజంతావారి 'కస్తూరిభామ'.

అడ్డాల నారాయణరావు

1951 లో ఈయన నటించిన చిత్రాలు: 'నవ్వితే నవరత్నాలు', 'ఆడజన్మ'.

సినిమాలలో మొదటిసారి 'లవకుశ'లో బాలనటుడుగా ప్రవేశించారు. తరువాత ఈయన నటించిన చిత్రాలు: 'అనసూయ', 'సత్యవిజయం' (పి. పుల్లయ్యగారిది), 'దశావతారాలు', 'వరవిక్రయం', 'బాలనాగమ్మ', 'జీవితం', 'పరమానందయ్య శిష్యులు', 'అదృష్టదీపుడు'.

ప్రస్తుతం 'మైరావణ', 'మరదలు పెళ్లి' మొదలైన చిత్రాలలో నటిస్తున్నారు.



కొమాండూరు దొరస్వామి అయ్యంగార్

1951 లో ఈయన నటించిన చిత్రాలు: 'మంగళ', 'సౌదామిని', 'నిర్దోషి', 'ఆంజనక్త', 'మల్లీశ్వరి'.

జననం 1897. 1936 లో 'గృహలక్ష్మి'లో సినిమారంగం ప్రవేశించి అనేక తెలుగు, తమిళ చిత్రాలలో నటించారు.

ప్రస్తుతం ఈయన నటిస్తున్న తెలుగు చిత్రాలు: 'పెళ్లిచేసి చూడు', గాగినేనివారి [illegible] చిత్రం, 'మరదలు పెళ్ళి', '[illegible]', 'పెదరైతు', 'దాసి' వగైరా.

మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి

1951 లో ఈయన నటించిన చిత్రం: 'దీక్ష'.

జననం 1921.

ప్రస్తుతం ఈయన నటించే చిత్రాలు: 'జ్యోతి', 'పాలేరు', 'మేనరికం', 'పల్లెటూరు', 'కన్నతల్లి'.

భీమన సీతారాం

1951 లో నటించిన చిత్రాలు: 'అగ్నిపరీక్ష', 'మాయలమారి', 'స్త్రీసాహసం'.

సిని. రంగంలో ప్రవేశం 'కాళిదాసు' చిత్రంలో. తరువాత 'మహానంద', 'సత్యమే జయం', 'తెనాలి రామకృష్ణ', 'మంగళసూత్రం', 'గృహప్రవేశం', 'పల్లెటూరి పిల్ల' వగైరా అనేక చిత్రాలలో నటించారు.

ప్రస్తుతం 'టింగ్ రంగా', 'అదృష్టం', 'పరదేశి', 'ప్రేమ', 'సాహసం', 'పాలేరు', 'దేవదిమ్మరి', 'సి. ఐ. డి.', భాస్కర్ వారి తొలిచిత్రం వగైరాలలో నటిస్తున్నారు.

గుమ్మడి వెంకటేశ్వరరావు

1951 లో ఈయన చిత్రాలు: 'నవ్వితే నవరత్నాలు', 'పేరంటాలు'.



జననం 1926. 1950 లో 'అదృష్టదీపుడు'లో సినిమారంగ ప్రవేశం. ప్రస్తుతం 'ప్రియురాలు', 'జై వీర భేతాళ్' చిత్రాలలో వేషాలు వేస్తున్నారు.



మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి



దాసరి గిరిజ



ఏ హెచ్. నారాయణరావు





★

(పైన)
రామశర్మ బి. ఏ., శ్రీరామమూర్తి

★

(పక్క)
మాస్టర్. కుందు

★



ఏ.యన్. ప్రొడక్షన్సు వారి

ఆడబ్రతుకు

శ్రీరంజని · కృష్ణకుమారి కనకం ప.వి.సుబ్బారావు.
రఘురామయ్య కోటేశ్వరరావు రామమూర్తి ..
సీతారాం ఎ.యల్.నారాయణ.... మున్నగు....

డైరెక్టర్ B A సుబ్బారావు
ప్రొడ్యూసర్...A.నరసయ్య

రచన_ తాపీ · మ్యూజిక్ ఓగిరాల
నృత్యం వెంపటి · ఆర్టు టి.వి.యస్.శర్మ
స్టూడియో. శోభనాచల

A.N.PRODUCTIONS, 12. WESTEND ST, MADRAS. 6.

★ సంగీతశాఖ ★

మ్యూజిక్ డైరెక్టర్లు

పెనుపాత్రుని ఆదినారాయణరావు

మ్యూజిక్ డైరెక్టరు. 1951 చిత్రాలు. 'తిలోత్తమ', 'మాయలమారి'.

జననం 1915.

సినిమారంగప్రవేశం 1949 లో 'పల్లెటూరి పిల్ల'కు మ్యూజిక్ డైరెక్టరుగా.

'మాయలమారి' తయారుచేసిన అశ్వనీపిక్చర్స్‌లో భాగస్వామి. 1951 లో ప్రారంభించిన అంజలీ పిక్చర్స్‌లో భాగస్వామి. ఈ సంస్థతరఫున తయారవుతున్న 'పరదేశి' చిత్రానికి ప్రొడ్యూసరు.

బాలాంత్రపు రజనీకాంతరావు బి. ఎ. (ఆనర్స్)



మ్యూజిక్ డైరెక్టరు. 1951 చిత్రం: 'పేరంటాలు'.

జననం 1920. గాయకుడుగా, సంగీతకారుడుగా సినిమాలలో ప్రవేశం 1941 లో జగన్నాథ్ ప్రొడక్షన్సువారి 'తారుమారు', 'భలే పెళ్లి' చిత్రాలలో. తరువాత అప్పుడప్పుడూ రెండు మూడు చిత్రాలకు పాటలు రచించి సంగీతం కూర్చారు.

ప్రస్తుతం సర్వోదయావారి 'మానవతి'కి పనిచేస్తున్నారు.

అద్దేపల్లి రామారావు

మ్యూజిక్ డైరెక్టర్. 1951 చిత్రాలు: 'పేరంటాలు', 'మల్లీశ్వరి', 'జీవితనౌక' (రీరికార్డింగ్ మాత్రం).


జననం 1914. వాహినీవారి 'సుమంగళి' చిత్రంలో అసోసియేట్ మ్యూజిక్ డైరెక్టరుగా సినిమారంగంలో ప్రవేశించి మొత్తం 25 చిత్రాలకు పనిచేశారు.

ఇప్పుడు 'ప్రియురాలు', 'స్త్రీ వశం' చిత్రాలలో పనిచేస్తున్నారు.

హెచ్. ఆర్. పద్మనాభశాస్త్రి

మ్యూజిక్ డైరెక్టరు. 1951 చిత్రం: 'నిర్దోషి'.

జననం 1914. మ్యూజిక్ డైరెక్టరుగా సినిమారంగప్రవేశం 1981 లో ఇశర్తు పిక్చర్సువారి 'పాదుక', 'శకుంతల' చిత్రా



లో. ఇప్పటికి 12 తెలుగు చిత్రాలకు మ్యూజిక్ డైరెక్టరుగా పనిచేశారు.

ప్రస్తుతం పనిచేస్తున్న చిత్రాలు 'మంజరి', 'మానవతి', 'పేదరైతు'.

గాలిపెంచల నరసింహారావు



మ్యూజిక్ డైరెక్టరు: 1951 చిత్రం: 'అగ్నిపరీక్ష'.

జననం 1908. మొట్టమొదటి చిత్రం వేల్ పిక్చర్స్ వారి 'సీతాకల్యాణం'. అది మొదలు తెలుగు తమిళ చిత్రాలన్నీ కలిపి దాదాపు 25 కు పనిచేశారు.

ఇప్పుడు '[illegible]' చిత్రంలో పనిచేస్తున్నారు.

ఘంటసాల వెంకటేశ్వరరావు – సంగీత విద్వాన్

మ్యూజిక్ డైరెక్టరు. 1951 చిత్రం: 'పాతాళభైరవి'.

జననం 1923.

1944 లో నటుడుగా 'సీతారామజననం'లో సినిమారంగంలో అడుగుపెట్టారు. 'స్వర్గసీమ' నుంచి ప్లేబాక్ పాడడం ఆరంభించారు. 'త్యాగయ్య'లో నటిస్తూ పాడారు. 'పల్నాటి యుద్ధం', 'లైలామజ్ను' చిత్రాలకు ప్లేబాక్ పాడారు. 'రత్నమాల' చిత్రానికి అసిస్టెంట్ మ్యూజిక్ డైరెక్టరు. 'బాలరాజు'కు అసోసియేట్ మ్యూజిక్ డైరెక్టరు. 'కీలుగుర్రం', 'మనదేశం', 'లక్ష్మమ్మ', 'షావుకారు' చిత్రాలకు మ్యూజిక్ డైరెక్టరు. తెలుగు, తమిళ్, మళయాళ్, సింహళ్, హిందీభాషలలో సుమారు 50 చిత్రాలలో పాటలు పాడారు. విజయావారి పర్మనెంట్ ఆర్టిస్టు.

ప్రస్తుతం విజయావారి 'పెళ్ళిచేసిచూడు', 'చంద్రహారం', [illegible] ఆర్ట్ వారి 'పల్లెటూరు' చిత్రాలకు మ్యూజిక్ డైరెక్టరు.

ఎస్. రాజేశ్వరరావు



మ్యూజిక్ డైరెక్టరు. 1951 చిత్రాలు: 'మంత్రదండం', 'మల్లీశ్వరి'.

జననం 1921. సినిమారంగ ప్రవేశం నటగాయకుడుగా వేల్ పిక్చర్స్ వారి 'కృష్ణలీల'లో. మ్యూజిక్ డైరెక్టరుగా పనిచేసిన మొదటిచిత్రం 'జయప్రద' (1939) తరువాత 'మాయల మరాఠీ', 'ఇల్లాలు' చిత్రాలలో పనిచేసి 1940 లో జెమినీసంస్థలో ప్రవేశించి 1950 దాకా అక్కడే పనిచేశారు.

ఇప్పుడు 'ప్రియురాలు' చిత్రానికీ, మరి రెండు తమిళ చిత్రాలకూ పనిచేస్తున్నారు.

ఎం. వేణు

సహాయ సంగీత దర్శకుడు: 1951 చిత్రం: 'పాతాళభైరవి'.

జననం 1921. సినిమారంగ ప్రవేశం 1938 లో సారథివారి 'మాలపిల్ల'లో. 'మాలపిల్ల', 'రైతుబిడ్డ', 'అపవాదు', 'మీరాబాయి' చిత్రాలలో బి. ఎన్. ఆర్.తో కలిసిపనిచేశారు. తరువాత బొంబాయిలో శాంతారాంగారి 'మాలి' చిత్రంలోనూ, మద్రాసులో 'వాల్మీకి' చిత్రంలోనూ పనిచేశారు. విజయాప్రొడక్షన్స్ ఆరంభమైనప్పటినుంచి ఆర్కెస్ట్రా కండక్టరుగా పనిచేస్తున్నారు. ఇదివరకు పనిచేసిన చిత్రం 'షావుకారు', ఇప్పుడు పనిచేస్తున్న చిత్రాలు 'పెళ్లిచేసిచూడు', 'చంద్రహారం'.

గుడిమెట్ల అశ్వత్థామ

మ్యూజిక్ డైరెక్టరు. 1951 చిత్రాలు: 'నవ్వితే నవరత్నాలు', 'నిర్దోషి' (రీరికార్డింగ్ మాత్రం).

జననం 1927. నటుడుగా 1949 లో '[illegible]'లో సినిమారంగంలో ప్రవేశించి 'భాగ్యలక్ష్మి', 'గరుడగర్వభంగం', 'త్యాగయ్య' మరికొన్ని తమిళ చిత్రాలలో నటించారు. 1946 లో ఒక తమిళచిత్రానికి మ్యూజిక్ డైరెక్టరుగా మొదటిసారి పనిచేసి 'పేదలపాట్లు' (1950) లో అసోసియేట్ గా పనిచేశారు.

ప్రస్తుతం 'రిక్షావాలా', 'చిన్నకోడలు', చిత్రమిత్రావారి కొత్తచిత్రం, 'ఆదర్శం', పృథ్వీ గోపీనాథ్‌సంస్థల కొత్తచిత్రాలకూ మ్యూజిక్ డైరెక్షన్ నిర్వహిస్తున్నారు.

పెండ్యాల నాగేశ్వరరావు

మ్యూజిక్ డైరెక్టరు. 1951 చిత్రం: 'దీక్ష'.

జననం 1917. సినిమారంగ ప్రవేశం శ్రీ రాజరాజేశ్వరివారి 'భల్లిపేరు' చిత్రంలో సంగీత సహాయకుడుగా. అలాగే 'సుమతి'కి కూడా పనిచేశారు. 'గృహప్రవేశం'లో అసోసియేట్ మ్యూజిక్ డైరెక్టరు. స్వతంత్రంగా సంగీతదర్శకత్వం చేసిన చిత్రం స్వతంత్రావారి 'ద్రోహి'. ప్రకాశ్ వారి 'మొదటిరాత్రి'కి మ్యూజిక్ డైరెక్టరు. ప్రకాశ్ స్టూడియోలో పర్మనెంటుగా పని చేయబోతున్నారు.

ఇప్పుడు పనిచేసే చిత్రాలు: ప్రకాశ్ వారి 'కన్నతల్లి', వనయూగ 'జ్యోతి', టి. క. వారి 'పాలేరు', జంపనవారి 'పేద రికం', చేతనావారి 'దేశదిమ్మరి', కస్తూరికళావారి 'దాంపత్యం',

సుసర్ల దక్షిణామూర్తి

మ్యూజిక్ డైరెక్టరు. 1951 చిత్రాలు: 'సర్వాధికారి', 'ఆడజన్మ'.

జననం 1921. సినిమారంగంలో ప్రవేశం 'మీరాబాయి'లో ఓ. ఎన్. ఆర్. కు సహాయకుడుగా (1938). 'నారద సంసారం' చిత్రానికి 1940 లో మొదటిసారిగా మ్యూజిక్ డైరెక్షన్. తరువాత కొంతకాలం సుబ్బరామన్‌దగ్గర సహాయకుడుగా ఉండి 'పరమానందయ్య శిష్యులు' 'సంసారం' చిత్రాలకు మ్యూజిక్ డైరెక్టరుగా పనిచేశారు.

ఇప్పుడు మాడరన్ థియేటర్సువారికి మ్యూజిక్ డైరెక్టరుగా పనిచేస్తున్నారు.

మ్యూజిక్ డైరెక్టరు సి. ఆర్. సుబ్బరామన్

ప్లేబాక్ ఆర్టిస్టులు



పి. లీల

ప్లేబాక్ ఆర్టిస్టు. 1951 చిత్రాలు: 'పాతాళభైరవి', 'తిలోత్తమ', 'నవ్వితే నవరత్నాలు', 'అగ్నిపరీక్ష', 'ఆడజన్మ', 'సర్వాధికారి', 'జీవితనౌక', 'స్త్రీసాహసం', 'పెళ్లికూతురు'.

జననం 1933. సినిమారంగంలో గాయకిగా తొలిప్రవేశం 'కంకణం' అన్న తమిళచిత్రంలో. ఇప్పటికి 107 చిత్రాలలో, తమిళ తెలుగు మళయాళ కన్నడభాషలలో ప్లేబాక్ పాటలు పాడారు.

ఇప్పుడు ఈమె పాడుతున్న తెలుగుచిత్రాలు: 'జమీందార్', 'చంద్రహారం', 'ఆకలిమంటలు', 'ఆడబ్రతుకు', 'మంజరి', 'రాజేశ్వరి', 'చిన్నమ్మకథ', సొసైటీవారి క్రొత్త చిత్రం, 'సంక్రాంతి', 'చిన్నకోడలు'.

వక్కలంక సరళాదేవి

ప్లేబాక్ ఆర్టిస్టు. 1951 చిత్రాలు: 'సౌదామిని', 'నవ్వితే నవరత్నాలు', 'రూపవతి', 'దీక్ష'.

జననం 1927. 1945 లో మొదటిసారిగా 'త్యాగయ్య' చిత్రంలో పాడారు. తరువాత చాలా తెలుగుచిత్రాలలో ప్లేబాక్ పాడి 1950 నుంచి జెమినీసంస్థలో మ్యూజిక్ డైరెక్టర్‌లో సహాయకురాలుగా ఉన్నారు.

ఇప్పుడు పనిచేస్తున్న చిత్రాలు ఎం. కే. ఎం. వారి 'మరదలు పెళ్ళి' వగైరా.

జి. కృష్ణవేణి (జిక్కి)



ప్లేబాక్ ఆర్టిస్టు. 1951 చిత్రాలు: 'చంద్రవంక', 'అగ్నిపరీక్ష', 'తిలోత్తమ', 'పాతాళభైరవి', 'సౌదామిని', 'మాయలమారి', 'రూపవతి', 'స్త్రీసాహసం', 'పెళ్లికూతురు', 'ఆడజన్మ', 'నిర్దోషి', 'పేరంటాలు', 'జీవితనౌక'.

జననం 1935. సినిమారంగంలో నటిగా 'పంతులమ్మ'లో ప్రవేశించి, 'గొల్లభామ', 'మంగళసూత్రం' చిత్రాలలో నటించారు. తెలుగు, తమిళ, కన్నడ, మళయాళ, హిందీ భాషలలో 50 చిత్రాలలో పాడారు.

ఇప్పుడు పనిచేస్తున్న చిత్రాలు: 'పేదరైతు', 'ప్రియురాలు', 'దేశదిమ్మరి', 'మరదలు పెళ్లి', 'పరదేశి', 'రాజేశ్వరి', 'అమర్ బాలం', సొసైటీవారి క్రొత్తచిత్రం, 'టింగ్ రంగా', 'మానవతి', 'జ్యోతి', 'దాసి', 'దేవదాసు', భాస్కర్, రాణీ చిత్రాలు.

ఎం. సావిత్రి

ప్లేబాక్ ఆర్టిస్టు. 1951 చిత్రాలు: తిలోత్తమ, మంగళ, మాయలమారి, దీక్ష, జీవితనౌక, పెళ్ళికూతురు, మల్లీశ్వరి.

ఈయన పాడిన చిత్రాలూ, పాడుతున్నవీ కలిసి రమారమి 80 ఉంటాయి. తయారులో ఉన్న ఈ క్రింది చిత్రాలలో పాడుతున్నారు. మంజరి, జ్యోతి వగైరా.





భానుమతి
నాగేశ్వరరావు
శ్రీరంజని (జూ)
రేలంగి
శివరావు
సి.యస్.ఆర్.
&
ముక్కామల
నటించిన

భరణీ
వారి

ప్రేమ

డైరెక్షన్... రామకృష్ణ



మ్యూజిక్.. సుబ్బరామన్. ఫోటోగ్రఫీ. శైలేన్ ఘోష్
రచన గోపాలరాయ శర్మ.. ఆర్టు.. కె.నాగేశ్వరరావు

స్టూడియో
వాహిని

ఆంధ్ర, సీడెడ్, నైజాం:
పూర్ణా పిక్చర్సు లిమిటెడ్,
విజయవాడ.



మైసూరు స్టేట్, కూర్గు:
ఫ్రంలాడం పిక్చర్సు కార్పొరేషన్
బెంగుళూరు సిటీ

ఇతర వివరములకు: భరణీ పిక్చర్సు, మదరాసు-17.



—షా లతి



—జి. వరలక్ష్మి



మాధవపెద్ది సత్యనారాయణ

ప్లేబాక్ ఆర్టిస్టు. 1951 చిత్రాలు: 'సౌదామిని', 'స్త్రీ సాహసం', 'ఎవ్వరినే పదునాల్గులు', 'నిర్దోషి', 'మల్లీశ్వరి', 'పెళ్లికూతురు', ఆడజన్మ', 'శాంతినివాసం'.

జననం 1924. సినిమారంగంలో ప్రవేశం 1946 లో వై. వి. రావుగారి 'రాముదాసు' (తమిళం, (హింది) చిత్రంలో కబీరు పాత్రధారిగా. ప్లేబాక్ పాడిన మొదటి తెలుగుచిత్రం భరణీవారి 'లైలామజ్ను'. తరువాత అనేక చిత్రాలలో ప్లేబాక్ పాటలుపాడి, కొద్దిచిత్రాలలో పాత్రధారణ కూడా చేశారు. తెలుగు, తమిళ చిత్రాలు 40 కి పాటలు పాడారు.

ఇప్పుడు ప్లేబాక్ పాడే చిత్రాలు: 'మానవతి', 'రాజేశ్వరి', 'మంజరి', 'మనోహరా', 'రిక్షావాలా', 'దేవదాసు,' 'పాలేరు', 'విజయభాస్కరుడు', 'ప్రియురాలు', 'సాహసం', 'పెద్దరైతు', 'ఆకలిమంటలు', 'జైహింద్ కేశాశ్', 'పి. బి. డి', 'చంద్రహారం', 'సంక్రాంతి'.



పాతల్లగడ్డ నాగేశ్వరరావు

ప్లేబాక్ ఆర్టిస్టు. 1951 చిత్రాలు: 'మంగళ', 'తిలోత్తమా', 'చంద్రవంక', 'సౌదామిని', 'మాయలమారి', 'దీక్ష', 'పెళ్ళికూతురు', 'పాతాళభైరవి', 'శివగోవిందా', 'మంత్రదండం', 'రూపవతి', 'ఆడజన్మ', 'రాజేశ్వరి'.

జననం 1928 సినిమాలో ప్రవేశం 1945 లో 'మంగళసూత్రం'లో. తరువాత 'పల్నాటియుద్ధం', 'ద్రోహి', 'బాలరాజు' చిత్రాలకు తెలుగుపాటలూ, 'చంద్రలేఖ', 'నిషాన్' చిత్రాలకు హిందీపాటలూ పాడారు.

ప్రస్తుతం ఈ క్రింది చిత్రాలలో పాటలు పాడుతున్నారు. 'మనోహరా', (హింది), 'పరదేశి', 'దాసి', 'రిక్షావాలా', 'బాలసన్యాసమ్మ కథ', 'ప్రేమ' వగైరా.

పర్గాల్ : పెద్దలకైనా, పిల్లలకైనా మరి పురుగు కడుపున చేరిన కడుపునొప్పి, అరుచి, నోటి దుర్వాసన, విప్పత్తువలు కలుగును. ఈ క్రిమినివారిణి పర్గాల్ గ్యారంటీగాగుణమిచ్చును. సీసా 1-8 1-0-0 వి. పి. ఖర్చు వేరు.
కాంసిస్కపిబో, కృష్ణాపురం – ఔరంగాబాద్
ముద్రా ను 24.

టెక్నీషియన్లు

కామెరామెన్

మార్కస్ బార్ట్లే

కామెరామన్. 1951 చిత్రం 'పాతాళభైరవి'.

జననం 1917. 1936 లో కె. సుబ్రహ్మణ్యంగారి కౌరవ కృష్ణ మధురంలలో 3 రీల్సు కామెరా తీశారు. నాటినుండి 17 చిత్రాలకు కామెరామన్‌గా పనిచేసి ఇప్పుడు 18 వది తీస్తున్నారు. విజయావారి పర్మనెంట్ టెక్నీషియన్.

ప్రస్తుతం విజయావారి పెళ్ళిచేసి చూడు, చంద్రహారం తీస్తున్నారు.

వి. ఎస్. రంగా



కామెరామన్. 1951 చిత్రాలు: మాయలమారి, స్త్రీ సాహసం.

జననం 1918. 1937 లో లాబొరేటరీ ఎప్రెంటిస్‌గా బొంబాయి రంజిత్ మూవీటోన్ కంపెనీలో ప్రవేశించారు. 1938 లో కృష్ణగోపాల్ క్రింద కామెరాపని నేర్చుకో నారంభించారు. 1941-46 దాకా జెమినీ స్టూడియోలో పనిచేశారు. 1946 లో జాంకెటాటిస్‌లో తమిళభాషలో తీసిన భక్తతులసీదాస్ చిత్రానికి కామెరామాన్‌గా, డైరెక్టరుగా పనిచేశారు. తరువాత లైలామజ్ను (1947), తిరుగుబాటు (1948), మొదటి రాత్రి (1949) చిత్రాలకు కామెరామన్‌గా ఉన్నారు.

ఎం. ఏ. రహమాన్

కామెరామన్. 1951 చిత్రం: పేరంటాలు.

జననం 1914. 1930 లో కొల్హాపూరు మహారాష్ట్ర ఫిలిం కంపెనీలో సైలెంటు చిత్రాలు తీయనారంభించారు. మొదటి టాకీచిత్రం 'మదర్ కాశీరా'. (1935 బొంబాయి వాడియా మూవీటోన్) 1936-40 దాకా నేషనల్ పిక్చర్సులో పనిచేశారు. తరువాత రేణుకాలో పనిచేశారు. 1945 నుంచి స్వతంత్రంగా పనిచేస్తున్నారు. ఈయన మొత్తం 40 సైలెంటు చిత్రాలూ, 20 టాకీలూ తీశారు. 1951 లో లలిత శ్రీ పిక్చర్స్ ప్రారంభించి చిత్రం తీయబోతున్నారు.

ప్రస్తుతం పనిచేస్తున్న చిత్రాలు: అవర్ హోం, దాసి.

పి. ఎల్ రాయ్

కామెరామన్. 1951 చిత్రాలు: ఆకాశరాజు, నిర్దోషి, మాయలమారి.

జననం 1916. 1936 ప్రాంతాల ఫర్మ్యాగీ ప్రొడక్షన్సులో గోవర్ధనభాయ్ పటేల్ క్రింద అసిస్టెంటుగా సినిమారంగంలో ప్రవేశించారు. 1940 లో స్వతంత్రంగా మందాగవతి తమిళచిత్రానికి కామెరామన్‌గా పనిచేశారు. మొత్తం 13 చిత్రాలలో పనిచేశారు.

ప్రస్తుతం ప్రతిభావారి చిన్నకోడలు, ఎం. కె. ఎం. వారి మరదలుపెళ్లి, మద్రాస్ ఆర్ట్సువారి రోహిణి చిత్రాలలో పనిచేస్తున్నారు.

బోళ్ల సుబ్బారావు బి. ఏ.

కామెరామన్. 1951 చిత్రాలు: అగ్నిపరీక్ష, మంత్రదండం.

జననం 1917. 1939 లో రంజిత్ మూవీటోన్ (బొంబాయి) వారి లాబొరేటరీలో ప్రవేశించి, అనంతరం కృష్ణగోపాల్ క్రింద కామెరా పనినేర్చుకుని, చాందిని, దేవకన్య, అంగూర్ అనే హిందీచిత్రాలకు స్వతంత్రంగా పనిచేశారు. ప్రభుత్వంవారి ఎడ్యుకేషనల్ షార్ట్సు 13 దాకా తీసి స్వయంగా డైరెక్టుచేశారు. ఈ చిత్రాలు హిందీలో తయారై వివిధభాషలలో డబ్ చేయబడ్డాయి. 1946 జూన్‌లో స్టార్ కంబైన్సులో ప్రవేశించి విజయలక్ష్మి, సంసారనౌక, రాజవిక్రమ అనే తమిళచిత్రాలు తీశారు. సంసారం కామెరామాన్.

ప్రస్తుతం రిక్షావాలా, ప్రియురాలు చిత్రాలకు కామెరామన్‌గా, గీతాప్రొడక్షన్సువారి కొత్తచిత్రానికి డైరెక్టరు, కామెరామన్‌గా పనిచేస్తున్నారు.

బి. ఎస్. కొండారెడ్డి



ఆపరేటివ్ కెమెరామన్ 1951 చిత్రం మల్లీశ్వరి

జననం 1920. 1949 లో మార్కస్ బార్ట్లే క్రింద ఎప్రెంటిస్ గా సినిమా రంగంలో ప్రవేశించారు. ఆదిఇరానీ క్రింద అసోసియేట్ కెమెరామన్గా మల్లీశ్వరికి పనిచేశారు.

ప్రస్తుతం వాహినీవారి పెద్దమనుషులు చిత్రానికి పనిచేయబోతున్నారు. విజయావారి చంద్రహారం చిత్రానికి స్వతంత్రంగా పనిచేస్తున్నారు.

డి. ఎల్. నారాయణ (అన్నయ్య)




కెమెరామన్. 1951 చిత్రం తిలోత్తమ.

మొదటిసారి 1935 లో కొల్హాపూరులో ద్రౌపదీ వస్త్రాపహరణంతో సినిమా రంగంలో ప్రవేశించి, తరువాత మద్రాసు వచ్చి శోభనాచల పిక్చర్స్లో పనిచేశారు. తిరిగి పూనా వెళ్లి అక్కడ షాలిమార్ సినీటోన్లో పనిచేశారు. 1946 లో మద్రాసువచ్చి శోభనాచల స్టూడియోలో చేరి 1951 అక్టోబరుదాకా పనిచేశారు. కీలుగుర్రం, తిలోత్తమ చిత్రాలకు పనిచేశారు.

ప్రస్తుతం స్వతంత్రంగా ప్రియురాలు, ఆదర్శం, దేశదిమ్మరి చిత్రాలకు పనిచేస్తున్నారు.

కమల్ ఘోష్



కెమెరామన్. 1951 చిత్రం మంగళ.

జననం 1911. 1933 లో భగవా స్టూడియోకు చెందిన కృష్ణ గోపాల్ లాబొరేటరీలో ప్రవేశించారు. ([illegible]). 1934 లో ఈస్టిండియా కంపెనీలో అసిస్టెంటు కెమెరామన్. 1937 లో స్వతంత్రంగా కెమెరామన్గా సర్దార్ చిత్రానికి పనిచేశారు. 1937 లో ఎం. పి. పి. సి. (ఇప్పుడు జెమిని) లో ప్రవేశించి బాలయోగినితో ప్రారంభించి 13 తెలుగుచిత్రాలకు పనిచేశారు. తరువాత రచనోదయాని, తిరిగి పేమ తీసి 1941 లో జెమినీలో చేరారు. చంద్రలేఖ, నిషాన్, మంగళ చిత్రాలకు కెమెరామన్. నిషాన్ చిత్రానికిగాను ఈయనను అఖిలభారత రంగంలో బహుమానం వచ్చింది.

ప్రస్తుతం ప్రేమ, పరదేశి, కృష్ణవేణి తీయబోయే చిత్రాలకు పనిచేస్తున్నారు.

పళయనారన్ ఎల్లప్ప

కెమెరామేన్. 1951 చిత్రం: సౌదామిని.

జననం 1910. 1930 లో రామానందోగారి సైలెంటు చిత్రాలలో నటుడు. 1935 లో కె. సుబ్రహ్మణ్యంగారి సహాయ అసిస్టెంటుగా ఉంటూ, కెమెరామేన్ లెటెనర్ కింద అసిస్టెంటుగా కూడా పనిచేశారు. తరువాత అసిస్టెంటుగా కెమెరామేన్ శాస్త్రి కింద పనిచేశారు. 1939 లో ఎం. సి. పి. కె. (తమిళ సినిమా) లో ప్రవేశించి కైలాస్‌నాథ్ కింద పనిచేశారు. తరువాత పేర్ పిక్చర్స్ లోనూ, అనంతరం జెమినీలోనూ పని చేశారు. పాదుక, హరిశ్చంద్ర (తమిళం) చిత్రాలకు అసిస్టెంటు కెమెరామేన్ (కెమెరామేన్ కమల్ ఘోష్) చంద్రలేఖకు ఆపరేటివ్ కెమెరామేన్. జెమినీవారి సంసారం (హిందీ, తమిళం) చిత్రానికి కెమెరామేన్. ప్రస్తుతం రాజరాజేశ్వరివారి సీత రాముడు కెమెరామేన్.

కామెరామన్ రామచంద్రన్

డాన్స్ డైరెక్టర్లు

వెంపటి సత్యం

డాన్సుడైరెక్టరు. 1951 చిత్రాలు: అగ్నిపరీక్ష, అక్క, సౌదామిని, పేరంటాలు

జననం 1928. సినిమాలలో ప్రవేశం 1941 లో మాయా లోకం లో డాన్సుడైరెక్టరుగా. నాటినుండి సుమారు 40 చిత్రాలకు పనిచేశారు.

ప్రస్తుతం ఈయన పనిచేస్తున్న చిత్రాలు: పాతాళం, మానవతి, మంజరి, ఆడబ్రతుకు, పాలేరు, మైనర్.

పసుమర్తి కృష్ణమూర్తి


డాన్సుడైరెక్టరు. 1951 చిత్రాలు: 'పాతాళభైరవి', 'మంత్రదండం', 'మల్లీశ్వరి'.

జననం 1926. 1948 లో 'గుణసుందరికథ'కు డాన్సు డైరెక్టరుగా సినిమారంగంలో ప్రవేశించారు. (ప్రసిద్ధ భరతనాట్యాచార్యులు చింతా వెంకటరామయ్యగారి మనుమడు, శిష్యుడు.) విజయావారి పర్మనెంటు ఆర్టిస్టు.

ఈయన డాన్సుడైరెక్టరుగా పనిచేసిన చిత్రాలు: 'తిరుగుబాటు', 'పరమానందయ్య శిష్యులు', 'సంసారం'.

ప్రస్తుతం పనిచేస్తున్న చిత్రాలు: విజయావారి 'పెళ్లిచేసి చూడు', 'చంద్రహారం', భరణీవారి 'ప్రేమ', రాగిణీవారి ఓ సచిత్రం, రయూనా వారి 'టింగ్ రంగా' వగైరా.

జయశంకర్
జెమిని డాన్సు డైరెక్టర్



డిస్ట్రిబ్యూటర్లు :
ఆంధ్ర - రాయలసీమ : నవయుగ ఫిలింస్, విజయవాడ.
మైసూరు - హైదరాబాద్ : రాజశ్రీ పిక్చర్సు లిమిటెడ్, బెంగుళూరు : సికింద్రాబాద్.

ఆర్టు డైరెక్టర్లు

టి. వి. ఎస్ శర్మ





ఆర్టు డైరెక్టరు. 1951 చిత్రాలు: 'తిలోత్తమ', 'మాయల మారి', 'రూపవతి', 'దీక్ష', 'మంత్రదండం', 'పేరంటాలు'.

జననం 1909. సినిమారంగంలో తొలిప్రవేశం 1929 లో బాబా అల్లూర్ గారి 'స్వర్ణమందిర్'లో. కొల్హాపూర్, బొంబాయిలలో కొంత సినిమా అనుభవం గడించి 1934 లో మద్రాసువచ్చి స్టార్ కంబైన్స్, శ్రీరామా ఫిలిమ్స్, జగదీశ్ ఫిలిమ్స్, మెట్రోపాలిటన్ టాకీస్, [illegible] ఫిలిమ్స్, ఏ. వి. ఎం., ఫేమస్ ఫిలిమ్స్, గ్రేట్ ఈస్టర్న్, పిక్చర్స్ సంస్థలలో పనిచేసి, 'భీష్మ' చిత్రంనుంచి శోభనాచల స్టూడియో ఆర్టిస్టుగా ఉంటున్నారు. ఈయన కళాదర్శకత్వం చేసిన చిత్రాలు సుమారు 50.

ఇప్పుడు పనిచేస్తున్న చిత్రాలు: 'ప్రియురాలు', '[illegible]', '[illegible]', '[illegible]', 'పరదేశి', '[illegible]', '[illegible]' వగైరా.

శేఖర్

ఆర్టు డైరెక్టరు. 1951 చిత్రం మల్లీశ్వరి.

జననం 1907. తొలిచిత్రం [illegible]. అప్పటినుంచి ఈయన ఆర్టు డైరెక్టరుగా, సొంతం [illegible]గా, అసోసియేట్ ప్రొడ్యూసరుగా 80 చిత్రాలలో పనిచేశారు. ఉదయశంకర్ గారి 'కల్పన'కు ఆర్టుడైరెక్టరు. 1936–39 లో [illegible] స్ లో భాగస్వామి. 1939–42 లో వాహినీ సంస్థలోనూ, 42–48 లో శోభనాచలలోనూ పనిచేశారు. తరువాత స్వతంత్రంగా పనిచేస్తున్నారు.

ప్రస్తుతం మనోహరా (జూపిటర్ వారి చిత్రం—తమిళం, తెలుగు, హిందీ.) మనోహర్, [illegible] ప్రొడక్షన్సువారి 'స్వర్గ ద్వారం' చిత్రాలకు పనిచేస్తున్నారు.

మాధవపెద్ది గోఖలే

ఆర్టుడైరెక్టరు. 1951 చిత్రం: పాతాళభైరవి.

జననం 1917. 1938 గృహలక్ష్మిలో తొలిప్రవేశం. 1949 నుంచి వాహినీ స్టూడియోలో పనిచేస్తూ [illegible] పనిచేశారు. 1951 నుంచి స్టూడియో ఆర్టిస్టు. ప్రస్తుతం పెళ్లిచేసిచూడు, చంద్రహారం చిత్రాలకు పనిచేస్తున్నారు.

కళాధర్ (సూరపనేని)

ఆర్టుడైరెక్టరు. 1951 చిత్రం పాతాళభైరవి.

జననం 1918. తొలిప్రవేశం గృహప్రవేశంలో [illegible] అసోసియేట్ గా. తరువాత [illegible]. 1949 లో వాహినీ స్టూడియోలో చేరి అసోసియేట్ ఆర్టుడైరెక్టరుగా పనిచేసిన చిత్రం [illegible]. పనిచేస్తున్న చిత్రాలు పెళ్లిచేసిచూడు, చంద్రహారం.

వాలి

ఆర్టుడైరెక్టరు. 1951 చిత్రాలు: అగ్నిపరీక్ష, [illegible], స్త్రీసాహసం.



జననం 1914. 1937 లో ఆంధ్రాటాకీస్ లో అడవి బాపి రాజుగారి క్రింద కళాసహాయానికి పూనుకున్నారు. దల్ పోలాద రంగంలో అభినయించారు. తరువాత అనేక చిత్రాలలో ఆర్ట్, సెట్స్, దుస్తుల డిజైనర్‌గా కళాసహాయం చేశారు. గొల్లభామ, పల్నాటియుద్ధం, పల్లెటూరిపిల్ల, భాగ్యలక్ష్మి చిత్రాలకు పని చేశారు.

ఇప్పుడు విజయావారి చిత్రాలలోనూ, రాజావారి టింగ్ రంగాలోనూ, అంజలివారి పరదేశిలోనూ, చేతనావారి దేవదుర్గలోనూ, బి. ఎ. సుబ్బారావుగారి చిత్రాలలోనూ పనిచేస్తున్నారు.

సి. హెచ్. ఇ. ప్రసాద్

అసిస్టెంటు డైరెక్టరు. 1951 చిత్రం : పర్వోర్.

1951 లోనే సినిమారంగంలో ప్రవేశించారు. ప్రస్తుతం విజయావారి రిక్షావాలా, ఎం. ఆర్. ఎం. వారి మురదలు పెళ్లి, కుటుంబవారి ఆదర్శం, అజంతావారి పరూరిభామ చిత్రాలకు అసిస్టెంటుడైరెక్టరుగా పనిచేస్తున్నారు.

సౌండ్ రికార్డిస్టులు

క్రిష్ణయ్యర్ బి. ఏ.

సౌండ్ ఇంజనీర్, వాహినీస్టూడియో.

జననం 1905. 1937 లో కార్తికేయా స్టూడియోలో సౌండ్ ఇంజనీర్‌గా సినిమారంగ ప్రవేశం చేశారు. తరువాత వాహినీ, న్యూటోన్, రేణుకా సంస్థలలో పనిచేసి 1949 లో వాహినీస్టూడియో ప్రారంభించినప్పటినుంచి అక్కడ తయారయే చిత్రాలన్నిటికీ పనిచేస్తున్నారు.

సర్వతనేని రంగారావు బి. ఇ. ఇ.

సౌండ్ ఇంజనీర్, శామినీ స్టూడియో.

జననం 1918. 1936 లో సినిమారంగంలో ప్రవేశించి కోయంబత్తూరు సెంట్రల్ స్టూడియోలో జర్మన్ ఇంజనీర్ దగ్గర సౌండ్ రికార్డింగులో శిక్షణ పొందారు. 1937 లో ఎం. పి. బి. బి. (ఇప్పుడు శామినీ) లో పి. వి. విశ్వనాథం (ప్రస్తుతం ప్రభుత్వ ఫిలింశాఖలో ఉన్న సౌండ్ ఇంజనీరు) వద్ద అసిస్టెంటుగా చేరారు. 1939 లో స్వతంత్రంగా పనిచేసి తిరిగి శామినీ ప్రారంభించగానే అందులో చేరి ఇప్పటికీ పనిచేస్తున్నారు.

వల్లభజోస్యుల శివరాం బి. ఎ., బి. ఎస్. సి.

సౌండ్ రికార్డిస్టు, వాహినీ స్టూడియో.

జననం 1917. సినిమాలలో ప్రవేశం 1941 లో వాహినీవారి యోగిలో సహాయకుడుగా తిరిగి 1946 లో మాయామచ్ఛీంద్రలోనూ, 1951 లో, దీక్షలోనూ సహాయకుడుగా పనిచేశారు. 1949 నుంచి వాహినీ స్టూడియోలో రికార్డిస్టుగా పనిచేశారు.

లాబ్ సూపర్నెంట్లు

ఎం. బి. కుండల్

లాబ్ సూపర్నెంట్, శోభనాచల స్టూడియో.

జననం 1908. 1928 లో సినిమారంగంలో ప్రవేశించారు. సెల్ పిక్చర్స్, నేషనల్ మూవీటోన్, న్యూటోన్ స్టూడియో, ఓడియన్ పిక్చర్స్, మోడర్న్ సినీ లాబొరేటరీలలో పనిచేసి ఇప్పుడు శోభనాచల స్టూడియోలో ఉన్నారు.

అనూరి విజయరాఘవాచారి రామస్వామి బి. ఎస్‌సి.

లాబొరేటరీ సూపర్నెంట్, జెమినీ స్టూడియో.

జననం 1913. 1934 లో సినిమాలలో ప్రవేశించి సెల్ పిక్చర్స్‌లో కామేరామాన్ రాముదాస్ గారికి అసిస్టెంటుగా చేరారు. తరువాత కార్తికేయా స్టూడియోస్‌లోనూ, జయాఫిలిమ్స్ (ప్రస్తుతం శోభనాచల) లోనూ, భారత్ మూవీటోన్‌లోనూ పనిచేసి 1942 నుండి జెమినీ స్టూడియోలో ఉంటున్నారు.



ఎడిటర్లు

నరిశెట్టి గోపాల్

ఎడిటర్, జెమినీస్టూడియో.

జననం 1900. 1928 లో కెజనాత్ మాగులీ సినిమాలో అప్రెంటిసుపని నేర్చుకుని, గుంటూరు రత్న సినిమాలో చీఫ్ ఆపరేటరుగా పనిచేసి తరువాత జనరల్ పిక్చర్స్ కార్పొరేషన్లో సైలెంటు చిత్రాలకు అసిస్టెంటు ఎడిటరుగా చేరారు. 12 సైలెంటు చిత్రాలకు అసిస్టెంటు ఎడిటరు. టాకీలు వచ్చాక శ్రీనివాస సినీటోన్‌లో ఎడిటరుగా పనిచేశారు. స్వతంత్రంగా చాలా చిత్రాలకు పనిచేసి జెమినీస్టూడియోలో చేరారు.

ఎం. వి. రాజన్

ఎడిటర్. 1951 చిత్రం దీక్ష.

జననం 1915. 1935 లో తొలిగా సినిమారంగంలో ప్రవేశించి శిరాజ్ గారి శేమస్ ఫిల్మ్ లాబొరేటరీ (బొంబాయి) లో 1937 దాకా ఎడిటింగ్, ప్రింటింగ్ నేర్చారు. 1938 లో స్వతం లక్ష్మి అసోసియేట్ ఎడిటరు. అనేక డాక్యుమెంటరీ (ప్రభుత్వ) చిత్రాలు ఎడిట్ చేశారు. ప్రస్తుతం మానవతి, జ్యోతి చిత్రాలు ఎడిట్ చేస్తున్నారు.

ఎడిటర్ సి. ఆర్. నారాయణ

రచయితలు

తాపీ ధర్మారావు నాయుడు

సినిమా రచయిత. 1951 చిత్రాలు: [illegible], అగ్నిపరీక్ష, దీక్ష, మంత్రదండం, తిలోత్తమ, మాయలమారి.

జననం 1887. తొలిచిత్రాలు: మాలపిల్ల, మోహినీ రుక్మాంగద, సారంగధర. ఇప్పటికి సుమారు 25 చిత్రాలకు పాటలూ, మాటలూ, కథలూ రాశారు.

ప్రస్తుతం తయారవుతున్న కొన్ని చిత్రాలకు రచన చేశారు: అప్రయోజకుడు, టింగ్ రంగా, సంసారం, మానవతి, కన్నతల్లి, కృష్ణవేణిగారి కొత్తచిత్రం.

సముద్రాల వేంకటరాఘవాచార్య

సినిమా రచయిత. 1951 చిత్రాలు: సౌదామిని, స్త్రీసాహసం, పెళ్ళికూతురు.

జననం 1902. సినిమాప్రవేశం 1936 లో కనకతార రచయితగా. సుమారు 30 చిత్రాలకు పాటలు, మాటలు రాశారు. 1938 నుండి 1946 దాకా వాహినీసంస్థ వెంటవున్నారు. 1950 లో

పించిన విశ్వదాంపత్యంలో శాంతిసౌఖ్యము. 'శ్రీసాహానుపద్య
కుణచేరాగు విశ్వదాతః [illegible], రచయితగా బాలనవ్య
వ్యక్తపు తీయగా గుద్యాయి [illegible] రాశారు.

దేవులపల్లి కృష్ణశాస్త్రి

సినిమా రచయిత. 1951 చిత్రం 'మల్లీశ్వరి'.

జననం 1897. ప్రథమచిత్రం మల్లీశ్వరి. దీనికి పాటలూ, మాటలూ రాశారు. ప్రస్తుతం అవర్ ఇండియావారి 'మైహోం'కూ జెమినీవారి 19వ చిత్రానికీ, శ. అండ్ శ. వారి కొత్త సాంఘిక చిత్రానికీ రచన చేస్తున్నారు.

పింగళి నాగేంద్రరావు

సినిమా రచయిత. 1951 చిత్రం పాతాళ భైరవి.

జననం 1901. 1943 లో భలే పెళ్లికి పాటలు మాటలు రాసి సినిమారంగం ప్రవేశించారు. తిరువాత 1947 లో తను వింధ్యరాణి నాటకాన్ని స్క్రిప్టుగా రాశారు. అనంతరం వాహినీవారి గుణసుందరికి స్క్రిప్టు రాశారు. తిరువాత విజయావారి పర్మనెంట్ ఆర్టిస్టుగా ఉండి ప్రస్తుతం చంద్రహారం చిత్రానికి కథా, పాటలూ, మాటలూ రాస్తున్నారు.

శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీ శ్రీ)

సినిమా రచయిత. 1951 చిత్రం నిర్దోషి.

జననం 1910. మొట్టమొదటగా 1949లో ఆహుతి చిత్రం తెలుగింపుతో సినిమారంగం ప్రవేశించారు. నిర్దోషి రచయితలలో ఒకరు.

ప్రస్తుతం సాధనవారి కొత్తచిత్రం, మరదలు పెళ్లి, దేశ దిమ్మరి, లలిత శ్రీవారి కొత్తచిత్రం, మనోహరా, పాలేరు, హైదర కేశాళ్ చిత్రాలకు పనిచేస్తున్నారు.

తోలేటి వెంకటరెడ్డి

సినిమా రచయిత. 1951 చిత్రాలు: నవ్వితే నవరత్నాలు, ఆడజన్మ, దీక్ష (కొన్ని పాటలుమాత్రం.)

జననం 1917. 1947 లో 'రాధిక'కు సహాయదర్శకుడుగా సినిమారంగంలో ప్రవేశించారు. 'మొదటిరాత్రి'కి అసిస్టెంటుగా పనిచేస్తూ కొన్ని పాటలు రాశారు. సినిమా రచయితగా 'జీవితం' చిత్రానికి తొలిసారి పాటలు, మాటలు వ్రాశారు. తరువాత 'అదృష్టదీపుడు' చిత్రానికి రచయిత.

ప్రస్తుతం పక్షిరాజా, మోడర్న్ థియేటర్స్, వి. వి. యం., జూపిటర్ సంస్థలకు రచయితగా పనిచేస్తున్నారు.

సదాశివబ్రహ్మం

సినిమా రచయిత. 1951 చిత్రాలు: మాయపిల్ల, నిర్దోషి (కొంతభాగం).

జననం 1905. సినిమాలలో ప్రవేశం 1939 లో రాజా శాండో గారి చూడామణితో. తరువాత తెనాలిరామకృష్ణ, సత్యమే జయం, గొల్లభామ, మంగళసూత్రం, రాధిక, సంసారం చిత్రాలకు రచయితగా పనిచేశారు. రాధిక డైరెక్టుచేశారు.

ప్రస్తుతం విజయలక్ష్మివారి 8 వ చిత్రం, ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్‌వారి మొదటి చిత్రం, కృష్ణాపిక్చర్స్‌వారి 'అమ్మలక్కలు', రాజ్యంవారి దాసి, గజానన పిక్చర్స్‌వారి మొదటి చిత్రంలో పనిచేస్తున్నారు.

కొండముది గోపాలరాయశర్మ

సినిమా రచయిత. 1951 చిత్రాలు: మానవతి, నిర్దోషి (పాటలు), అగ్నిపరీక్ష (పాటలు).

జననం 1920. సినిమారంగంలో ప్రవేశం 1947 లో పల్నాటియుద్ధంలో. తరువాత భట్టి విక్రమార్క, సంసారం, పరమానందయ్య శిష్యులు చిత్రాలకు రచయితగా పనిచేశారు.

ప్రస్తుతం భరణివారి ప్రేమ, స్వాతివారి పగ, జూపిటర్స్ వారి ముక్తిమార్గం, భాస్కర్ వారి కొత్తచిత్రం, రాగిణివారి కొత్తచిత్రాలలో పనిచేస్తున్నారు. ★

కోవల్లె వెంకటరమణారావు

సినిమా రచయిత. 1951 చిత్రం చంద్రవంక.

జననం 1902. చంద్రవంకతోనే సినిమారంగంలో ప్రవేశించారు. ప్రస్తుతం నాగూర్ గారి సందేహి పనిచేస్తున్నారు. చంద్రవంకలో చిన్నపాత్ర కూడా ధరించారు.

మెరిల్
వాలామంచి
బ్యాటరీ రేడియో!

బుష్
బ్రిటన్స్ బెస్టుకరెంటు &
బ్యాటరీ రేడియో!

సప్లై బ్యాటరీలు!
నారాయణ్ రేడియో స్టోర్సు
ప్రకాశంరోడ్డు, గవర్నరుపేట, బెజవాడ 2.

ఎవరెడి బ్యాటరీలు నమ్మకమైనవి ఎల్లప్పుడును దొరకును.

ఒక గంటలో యౌవ్వనము
కామస్తంభన
మదన మంజరి ఫార్మసీ
184, ...

ఆ బాలగోపాలానికి ఆనందాన్నిచ్చే
అనన్య కళాసృష్టి

నిర్మాతలు
తె. పార్థసారధిరావు

దర్శకత్వపర్యవేక్షణ
బి. ఏ. ఆర్
దర్శకత్వం (మొదటి అక్షరాలు అస్పష్టం)
జి. వి. రావు
సంగీతం
గాలిపెంచలయ్య
పాటలు
శ్రీ శ్రీ
కెమేరా
కొండ్రస్
ఆర్ట్
పి. వి. నారాయణ
స్టూడియో
స్టార్‌కంబైన్సు - రేవతి

జై
అరుణా
వీరబేతాళ

ఇంటగెలిచి

"పిల్లిని చంకన పెట్టుక వచ్చారంటారు. కాని ఇదేమిటండీ..."

"ఏమిటే?"

"ఏమిటే ఏమిటండీ! ఈ కోతి ఎక్కడ దాపురించిందండీ?"

"ధా...ధా... అలా అనకు... హను మాన్... హనుమాన్..."

"ఈ తంపి ఏమిటండీ?"

"చాలులే. మళ్ళీ నామాట లెక్క చేయకపోతే..."

"అదేమిటండీ... ఇప్పుడు నే నేమ న్నాను... ఈ [illegible] కొంపలో కి..."

"అదుగో అదే వచ్చా...మన పార్టీ చిహ్నం... మన పవిత్రచిహ్నం... హను మాన్... జైహనుమాన్"

"ఏమిటీ...నిన్నేగా దసరా పుర్రాళ్లా తిరుపాటిని తెచ్చిగాని, కోతులూ, కొండముచ్చులూ కూడా వస్త్రయోగాతం.. లేదన్నవాళ్ళను మా హనుమాన్‌కు ఇవ్వ మనండి... బెంగళూరి లేమనింగ్ కార్లో లేక పర్మనెంటు లేమన్ కార్లో."

తలు పెదరో తట్టారు.

అతను బల్ల తీశారు.

"ఏమేవ్! మా పెద్దమ్మ పెళ్ళాముదు వచ్చారు." అన్నాడు.

"అంతా మలాకా... అన్న య్యా" అంటూ పెంటులో నీళ్లు తీసుకువచ్చింది.

అన్నయ్య కాళ్లు కడుక్కొని, తెల్ల పోయాడు - మర్పులో కూర్చున్న హను మాన్ని చూసి.

"ఇదేమిటే అమ్మాయ్" అన్నా డు అన్నయ్య.

"ఏంచెప్పను... నాయనా...మా బావ గారు కిష్కింధాపుర..."

కాదన్న మాట. లే...అన్నయ్యా... నీ కిద్దంగా ఉన్నదా... ఇంకోమ్మ వలా బాగా ఉందా? జ్వరం ఇంకా వస్తూనే ఉందా" అని అడిగింది సీత.

"ఆ...ఏమిటో ... నాకే తనే వరిగా లేదు...అదిత కొంచెంకోజు లేస్తోంది... వస్తున్న రోజుల వచ్చుకుంటోంది."

"అదేమి టన్నయ్యా."

"ఏంచేస్తాం...ఇదుగో...వద్దు వద్దంటే నలుగురు స్నేహితులు ఇదొకటి పెంచ కంట గట్టారు. దీనితో ఊరి రాజకీయాల్లో ఊరూరూ తిరగటం...అస్తమానవాళ్ళకూ చూపటం...గొంతు బొంగురుపోకా పోతోంది..."

"అయితే...అమ్మ సంగతి..."

"పూజారి వైద్యుడు మందిస్తున్నా డంటే ...ఇదిగో ఈ పోటీలో గెలిచాక, అవినబు

సౌహార్ద సంధి

బాణం ప్రమ్మకుని తయారయ్యాడు. మళ్ళీ ఇవ్వాళ ఈ...కో...కాదు హనుమాన్..."

"ఏమోలే...ఆడవాళ్ళ కేం తెలుసు? రాజకీయాలు... ఈ హనుమాన్‌కి కాలిని బీయ్యం ఇయ్యి..."

"అలాగే మాటిట్లు కొనద్దూ మీరు..." అంటూ వంటగదిలో లోపల లకు పోయింది.

హనుమాన్ కర్చి పెట్టి కూర్చున్నాడు. చూస్తుపోయిన లక్ష్మణస్వామికి చేసిన మహోపకారంకంటె కూడా ఈ మానవ మాత్రునికి ఇంతెక్కువ సహాయం చెయ్య వలసిన సమయంవచ్చింది - హనుమాన్‌కు. ఆ నాడు, ఈనాడుకూడా రామరాజ్య స్థాపనకే హనుమాన్ వహించటం, కాదు. తోక కత్తిటం.

ఇంటావిడ వంటింట్లోంచి ఎంతసేపటికీ రాకపోవటంతో హనుమాన్ భక్తుడు లోపల లకు వెళ్లి, "బియ్యం...ఏదే?" అన్నాడు.

ఆమె ఏమీ మాట్లాడలేదు.

"నిన్నే నే!" అన్నాడు.

"పరేలే...ఏం బావగారూ! ఏమిటి మీరుకూడా నిలబడుతున్నారా?" అని వినయంగా అడిగాడు అంజనేయులు.

"మీరుకూడా అంటే?" అన్నాడు రాముం.

"ఆ...ఏంలేదు ...మా అక్క తర ంగా బ్రాహ్మణుని అనుకుంటున్నాను. నేను నిల బడుతున్నాను... హనుమంతునికోసం ఎంత ప్రయ త్నించినా దొరకలేదు... ఒక హనుమంతుని ఊరేగిస్తే, అందరికీ మనసురించి సులభంగా బోధపడుతుంది..."

"నువ్వు కూడా నిలబడుతున్నావన్న మాట..." అన్నాడు రాముం.

"స్లోగన్‌కూడా మంచిది దొరికింది... 'హనుమంతుకే మీ ఓటు' ఎలా ఉందండీ బావ గారూ!" అన్నాడు అంజనేయులు.

"నా స్లోగన్‌కూడా విను అంజనేయ స్వామికే మా ఓటు" అన్నాడు రాముం.

"అంటే మా అన్నయ్యకేగా" "చాలు గాని...రాజకీయరంగంలోనే భారతంలో కి ఒకసారి పట్నం తీసుకుపోయి, ఎవు వస్తుకు..."

2

భోజనం ఆరంభమైంది. అనుకుకోకుండా వడియాలు నాలుగు వడ్డించింది.

"ఇదిగో...అన్నయ్యా...బాణం అని, కోతి అని, కొమ్మచ్చులని ఈ దగాతరా లతో మీరాజ పతమతిమనటమూ, ఇంట్లో

నారసింహ లేహ్యము

బంగారు చేర్చబడినది. నా డీ మూ, నిశ్శక్తి, నిస్సత్తువ శుక్ల నష్టములను హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలి గించు వరప్రసాదము—

20 తు॥ షిష్ప రు. 8-4-0 పోస్టేజి 13 అ. టి. కె. ఎ. శ్రీరంపెని. "ఆయుర్వేదసమాజం" పెరిదేపి-నెల్లూరు జిల్లా.

కూర నార ఉందో లేదో కూడా పట్టించుకో పోవటమూ..."

"అదేమిటే ... సాయంకాలం కొట్టు వాడిని బంగాళదుంపలు పంపమన్నానే.."

"అలాగేలేండి...రేపు పొద్దుటికి వస్తాయ్...గంపెడు."

అంటూ లేయలు కోపం చాలా ఆకలితో ఉన్నాడు. ఐ స్త్రీలోకం ఇంత కేవలం వేదాంతప్రబోధంగా ఉంటుందని అతను ఊహించలేదు. ఇంట్లో ముట్టి ఎరగని పని యాలాకే ఎలాగో కరకర నములుతున్నాడు.

"అబ్బ...ఇవాళ మరీ నీకు కలిపించేమో ఆ గొల్లది మజ్జిగలో ... నీ" అన్నాడు రామం.

నిజానికి ఇంటావిడకు తగిన కోపం వుండింది. రెండు నెలలనుంచి ఆ గొల్లదానికి ఇవ్వవలసినది ఇవ్వక, దాన్ని ఇవ్వాళ అని, రేపని తిప్పి, ప్రాణం తీస్తుంటే, ఇంకా నాడెం ఏసీళ్ళో తెల్ల నీళ్లు పోస్తోంది...అది పాయ్యకపోతే!

ఇంతలో రామం మళ్లీ అంటున్నాడు.

"రేపటినుంచీ మజ్జిగదాని పిలిచి తీసుకు రమ్మను."

"చిత్రం!" అంది సీత.

ఒక్కసారిగా సైకిళ్ళ గంటలు గణగణ మని మోగినయ్. వాలుగు మోగుతూనా

రాజాబ్రాండ్ బంగారు కవరింగ్

ఆభరణములు

కలరు 10 ఏండ్లు గ్యారంటీ

Real Gold Sheet Covered RAJA

రొంగు. నాడం, కాసి సంప్రదాయములు 12 యించి. పేట 1-8 రు. 11/- పాదా నల్లపూసల చైను 18 యించి 1-8 రు. 6/- ఫ్లవర్ నల్లపూసల చైను 18" యించి 1-8 రు. 7/8/- ఆర్డరుతో 100 డిజైనులుగల క్యాటలాగు పంపబడును ప్యాకింగు పోస్టేజి రు. 1-0-0 అదనము.

రాజాగోల్డు కవరింగ్ కంపెనీ (రిజిష్టర్డు)

రాజావీధి, మచిలీపట్నం.

కోట్లో తిరుగాలి ఇంటాయన గబగబా వీధిలోకి వెళ్లాడు. సుమారు ఇరవయ్ సైకిళ్ళ దాకా ఉన్నయ్. ముఖాలకు కోతిబొమ్మలను పెట్టుకొని కుర్రాళ్లు నిలబడ్డారు. రామం "థేవ్...థేవ్...ఇదుగో.. గంటలు మటుకు మరం ఆగకుండా మోగాలి... తర్వాత రేపటినుంచీ ప్రతి సైకిల్కి టార్చి...ఒకటార్చి ఉండాలి" అన్నాడు.

వాళ్ళలో ఒకడు నీళ్ల నములుతూ "మరి...మరి" అన్నాడు.

అంతొకూడా స్పష్టా స్పష్టంగా ఏదో గొణిగాడు.

"ఏమిటి?" అన్నాడు రామం.

"మరి...ఆయన ఇంకో అర్ధరూపాయి ఇస్తామన్నారు..."

"అంటానికేంలే...వెళ్లండి..వెళ్లండి.." అన్నాడు రామం.

"కాగులేండి...కాదులేండి..." అని గొణిగారు కొందరు.

అప్పుడే కొందరి ముఖాలు భయంకర ఆకారాల ముఖాలైనయ్. ఆ అట్ట బొమ్మలను తీసేశారు. వెంటనే కోసులు కాచిన ఆ ముఖాల్లో పెద్ద పులులు గాండ్రిస్తున్నయ్.

రామం గంపెడాగులు ఉండగు చేసి, "ఇదుగో ఉండండి... ఉండండి" అన్నాడు.

వాళ్లు అప్పుడే గంటలు మోగించుకుంటూ ఫర్లాంగుదూరం వెళ్లారు.

దిగాలా ముఖంతో రామం చప్పక్కున కూర్చున్నాడు, కళ్ళలకు చిన్నపోయాడు. భార్య, బాలనుండి దిగ కబడి నవ్వుతున్నారు.

3

"ఇదుగో...నిన్నే" అన్నాడు రామం అప్యాయంగా,

"ఏమిటి?" అంది సీత.

"ఏమిటి అ...అదిగో...పొరుగావిడతో ఆ పోరు పెట్టుకుంటావేమిటి?"

"ఏం?"

"ఏముంటేం! తెల్లారి లేవగానే కలహమా?" అన్నాడు రామం, శాంతి స్వరంతో.

"నాలుగొక్కింది ఈ యింట్లో అడుగు పెట్టి..." అని ఇంకా ఏదో ఇంటావిడ అనబోతుండగా రామం అంటున్నాడు.

"సరే...ఇన్నాళ్లూ మీ ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే, భగ్గున మండుతోంది అనుకో, కాని ఇదిగో ఆ ఓట్ల పబ్బం దాకా కాస్త ఓర్చుకోండు...అవిడకు ఓటు...ఆవిడ విధవాద ఓటు...ఆయన కూడా ఆ విధ ఎంత చెప్తే అంత...కాస్త ఆవిడను ఈ నాలుగు రోజులూ మంచి చేసుకుంటే......" ఇంటావిడ కొంటెగానవ్వి, "వెళ్లి ఆ విడతోనే మాట్లాడిరండి...ఇవ్వాళ దాయన కూడా ఇంట్లో లేరు." అంది.

రామం ఉత్సాహం పొంది, "ఇది నీకో అయితే కాస్త ఆవిడను ఇటు పిలు..." అన్నాడు.

పక్కావిడ మూడోపిల్ల, ఎనిమిదేళ్లపిల్ల గ్లాసుతో కాఫీ పోసి తెచ్చి, "మా అమ్మ ఇవ్వమంది" అని కిక్కు కిక్కు మంటూ నవ్వుతుంది.

సీత గ్లాసు అందుకొని, "ఇదుగో చూశారా.. తీసుకో వెళ్లటమెలా తలకు కొప్పుగా నీసుక వెళ్లటమూనూ...తిరిగి ఇచ్చేటప్పుడు ఏమీ అంటుకు కూడా నిండకుండా పంపటం" అని చీదరించుకుంది.

"ఇదుగో...అదే...కాస్త తగ్గుతున్నావు ...ముందా గ్లాసు ఇచ్చిపంపు" అన్నాడు.

పిల్ల గ్లాసుతో మళ్ళీ కిసుక్కు తిరగకుండా పరుగెత్తింది.

కొక్కోకము

24 చిత్రపటములతో 180 పేజీలుగల పెద్ద పుస్తకము వెల రు. 1-8-0. పోస్టేజీ అ. 6. రు. 1-14-0 మనియార్డరు చేయవలెను. వి. పి. లేదు. జైహింద్ బుక్ డిపో, అరుణాచల మొదలివీధి, 26 సీటు మద్రాసు.

రు 1000 బహుమానం

లెప్పర్ క్యూర్

(రిజిష్టర్డు)

కుష్ఠు, బొల్లి, సుఖరోగాదులకు

గ్యారంటీ చికిత్స.

అన్ని భాషలలోను లేబిళ్లు ఉచితం.

లక్ష్మి అండ్ కో

(రిజిష్టర్డు)

H. O. వాల్తేరు, ఆర్. యస్.

బ్రాంచీలు:

2/135 బ్రాడ్వే మదరాసు.

గాంధినగర్, విజయవాడ.

కటక్, సికింద్రాబాదు,

రాజమండ్రి etc.

కాలం మళ్లీ అందుకున్నాడు.

"ఆ రొక్క రొక్క పాదితోనం [illegible] లో నే మళ్ళీ నోట పారేసుకుంటున్నావు.. నా వాలగు [illegible] రొక్క అగనే అంటే..."

"అలాగే...ఓటు...ఓటు అని రొక్క పాయలు, రోగాలు దక్క వాళ్ళకు నాశనం చేస్తే...నాగానే ఉంటుంది."

"సరేగానీ...ఇమరా [illegible] కొట్టుకుంటోంది. మద్యపానం దబ్బున తయార చ్చునురి..."

"ఇదిగో బొత్త చెప్పేగా...ఈ... ఓటు గాలరగోనం చేసు గజాదారిలా బయలుదేరను. నావల్లకాదు," అంది సీత.

"అది కాదే...ఒక్క పాతి మచ్చ ఇచ్చి [illegible] చూట్లాడు...రాణ... తర్వాత సంగతి [illegible]" అన్నాడు రాము.

బలహంతంమీద తయారైంది సీత.

పెట్టె యాతతీసి చూసింది...ఉహూ... చేతికి తెలిదు. మళ్ళీ చెయ్యి అంతా పెట్టి తడిమింది. ఉహూ...కుప్పంలోని గాలించింది... ఉహూ...లేదు... ఏం అంత నలుపా తిన ఇరుకు [illegible] [illegible]

చూపి...పెట్టె బోర్లేసింది.. ఉహూ...

ఒళ్ళంతా ముచ్చెమటలు పోసింది.

"ఏమిటే... అలా [illegible] పడతావు ... ఏమిటా తేలుటలు" అని రాము భూమిలో [illegible] రాము.

"నా మాట [illegible] నేమిటండీ... తలుపాలం తోకచుక్కుంటే...?" అంది సీత.

"ఏమిటా కంగారు..."

"కంగారా! రాముండీ...నాలుగు వరసల గొలుసు కనపడటంలేదే కంగారా! లేక..."

"అబ్బా...అలా చెప్పకేం...సీతే..."

"ఏం...దాని తీరా...అయ్యో...ఏది ...చెప్పండీ!"

"భద్రంగా ఉంది"

"ఏదండీ!"

"సుభద్రంగా ఉంది"

"ఏమిటా [illegible]... చెప్పరు మరి!"

"80 రెక్లనుంచి [illegible] బ్యాంకులో అప్పు, [illegible] లోంగని [illegible]..."

"ఏమిటండీ...ఆ [illegible]... బ్యాంకులో తాకట్టు పెట్టారెప్పుడు? నాకు చెప్పకుండా..."

"దానికేముంది? అట్లు రాస్తా అన గానే మన దబ్బు మనకు వచ్చేస్తుంది."

"ఏమిటో [illegible]... [illegible]..."

"కేవలం [illegible]... కట్టుదూ మరి..."

[illegible] నినాదాలు ప్రతి ధ్వనిస్తున్నాయి...

తలుపు తీయబోయింది సీత.

వద్దన్నాడు రాము..."అవన్నీ మనవి కావు...[illegible]...నాకు వస్తాయని మరి అడగాలా ఆయనకు చెప్పారు."

"కోటి [illegible] చూడా దక్కదు." చెవుల్లో గింగురు మంటున్నాయి ఆ మాటలు. కోపంగా [illegible] సీత భర్త కేసి చూసింది. ఆమె ముఖంలో నెత్తురు చుక్క లేదు.

"కావచ్చు" అంది... [illegible] ఓటు వేశాయ్యను." ★

గనోక్యూర్
అన్ని సెగలకు గంటలలో గుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.

స్వాతంత్ర్య దినోత్సవపు ఆఫరు

తెలుగులో ఆడదగు Crossword — రు. 46,200 — పోటీ నెం. 26

అన్ని సరియైన 21 బహుమతులకు పంచిపెట్టబడును

అన్ని బహుమతులు గ్యారంటీ చేయబడినవి:-

అంతా సరిగానున్న ప్రతి అన్సరుకు	రు.	2200 లు
మొదటి రెండు వరసలు సరిగానున్న ప్రతి అన్సరుకు	రు.	250 లు
మొదటి ఒకవరస సరిగానున్న ప్రతి అన్సరుకు	రు.	35 లు
ఏ ఒక వరసైనా సరిగానున్న ప్రతి అన్సరుకు	రు.	20 లు
మొదటి రెండు అంకెలు సరిగానున్న ప్రతి అన్సరుకు	రు.	5 లు

ఇచ్చట చూపిన చదరంలో 1 నుండి 17 వరకు అంకెలు వాడినిలువుగా గాని, అడ్డముగగాని, అయిమూలంగ గాని ఎటు కూడినను మొత్తం 38 వచ్చునట్లు చేయవలెను. ఒకసంఖ్య ఒకసారే వాడవలెను.

ఆఖరు పోస్టింగు తేది 18-1-52. ఫలితము 29-1-52

ప్రవేశరుసుము: ఒక ఎంట్రీ రు. 1/-;

4 ఎంట్రీలు రు.3/-లు, 8 ఎంట్రీల ప్రతిసెట్టు రు. 5/-లు రూల్సు: పై రేటుసంతున రుసుముతో సాదా కాగితం మీద ఎన్ని ఎంట్రీలైనను పంపవచ్చును. రుసుము మనీఆర్డరు ద్వారా గాని పోస్టల్ ఆర్డరు ద్వారాగాని, బ్యాంకుడ్రాఫ్టు ద్వారాగాని పంపవలెను. ఎంట్రీలు రిజిస్టరు కవరులో పంపితే మంచిది. ఢిల్లీలో ఒక సుప్రసిద్ధ బ్యాంకులో డిపాజిటు చేసిన సీల్డుసొల్యూషను నకు సమానంగావున్న సొల్యూషనే సరియైనదిగా యెంచబడును. సొల్యూషనులో ఇంగ్లీషు అంకెలు మాత్రమే వాడెండి. పై బహుమతి మొత్తము రు. 46,200/లు కూడు చేరిన అంతా సరైన సొల్యూషను సంఖ్యను బట్టి మారును. ఫలితములకుగాను ఎంట్రీతో స్వంత అడ్రసు వ్రాసి [illegible] అంటించిన కవరు పంపవలెను. అధ్యక్షులు తీర్పు ఖాయమైనదిగాను బాధ్యతబద్ధమైనదిగాను వుండును. మీ ఎంట్రీలు రుసుముతో మాకు అడ్రెసుకు పంపండి.

గతపోటీ ఫలితం
మొత్తం 34

10	3	16	5
6	15	4	9
7	14	1	12
11	2	13	8

Redfort Trading Co., (44) Regd. Post Box 1337, Katra Neel, DELHI.

కెమేరాలు

మాకు ఏరకం కెమేరాలు కావా లన్నా మావద్ద తక్కువధరలకు లభించును. మరియు కోడక్ ఫిలింలు, డెవలప్పింగ్, ప్రింటింగ్, ఎన్లార్జింగ్ పనిన పద్ధతిలో మద్రాసు కట్టుకు నిపుణతతో త్వరలో చేసి యిచ్చెదము.

పోస్టుద్వారాకూడా పంపవచ్చును.

మూర్తి అండ్ కో,

[illegible] : : విజయవాడ - 2

రెండు నాటికలు

(1. సూరిశాస్త్రి, 2. బసవయ్య, 3. కనకమ్మ.)

1 వ రంగం

బసవయ్య: శాస్త్రి గారూ! మా అమ్మాయికి నేనొక మంచి సంబంధం చూసి పెట్టాలి గురూ!

సూరిశాస్త్రి: నేనుదా మనసుకుంటూనే ఉన్నాను. పాపెర్ల వెంకటరత్నంగారి అబ్బాయి ఒకడు యీ వూళ్ళోనే పనిచేస్తున్నాడు. అది నా దృష్టిలో కనిపించే మంచి సంబంధాల్లో ఒకటి.

కనకమ్మ: పాపెర్ల వెంకటరత్నంగారా! మా బావ తోడల్లుడి అన్నగారికి కొంచెం ఆయన దూరపు బంధువు. మంచి కుటుంబం.

సూ: మామగారు తరచే ఒక్కరే కొడుకు కానండి, ఆయన భార్య మాత్రం మామంచి యిల్లాలు లెండి!

బ: అత్తగారు మంచిదైతే చాలదుటండి! పడికుంది మామగార్ల పెట్టు.

సూ: అంతేలెండి. మంచి అనుభవం మీద చెలవిచ్చారు.

క: ఏదో మంచిరోజు చూసి ఆ అబ్బాయిని కలుసుకోరాదండీ!

బ: అయితే ఆ అబ్బాయి అమ్మగారి యిక్కడే వున్నారా! అతని పెళ్ళివిషయం మనం ముందు ఎవరితో కదపాలి?

సూ: వాళ్ళఅమ్మగారు ప్రస్తుతం అతని పెత్తండ్రిగారింట్లో వున్నారుట. యీ వుంది. సంసారులకి యింతకన్నా కావలసిందేముందండి!

క: యీడూ జోడూ కూడా బాగుంటుంది.

సూ: బాగుండదుటండీ! పిల్లాడు మాత్రం దగాపోలమూట.

బ: కట్నం ఏ మాత్రంలో ఉంటుందంటారు?

క: సంబంధం స్థిరపడనీయండి. కట్నం ఎలాగైనా సర్దుకోవచ్చు.

సూ: ఇటువంటి సంబంధం పోగొట్టుకోకూడదండి. ఉత్కృష్టమైన కుటుంబం. దీనిగురించి ప్రత్యేకం నేనేమీ చెప్ప నక్కర్లేదు.

శ్రీ పోతుకూచి సాంబశివరావు

మనం యీ సంబంధం కోసం ప్రయత్నిస్తా మండి.

బ: అయితే అబ్బాయిగురించి వివరాలేమిటండి!

సూ: ఎమ్.ఏ. ప్యాసయినాడండి. పాతిక ఫ్లుంటాయి.

క: మన అమ్మాయికి పద్దెనిమిదేళ్ళేగా! చాలా అనుకూలంగానే ఉంటుంది.

బ: అయితే ఉద్యోగ మెక్కడ ఆ అబ్బాయికి! జీతం ఏమిస్తారేమిటి!

సూ: ఏదో కాలేజీలో లెక్చరర్ పనట! మూడువంద లిస్తారుట!

క: యింకేం. ఉద్యోగం చేస్తున్న పిల్లాడు దొరకడం చాలా అదృష్టమండి!

సూ: పిల్లాడు మాత్రం చాలా బుద్ధిమంతుడు; వినయవంతుడూ కూడ.

బ: మనకి ముఖ్యంగా కావలసిందే అది.

సూ: ఆస్తి యేమీ లేదనుకుంటా!

బ: ఆస్తి మనల్ని రక్షిస్తుందటండీ! పిల్లవాడు బుద్ధిమంతుడై చదువుకున్న వాడైతే చాలదూ!

సూ: తండ్రి యీ మధ్యనే పోయాడు! పాపం!

క: అయ్యయ్యో! వెంకటరత్నంగారు చచ్చిపోయారన్నమాట! నేను ఆయన్ని ఎప్పుడూ చూడలేదు కానండి! మహాయోగ్య మనిషి అని చెబుతారు.

మధ్య యీ కష్టం వచ్చాక ఏడాదినుంచి అక్కడే వుంటున్నారుట. పోనీ! మాచాయగా యీ విషయం ఆ అబ్బాయి తోటే కదిపి చూదాం! పెళ్ళికొడుకయితేనేం! అతనూ! వయసు వచ్చిన పెద్దమనిషేగా!

క: శాస్త్రి అన్నయ్యగారూ! తప్పు చాలా మంచిరోజండి. మీరు కొంచెం శ్రద్ధ చేసి తేచే వెంకటరత్నంగారి అబ్బాయిని చూపించాలి.

సూ: అల్లాగేనమ్మా...అన్నట్టు అతను మంచి కథలు కూడా వ్రాస్తాడుటండీ!

బ: యింకేం! మన అమ్మాయికి బాగా కాలక్షేపం అవుతుంది. కథలంటే తెగ చెవికోసుకుంటుందిలెండి మా అమ్మాయి.

సూ: పైగా నాటకాలు కూడా వేస్తాడుట!

క: మరీ బాగుంది! మా అమ్మాయికి కొంచెం సినీమాల ఖర్చు తగ్గుతుంది. నాటకాలు యింక యింటినే చూడవచ్చు. ఏమిటో, నాటకాలన్నా, సినీమాలన్నా మహా చెడ్డ పిచ్చి అండి మా పిల్లకి.

బ: అయితే మాపిల్ల నచ్చుతుందంటారా అబ్బాయికి!

సూ: మీ పిల్ల కేమండి! రత్నంలాగ. చదువుకున్న పిల్లాయను. అందానికి అందం

క: శుభస్య శీఘ్రం అన్నారు. తొందరగా తిప్పకుండా పిల్లవాణ్ణి చూసి, అమ్మాయిని చూపించే ఏర్పాటు చేయించండి.

సూ: తప్పకుండా నేను వెడతానండి బసవయ్యగారు.

బ: మంచిది.

బహుమతి రూ 500
(గవర్నమెంటు రిజిష్టర్డు)

తెల్ల వెంట్రుకలను పోగొట్టును

రంగులువమూసి మోసపోవద్దు. అది తాత్కాలికము. మా నువాసనగల "మహామోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారై 60 సం॥ వయస్సువరకు వెంట్రుకలను నల్లగావుంచును ఇదిగాక మెదడుకు చలవనిచ్చును. "ఉన్మాదము, తలనొప్పి" వగైరా జబ్బులరానీయదు. "జ్ఞాపకశక్తిని కంటి చూపును వృద్ధిచేయును కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రూ 2-8-0 3 సీసాలు రూ. 6-0-0 సగము నెరసివుంటే. ఒకసీసా రూ. 5-0-0 3 సీసాలు రూ 12/-పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రూ 7/- 3 సీసాలు రూ. 18/- ఇది పని చేయదని నిరూపించిన రూ. 500/-

INDRA LABORATORIES,
P. O. Raj Dhanwar (H. Bagh)

2వ రంగం

(పెళ్ళిచూపు లయినాక)

క: ఏమండీ! అబ్బాయిని చూశారు కదా! మీ అభిప్రాయం ఏమిటి?

బ: పిల్లాడికేం! నిక్షేపంలా మన్మథుడులా ఉన్నాడు.

క: ఆ అబ్బాయి కన్ను, ముక్కు తీరు ఏం చక్కగా ఉందంటారు! మన అమ్మాయికి సరైన వరుడు.

బ: వెంకటరత్నంగారిది చాలా మంచి కుటుంబంట! నేను వాకబుచేశాను.

క: అగ్నిహోత్రంలాంటి కుటుంబమండి! నాకు తెలుసుగా!

బ: ఎంత వినమ్రత! ఆ కుర్రాడు చాలా వినయంగా మాట్లాడాడు మనతో నే నవ్వుగా నే!

క: ఇటువంటి సంబంధం దొరకడం మన అదృష్టమండి. అమ్మాయికి కూడా నచ్చాడుట.

బ: ఇంకేం! ఇంక పిల్లవాడు ఒప్పుకోవటమే తరవాయి.

క: పిల్లవాడికి మన అమ్మాయి నచ్చినట్టే కనిపించాడండి! పిల్లవాడు 'ఊ' అంటే కట్నం ఎంతైనా ఖాయపరిచేదామండీ.

బ: తప్పకుండా! రానీ! శాస్త్రిగారు రాత్రికిగా యీ వేళ. ఏం కబురు తెస్తారో!

(సూరిశాస్త్రి ప్రవేశం)

బ: రండి శాస్త్రిగారూ! మీ కోసమే అనుకుంటున్నాం. నూరేళ్ళు ఆయుష్షు మీకు.

సూ: మావాళ్ళకి యిలాగే ఎంతోమంది దీవన లిచ్చారండి! కాని ఆయన 40వ ఏటే కనుమూసి వెళ్ళిపోయాడు.

బ: (నవ్వి)...అయితే యింతకీ పండిందా! కాదా!

సూ: ఏమిటోనండీ! నాకు యిటువంటి పనిచూస్తేంటే ప్రపంచం వచ్చి దగా అనిపిస్తోందండీ!

క: అదేమిటండీ! అసలు సంగతి చెప్పండి!

సూ: అదివిషయం మూర్తలక్షణం. నేను యింకా ఏమిటో అనుకున్నాను.

బ: పిల్లవాడుకాని ఏమన్నా మరుసుగా మాట్లాడలేదా!

సూ: పెద్ద దురుసుతనం కాదండి! యీ మాత్రం దానికి పిల్లని చూడటం ఎందుకూ అంట!

బ: కొంపదీసి! పిల్ల నచ్చలేదన్నాడాండి!

సూ: మరింకేమంటాడు! పైగా, కారణం ఏమిటి అని కూడా అడిగాను.

బ: ఊఁ.

సూ: నచ్చలేదంటాడే గాని, కారణం చెప్పడు!

క: చూశారా! పిల్లని చూసేటప్పుడు ఎంత గొంగనటన చేశాడో! యింత పటేంచ తలసిన అగత్యం ఏం వచ్చిందండీ! అతని వాలకం చూసి పిల్ల నచ్చిందనుకున్నాను నేను.

బ: నాటకాలు నేర్చినవానికి ఆమాత్రం చెయ్యడూ!

సూ: మా బాగా అన్నారు.

బ: యింతకీ నచ్చకపోవడానికి కారణం చెప్పాడాండి!

సూ: మొదట చెప్పలేదనుకోండి! కాని ఏదో కారణం చెప్పకపోతే ఏం బాగుంటుంది. ఏదో ఒకటి చెప్పి తీరాలి అని అడిగాను. చివరికి అన్నాడు, "పిల్లకి కొంచెం పిల్లికళ్ళు" అని. నాకు ఒళ్ళు మండిపోయిందండి!

క: మా అమ్మాయివి పిల్లికళ్ళా! అక్కడికి వాడి మొహం బాగున్నట్టు! దొడ్డ ముక్కు, ఎత్తుపళ్ళు, పిట్ట మొహం వేసుకుని!

బ: నేను మొదటే అనుకున్నాను. వాడి బంధన్నలా పొడుగ్గా ఉన్నాడు పిడుగు. మన అమ్మాయికి ఏం బాగుంటాడా అని.

సూ: యీ సంబంధం చెడిపోయినందుకు ఏం విచారపడనక్కర్లేదు. యింతకీ మూల గారు లేని కుటుంబం.

బ: అన్నట్టు వెంకటరత్నంగారి భార్య, మొగుడు పోయినా నెత్తిన బొట్టు ఉంచుకుంటట!

క: రామ! రామ! కలకాలం ఇట్లుంటా యనుకుంటా ఆవిడకు. యింకా యీ విలాస మెందుకంటా!...అయితే ఏడాదినుంచి పొరుగారి యింట్లోనే వుంటూందట అన్నమాట. కొడుకు యీ పూట్ల తిండికి యిబ్బందిపడుతున్నాడని నే నెరిగినవే లేకుండా!

బ: అటువంటి కుటుంబం కాబట్టే, యీ అబ్బాయి, పత్రికల్లో కవిత్వాలు, రాడియోలో నాటకాలు, పట్టుకు వేళ్ళాడుతున్నాడు.

సూ: అంతేలెండి! నేను ఏమిటో అనుకున్నాను గాని యిది పెద్ద చెప్పుకోదగ్గ సంబంధం కాదులెండి! యింకా నా చేతిలో ఒకట్రెండు సంబంధాలున్నాయి.

బ: ఆ కుర్రాడికి పాతికేళ్ళు. మన అమ్మాయికి పదిహేనేళ్ళుగా! పెళ్ళి కుదిరేటప్పుడు ఏడేళ్ళ తేడా వుండకూడదండి!

క: ఆ అబ్బాయికి ఇరవైఐదేళ్ళదాక పెళ్ళి కానందుకు ఏదో కారణం ఉండి వుంటుంది. కుటుంబంలో యింకా మనకు తెలియని ఏం లోపాలున్నాయో! మనం ప్రతిష్ఠాత్మ పిల్లనియ్యడానికి తయారయ్యాం కాని!

బ: వచ్చిన సంబంధాలన్నీ యిలా తిరక్కొడితే, పిల్ల నెవరిస్తారండీ యీ కుర్రాడికి. అందుకే పాతికేళ్ళు వచ్చినా పెళ్ళి కాకపోతమ్ము.

గానకళాబోధిని

[illegible] అపూర్వ సంగీత గ్రంథము [illegible]

By Mr & Mrs. N. C Parthasarathy

సంగీతమును ప్రారంభమునుండి రాగాలాపనము, కల్పనస్వరముల వరకు నేర్చుకొనువారికిని, లోయర్, హైయ్యర్ గ్రేడ్ పరీక్షలకు పోవు విద్యార్థులకు శాస్త్రము. ప్రాక్టికల్ గ్రాఫులతోను పటములతోను విపులముగా వ్రాయబడినది $8\frac{1}{2} \times 5\frac{1}{2}$ (డెమ్మి 1/8) సైజులో 750 పేజీలుగల పుస్తకము గ్లేజు కాగితములపై ముద్రింపబడిన పూర్తి క్యాలికో బైండు పుస్తకము వెల రు 10/-లు పోస్టేజి ప్రత్యేకము. అడ్వాన్సుతోపాటు ఆర్డరు పంపేది.

బాలసరస్వతి బుక్ డిపో, పి. బి. నెం. 3, కర్నూలు.

మరియు

వెంకటరాం అండ్ కో, పబ్లిషర్సు అండ్ బుక్ సెల్లర్సు,

అన్ని బ్రాంచీలలోను. హిగిన్ బాదమ్సు. అన్ని స్టాల్సులోను దొరకును

క: పైగా యింకా ఏం తెలుసుద్దు అన్నారూ! పాతికేళ్ళదాకా పెళ్ళి చేసుకోనివాళ్లని ఒకవిధంగా మంచివాళ్లని నమ్మడం కష్టం. బాబు!

సు: కనకమ్మగారి మాట నిజం కావచ్చు. రాత్రి 12 గంటలు ఒంటిగంటదాకా ఆ అబ్బాయి యింటికి రాడుట! వచ్చినా ఒక పట్టున నిద్రపోడుట కూడా!

బ: యింతకీ పిల్లాడికి కాని అక్కర లేదాయె. సంబంధం చెడినందుకు మరేం చింత పెట్టుకోనక్కర్లేదు.

క: యీ చదువులు, ఉద్యోగాలు ఎంత కాలం రక్షిస్తాయండి. ఎంత సంపాదించినా చాలదు యీ కాలంలో. నాలుగు రాళ్లు జమచేసుకున్న వాడే గొప్పవాడు. యీసారి మన అమ్మాయికి ఆస్తి వున్న సంబంధమే చెయ్యండి...అన్నట్టు అసలు వెంకటరత్నంగారు పెంపుడుకదా! చాలా ఆస్తి వుండాలే!

సు: ఆస్తి అంతా పేకాటల్లో తగల పెట్టాడుట!

బ: తండ్రికి పేకాట! కొడుక్కి పగలు రాత్రి రాతలు! నాటకాలు!! అవ్వ! బాగా చేవుంది మొత్తం ఆస్తి యీ కుటుంబానికి. యిటువంటి పాడుసంబంధం చెడినందుకు విచారం లేదు.

సు: ఇదేమి చాలా పెంకితనండీ! తను పట్టిన పట్టు తగ్గితేరాలంటాడుట!

క: నయం! యిటువంటి మొండిపిల్లవాడని తెలిస్తే, అసలు పిల్లని మొహం చూపేవాళ్ళమా! పెళ్ళి చేసుకుంటే గోతిలో దింపేవాళ్ళం

బ: పోనిస్తూ! అంతా మన మేలు కొరకే! యీ సంబంధం యిలా పాడుదని తెలిసే, దేముడు దీన్ని చెడగొట్టి వుంటాడు.

క: సంబంధం చెడిపోడానికి నాకొక అనుమానం వుంది సుమండీ! అమ్మాయిని చూడడానికి వచ్చేటప్పుడు, శాస్త్రిగారు, ఆ అబ్బాయి, అతని స్నేహితుడు ముగ్గురు వచ్చారు. ముగ్గురు కలిసి చేసిన ఏ పనైనా ముక్కలైపోతుందని మొదటినుంచి నేను భయపడుతూనే వున్నాను.

సు: నేను ఆ అబ్బాయికంటే ముందు వచ్చేశానండి. ఆ అబ్బాయి అతని స్నేహితుడు కలిసివచ్చేరు అమ్మాయిని చూడడానికి. అందుచేత ముగ్గురు వచ్చేరనే శంక అనవసరం.

బ: అది కాదే! నేను ఫలహారాలు తయారుచేయించి వద్దన్నాను. కాని మనవ్వే బలవంతపెట్టి అన్నీ చేశావు. మనవంశంలో పెళ్ళిసంబంధాలకి ఫలహారాలు పెట్టే ఆచారం లేదని అంటే విన్నావా! కను వచ్చే అరిష్టం పాపమంత వుందిగా!

క: కాని తెగతిన్నాడు సుమండీ ఫలహారాలన్నీ మింగిలాగ. అంత పిల్ల నచ్చని వాడ్ని, పిల్లనీ ఖాళీ చెయ్యమని ఎవరు చెప్పారండీ! పెట్టింది తినడమే గాకుండా, పైగా అడిగి వేయించుకొని తిన్నాడండీ!

బ: యిటువంటి తిండిపోతు పెళ్ళానికేం పెడతాడు! సంపాదించిందంతా, తనే తినేసి, పెళ్ళాన్ని పస్తులు పడుకోబెడతాడు.

సు: మీరు బాగా చెలవిచ్చారు. కాని నాకు కొంచెం చిన్నతనంగా ఉందండి. మీదగ్గర యీ సంబంధం కుదురుస్తానని తీసుకున్న మాట పదహారు రూపాయలు ఖర్చయిపోయాయి గాని, యీ సంబంధం మీకు కుదుర్చలేకపోయానే అని చింతగా వుందంటే నమ్మండి!

బ: డబ్బు కొట్టేశారంటండీ. మాట, మంచి, పని, ముఖ్యం. యీ పాడు సంబంధం తప్పినందుకు, మీకు 116 రూపాయలు బహుమానంగా యిచ్చేమనుకోండి.

క: యింతకన్నా మంచి సంబంధం లేదైనా చెప్పండి శాస్త్రి అన్నయ్యగారూ!

సు: అలాగేనమ్మా...వాకబుచేసి మళ్లీ చెప్తాగా! వెళ్లివస్తానండి బసవయ్యగారూ!

బ: మంచిది.

(నిష్క్రమణ)

* * *


(దారిలో)

సు: (స్వగతం). ఈ నూటపదహారు రూపాయిలలో పై పదహారు రూపాయలు, పిల్లని చూపించడానికి తీసుకువచ్చిన పక్కాల్లిద్దరికీ, వెంకటరత్నంగారి కుటుంబం మంచిదని యీజావు చెప్పినవాడికీ టిఫిను ఖర్చుల క్రింద పంచిపెట్టేస్తే, మనకి యింక నూరు రూపాయలు నికరంగా!! యీ రోజు మంచి బేరం కుదిరింది. ఏముందీ! నాల్గుసార్లు ఏ కుటుంబంలోకైనా వెళ్ళొస్తాం అంటే యిటువంటి కిటుకులు యిట్టే తెలుస్తాయి. పాపం వెంకటరత్నంగారికి ఆ దంపతులను కుంటూంటే విన్నప్పుడుగా!! అయ్యవారికి ముందే తెలుసు!! యింతకీ మనమాటికి పెట్టు దొరికింది! నాకు చేసినవాళ్ళు మరి ఏమీ చేయాల్యదూ!...అంతా దైవమహిమ!!! ★

సంక్రాంతి అభివందనములు

మఖ్‌బూల్
వాచ్ కంపెనీ,

P B No. 79
విజయవాడ.



రిజిష్టర్డు డీలర్సు :
వెస్టెండు, ఫేవరులూబా, ఆకో,
ఫోనెక్సు, మూవెడు, మెహోరినా
వాచీలకు.
రిపేరింగు గ్యారంటీ
ఒకసారి దయచేయ ప్రార్థన.

సంక్రాంతికి మా అభివందనములు

మావద్ద హిజ్. మా. వి (H M V) కొలంబియా (Columbia) గ్రామఫోనులు, హార్మోనియములు, బుల్ బుల్సు, గ్రామఫోను విడిభాగములు యెల్లప్పుడు సరసమైన ధరలకు దొరకును.
గ్రామఫోనులు గ్యారంటీగా రిపేరు చేయబడును.

మాధవ అండ్ కో,

పార్కురోడ్డు, పోస్టుబాక్సు నెంబరు 66, విజయవాడ.

సినిమా దిగ్విజయానికి

"గంగమ్మ తల్లికి తెంగల్వ పూదండ,
కాళిందికి తెల్ల కల్వదండా!
గోదావరి తల్లికి గొజ్జంగి పూదండ,
వరపోతకి పన్న జాజిదండా!"

భూపాలరాగం తీస్తూ నాయనమ్మ పియ్యపు పేట ముందు పెట్టుకు కూర్చుంది. పెద్ద తమ్ముడి పోట్లాటలతో, చిన్న చెల్లెలి ఉత్తుత్తి అలకలతో, పసివాడి రోదన ధ్వనులతో గందర గోళంగా, పెళ్ళియిల్లులా వుండే మా యిల్లు ఆ రోజు యెందుకో ప్రశాంతంగా వున్నది. ఏడ్చి యేడ్చి చిన్న వాడు అప్పుడే అమ్మ ప్రక్కలో పడుకుని నిదురపోయాడు. పెద్ద తమ్ముడు బడికి వెళ్లాడు. చిన్న చెల్లెలు పొరుగింటి కేటితో ఆడుకోటానికి కామాలు వెళ్లింది.

నిశ్శబ్దమయిన ప్రశాంతతకి వాటి పోతు న్నాను, యిన్ని రోజుల నుంచీ. చావిట్లో యీజీ చైరులో కూర్చుని పుస్తకం తెరిచాను.

"కృష్ణ వేణమ్మకి గేదంగి పూదండ,
కావేరికి చంద్రకాంతి దండా!"

నాయనమ్మ కంటిన్యూ చేస్తున్న ఆ పాటను. ఏ మాత్రం సంస్కారం కానీ, రాగ జ్ఞానం కానీ లేని నాయనమ్మ పాటలో, భావంలో, రాగంలో—ఎంత మాధుర్యం! సంగీత జ్ఞానం యే మాత్రమూ లేదు నాయనమ్మకి. ఏ స్థాయిలో యే విధంగా గొంతు పోనీయించాలో, యే రాగానికి యే తాళం సరిపోతుందో ఆమెకేమంత మైనా తెలీదు. ఆ జానపద గీతం రచించిన ఆ పల్లె హృదయానికి వ్యాకరణం అంటే యేమిటో తెలీదు. పోతే—గణ, యతి, ప్రాసల పేర్లు ఆ పల్లె కవి యే నాడూ విని వుండడు. ఏదో మహా తన్మయభూతిలో, యేదో భరించలేని పరమానందం కలిగిన సమయంలో—ఆ హృదయంలోనుంచీ, ఆ పాట సహజంగా వచ్చి వుంటుంది. అంతే! అయినా, ఆ పాటలో యెంత తియ్యదనం! కోకొట్టి నిద్ర పుచ్చుతున్నది.

జానపద గీతామాధుర్యం నుంచి పుస్తకంలో లీనమయినాను మెల్లి మెల్లి గా. అంతా స్వప్న జగత్తులో విహరిస్తున్నట్టే తోస్తున్నది.

వాస్తవ ప్రపంచంనుంచి యెంతో దూరం వెళ్లిపోయాను కవి, నేనూ. కొంత సేపు తెలిమబ్బుల్లో, చుక్కల తోటల్లో; కొంతసేపు కడలి పొంగుల్లో, యిసుక తిన్నెల్లో; కొంత సేపు వెలయేటి వంపుల్లో, అడవిపూల పరిమళాలలో తేలి పోయాను. కవి చిత్రించిన చిత్రలోకం లోకి చొచ్చుకుని పోయినాను. నీలిమబ్బు లకు స్వర్ణ రేఖలు అంచులు దిద్దుకుంటున్నవి. సంధ్యారుణ కిరణాలు మెల్లిగా ప్రాకుతు న్నవి ఆకాశంమీదకు. నాయనమ్మనూ, వంటయింటినీ పూర్తిగా మరిచిపోయి గగన వీధుల్లో తేలిపోతున్నాను. మహానంద సాగరాల అగాధపు లోతుల్లో తొంగి చూస్తున్నాను.

ఇదే శాశ్వత ప్రపంచమైతే! ఇంత అందాన్ని, పవిత్రతని, మానవులకు అంద

శ్రీమతి వేదవతీదేవి

రానిదిగా, అతిలోకంగా—సృష్టించాడెవరు భగవంతుడు! మన యెదుటనే యింత అద్భుతమయిన అందాలు రాసులు పోసుకుని ఇంద్ర చాపాల్లో, పశ్చిమాకాశపు సువర్ణ రేఖల్లో, కుప్పలై కూర్చుంటేగా—చూడలేమెందుకు! మలయ మారుతపు సౌరభాల్లో, గంగతరంగిణీ మృదుస్వరాల్లో—వెల్లువలై పోతున్న—రామణీయకాలను, వదిలిపెట్టి, నాలుగు గోడలమధ్య కృత్రిమ ప్రపంచాన్ని కల్పించుకుని,—యేమి సుఖం అనుభవిస్తున్నాం మనం! దైవం అన్నీ సృష్టించి కూడా, మనకు యింత సంకుచిత బుద్ధినిచ్చి, మాయ తెరల్లో దింపుతున్నాడెందుకు!

కోకిల మధురా రావాల లోకన్న, వని వాళ్ళ రోదనధ్వనుల్లో ఆనందమున్న దేమి! సహజమైన, వాస్తవమైన విశాల విశ్వంకన్నా, నాలుగోడలతో మూసుకు పోయిన చెరసాలలో అందమున్న దేమి! తక్వమయిన, పరిపూర్ణమయిన, మధుర ఫలాలలోకన్న, కనగపిండి వస్తువులలో రుచివున్న దేమి!

ఉదయం లేచినదగ్గరనుంచి, మగవాడైతే, బయట ప్రపంచంలోకి వెళ్లి, శ్రద్ధ సమానయూ తల పగలకొట్టుకు నేటంత పని చేసి చమటతో, అలసటతో—యింటికి చేరటం మామూలు దినచర్య. ఆడదయితే అంట్లుతో మొదగ్గరనుంచి సమస్తమయిన అష్టాచారికి చేసి, పిల్లల పోషణ చేసి చేసి, విసిగి వేసారిపోయి, సుఖమెరుగని జీవితానికి అలవాటయి పోతుంది. సృష్టిలో యెంత అందమున్నదో, యెంత చల్లదనమున్నదో కనీసం ఆలోచించటానికి కూడా తీరిక వుండదు వారికి. ఇంకా, దేవుడు మేలుచేస్తే, యిరుగింటి విషయాలూ, పొరుగింటి విషయాలూ—కథలుగా, కథానికలుగా, వర్ణించి చెప్పుకోటానికి కొంత కాలం భద్రం చేయగలరు. (నేను *Exception* అని చెప్పను. అగ్రహించకండి) కాస్తకవి అయితే, సామాన్య ప్రజానీకం మాడని, చూడటానికి ప్రయత్నించని సుందర ప్రపంచాన్ని సృష్టించి లోకానికి అంకితమిస్తాడు. చిత్రకారుడయితే కుంచెతో యెన్నో మధురభావాలు, యెన్నో రమణీయదృశ్యాలు చిత్రవిచిత్రంగా సృష్టించి ప్రపంచానికి సమర్పిస్తాడు. కాని మనకు అవన్నీ కనీకానం దాన్ని యిచ్చేదిగానే వుంటాయి. మరు నిముషంనుంచీ డబ్బూ, వ్యాపారమూ,

ఖరీదు రు 15/-లకు తగ్గింపబడినది



పోస్టేజి ప్యాకింగు రు 2/లు అదనం
కొత్త నాజూకు మాడల్ చాలకాలం వుండును.
పోడిమిగలది.
చౌక
"కార్ లైట్ గాస్ లైట్"
ప్రకాశవంతమైన వెలుతురునిచ్చును
ఈ తగ్గింపుధర 15 రోజులకు మాత్రమే
GLOBE WATCH CO.
(A. W.) P. Box 6843, Calcutta 7

పిల్లలూ, ఉద్యోగాలూ—మన లోకమే మనది!

స్వప్న జగత్తులో వున్న నాకు నిరాశ కలిగింది. ఒక కేక కోకిలారావం కాదు. నాయనమ్మ కేక.

"అట్లా దొంగ్వాడూ పుస్తకం పెట్టుకు కూర్చుంటే పని యెట్లా అవుతుందే! అయినా ఆడపిల్లలకు చదువేమా, పుస్తకాలా యేమిటమ్మా చోద్యం! మా నాడు యీ యేమీ యెరగం. తమ్ముడు యింటాకనగా ఇంటికి వచ్చి కూర్చుంటే వాడి అతిగతి చూడవా యేమి. వాడు చదువుకుంటున్నాడంటే వాడు మగబిడ్డాయెను. నీవు కూడా తగుదునమ్మా అని పుస్తకం పెట్టుకుని కూర్చుంటే యెట్లా వెళ్లుతుంది?"—దవడలు నొక్కుకున్నది నాయనమ్మ.

ఊహా ప్రపంచపు మత్తు యింకా వదలనే లేదు. నాయనమ్మ మాటలు బాగా అర్థం చేసుకోవటానికి ప్రయత్నిస్తూ అర్థనిమీలిత నేత్ర నయ్యాను.

"ఆ! అయ్యో...అయ్యో! ఆకల్పమిటమ్మా! మాయకుండా, తెరవకుండా అదేమి చూపే! ఎన్నడూ లేనిది యివాళ యిదేమి చోద్యమమ్మా! ఏమయినా పైత్యం చేసిందో యేమి కాదుకదా! పలక నన్నా పలకదాయె యేం చేతునమ్మా!"—నాయనమ్మ అరుస్తున్నది.

కని తీసుకుపోయిన యీ దివ్యలోకాల్లోనే విహరిస్తున్న నాకు యీ కాలికేకలు ములుకులవలె గ్రుచ్చుకున్నవి. నాయనమ్మ వాక్ప్రవాహానికి అడ్డుకట్టవేయాలని చేతులు అడ్డంగా త్రిప్పుతూ,

"దిగిరాను, దిగిరాను, దివినుండి భువికి"—సన్నగా, మధురంగా రాగంతీశాను.

నాయనమ్మ చేతిలో చేటజారి పోయింది. కనుగ్రుడ్లు నిశ్చలంగా వుండి పోయాయి. అమాంతం యెంత తమాషాగా వున్నదో చెప్పలేను. గుండెలు బాదుకుంటూ,

"అయ్యో నాయనో! పిల్లకి యేదో పట్టుకుందిరా! దయ్యమో పిశాచమో యేమేం చేసుకుందే తల్లీ! ఆమాట లేమిటి? ఆ పాటేమిటి? పెంచుతున్నా వాటికి అర్థం తెలవక పోయె! అసలు పిల్ల కళ్లు అట్లా తేలవేస్తున్నదేం?"

అన్నానికి వచ్చిన తమ్ముడూ, ఉలికి పడి లేచివచ్చిన అమ్మా, పొరుగింటి రామాయమ్మా అంతా—చేరారు నాచుట్టూ. ఈ గందరగోళానికి నాయందలి భావ ప్రపంచం దూరంగా తొలగిపోయింది. మయూర నృత్యాలూ, మబ్బు తెరలూ, మలయ మారుతాలూ—నన్ను అడక్కుండానే శలవు పుచ్చుకున్నవి.

"ఏమిటే యీ గోల?"—అన్నాను తెప్పరిల్లి.

"ఇంతకు ముందు నీవన్న మాట యేమిటే? ఏమిటో 'దిగిరాను' అంటా వేమిటి? ఎక్కడనుంచి దిగిరావు? ఏమిటి కథ?" అన్నది నాయనమ్మ గుక్క త్రిప్పుకో కుండా.

అప్పటికి కాని అర్థంకాలేదు సంగతి.

"అదా, నాయనమ్మా! దివినుండి భువికి దిగిరా నన్నాను. పుస్తకం చదువుతూ వుంటే స్వర్గంలో వున్నట్లుగా వుండంటే నమ్ముతావు? ఆ స్వర్గంలోనుంచి మళ్ళీ మన మామూలు ప్రపంచంలోకి దిగిరావా లంటే యెంతో కష్టంగా వుండి అట్లా అన్నాను నాయనమ్మా!"

"ఏడ్చినట్లే వుంది తెలివి! ఎంతపని చేశావూ! చదివి చదివి పైత్యం ప్రకోపించింది కామాలు! అందుకే ఆడవాళ్ళకు చదువు వద్దన్నది వెనకటి వాళ్లు. ఎక్కడికో వెళ్లిందట! అక్కడినుంచి దిగిరాదట! ఇక్కడ ప్రాణి వుండగానే ఎక్కడికో పోవట మేమిటి? సరే కాని, వేషం కట్టి పెట్టి, లేచి తమ్ముడికి అన్నం పెట్టు. పొయ్యిమీద పాలు వున్నాయి. తోడంటు వేసిరా, బియ్యం ఏరుదూగాని."—నాయనమ్మ చేట ముందుకు లాక్కొని ఉస్సూరంటూ చతికిలబడ్డది.

తమ్ముడూ, అన్నమూ, పొయ్యి, తోడంటూ—ప్రపంచంలోకి అమాంతంగా ఒక్కసారి వచ్చేశాను. నీలాకాశపు అందాలను వదలిపెట్టి, సుధాచంద్ర చంద్రికాజ్యోత్స్నలను అడుగకుండానే శలవుపెట్టి—దివినుండి భువికి జారిపడ్డాను!

★

ప్రపంచ ప్రఖ్యాత మద్రాసు నశ్యం

★ నాణ్యతయే దాని ఘనత ★

★ ఒకసారి కొంటే తిరిగి వదలిపెట్టరు ★

నశ్యములలో ఉత్తమమైనది పట్నం నశ్యమే. కాని అత్యుత్తమమైనది, అందరూ కోరునది, కారం, నాణ్యత, సువాసన గలది. అప్పాదురై నశ్యమే.

ఆ. అప్పాదురై ముదలియార్ & సన్స్

85, ఆచారప్పన్ వీధి, పోస్టుబాక్సు నెం. 189, మద్రాసు-1.

నమ్మకమైన నంజనగూడు

కుటుంబ ఔషధములు

కాసమస్ · జింజిప్ · కర్మన్ · జ్వరేగ్ · బాలకస్ · కాలరెక్సు

తదితర మందులకై వ్రాయండి.

నంజనగూడు-పళ్లపొడి

హోల్‌సేలు ఏజంట్లు: యూనైటెడ్ కెమికల్ సర్వీస్, 84 బందరు వీధి, మద్రాస్, విజయవాడ బ్రాంచి: సూర్యారావుపేట.

నేనెరిగున్న మనిషి

ఇంతకాలం ఇంతమంచివాడని ఇన్ని విధాలుగా చెప్పిన మనిషితో పరిచయం చేసుకోలేకపోవటం బాధాకరమైన విషయమనిపించింది. కలిసికట్టుతనానికి అతన్ని చెప్పుకోదగ్గది చెప్పాలని అతన్ని గురించి అన్నారు చాలామంది. అందులోనూ ఇంటి దగ్గరే పెట్టుకొని కలుసుకోకపోవటం చాలా అన్యాయం అని మరీ మరీ అన్నారు.

"అసలు నీ లోకమంతా వాళ్లతోనే ఉంది. నువ్వు మనుషులతో మాట్లాడవ్. అందర్నీ ఆనందంగానూ చూస్తావేం? అందుకే నీకు ఎవర్నన్నా అవసరమైనప్పుడు పరిచయం లోకజ్ఞానంగా కనబడుతున్నా" అని తేల్చారు సూర్యారావుగారు.

నిజం చెప్తున్నాను. వామనాచారిని మొదట చూసినప్పుడు నాకు మొదట కలిగిన భావం ఇది. ఏమిటో నేను అతన్ని గమనించి పలకరించటానికి కష్టంలా కనిపించాడు.

"నీతో మాట్లాడుదామని చాలాసార్లు అనుకున్నాను కాని ఏమిటో నా కంఠం తెరచుకోలేకపోయాను" అన్నాడు.

అందులోనూ కాలేజీలో చేరక తెలిసింది, అతను నాకు సహాధ్యాయి కాబోతున్నాడని. దాంతో అతన్ని గురించి బాగా తెలుసుకుందుకు అవకాశం చిక్కింది.

రెండోసారి అతనితో మాట్లాడినప్పుడు నన్ను "మీరు" అనటం పోయింది. "నువ్వు" అనటం సాగించాడు. ఆ వేళ ఆశ్చర్యంగా అడిగాడు:

"నీకు మన క్లాసులో ఆడపిల్లల పేర్లు తెలుసునా?"

"తెలియదు" అంతలో [illegible]. అతనా కొంగొత్తేది! అతను చాలా కలిసికట్టు మనిషి. "ఇన్నాళ్ళు ఈ ఫ్రెండ్స్ వున్నావ్. నీకు తెలియదంటే నేను నమ్ముతానా! ఊరికే అడుగుతున్నాను—ఏమిటీ వాళ్ళ పేర్లు?" అన్నాడు మళ్ళీ. ఈ సంభాషణకి అంతు వుండదని నాకు తెల్సు. కొన్నిరకాల సంభాషణల్లో పడితే మాధుర్యం కలుగుతున్నా అర్థం కాకుండా పోతుంది.

ఆనాటినుంచి వామనాచారిని కొత్త జాగ్రత్తగానే చూడటం సాగించాను. అతని కళ్లు ఎప్పుడూ అలా అలా ఆడపిల్లల బెంచీలమీద తెంపుతెంపుగ తేలి పోతుంటాయి. అతని ఆశ్చర్యంలో కొంటెతనం కనబడుతున్నాడు.

కాని నా పరిస్థితి ప్రమాదంగా తయారయింది. ఇల్లు దగ్గర. ఏ కోట్స్ ప్రస్తావని వచ్చినప్పుడో ఆశ్చర్యంగా సంభాషణ మానేది. కోరు వారటంలా నేను చేసే ప్రయత్నాలన్నీ వ్యర్థమయాయి. మళ్ళీ కోరని మాటలోకి తెచ్చేటప్పటికి గంటలు గడిచేవి.

క్రమంగా వామనాచారినిగురించి ఇంకొ వింతమార్పులు వినిపించాయి. కాలేజి విడిచిపెట్టాక అడవాళ్ళ గది ముట్టూరా తెప్పపెట్టి వాలుకుపాట్లు తిరుగుతాడట. వాళ్లల్లో వాళ్లు ఏదేనా నవ్వుకొంటుంటే, తనూ కొత్త కొడావా అన్నట్టు చిన్న చిరునవ్వుముఖం పెడతాడట.... ఇంకా... ఇంకా...

నాకు వామనాచారి వ్యక్తిత్వం బోధపడింది అతని స్వరంలో. వాలుగ కో[illegible]

మా నవ్వు

ల్పించి కొత్తన్న స్వరాన్ని కొత్తరకపు ధ్వనులతో ఉపయోగింపకట్టాలని చెప్పటప్పటికి, స్వరం కలుగ్గచూచి—గభుక్కున అడిగాడు ఏదో మరిచిపోయిన విషయం గుర్తొచ్చినట్లు—"ఈ వేళ అమ్మాయిలు ఏ రంగు చీరలు కట్టుకు వచ్చారు?"

సరిగా చూడలేదన్నాను. ఫలానా వ్యక్తి వచ్చిందా అన్నాడు. వచ్చింది అన్నాను. ఇంతలో కొత్త కుసకొన్నంత కష్టం నాకనని. నా ప్రయోగాలన్నీ అతని స్వరం పాలయ్యాయి.

"ఏ చీర కట్టుకుంది?" అన్నాడు.

* * *

వామనాచారి ఇంతమందికి ఎందుకింత ఆప్తుడయ్యాడో, కలిసికట్టుతనానికి అవతారమూర్తి ఎలా అయ్యాడో బోధపడింది.

ఇంట్లో ఎప్పుడూ ప్రత్యేకం తెరిచినట్టు కనిపించేవాడు కాడు. గదిలో కుర్చీమీద కూర్చుని కాళ్లు టేబిల్ కప్పగించి అలా ఇంటి టాప్‌కేసి చూస్తుండేవాడు. అతని మెదడులో జరిగిపోతున్న సంభాషణలు, ఊహాచిత్రాలు అన్నింటికీ కథానాయకు రాలు! కాలేజీ అమ్మాయిలు. స్నేహం అనే అన్న వ్యక్తిత్వం లేదు. అతని కంటా ఒక్కటే—కాలేజీ ఆడమనిషి—అంతా అతని మనోచిత్రాల కర్మం. అతనికి ఇతరు లెవ్వరైనా వ్యంగ్యంగా మాట్లాడుతున్నా తెలియనని తోచదు. నవ్వుతున్నా రేమో నన్న చింత లేదు. అతనికి, మిగతా ప్రపంచానికి ప్రసక్తి కాలేజీ అమ్మాయిలు.

నన్ను మాత్రం అతను విడవలేదు. నేనెందుకింత విముఖత చూపిస్తున్నానో అతనికి ఆలోచించేపాటి సావకాశం కూడా తోచలేదు.

సూర్యారావుగారితో ఈ విషయం ఓసారి తీవ్రంగా మాట్లాడాను. "నువ్వు చెప్పిన మనిషి చాలా కలిసికట్టుమనిషి... ఇదేమన్యాయం, ఈ కట్లు తెంచుకుందామంటే వినవే?"

సూర్యారావుగారు మరీ గమ్మత్తు విషయాలు చెప్పారు. సినిమాకు అందరికీ వారి పరశోధ అయితే, అతని సైకిలు అమ్మాయిల పోస్టులమీదుగా మాత్రమే వెళ్తుందట. కాలేజీలో సగలంతా పడిన క్రమానికి, అమ్మాయిల పోస్టలు ముందు ఇంకఘంట మాత్రమే మానకొన్నంత ఇవ్వగలదట. అలా విలువైన కాలాన్నంతా చీకటిపడే దాకా వలిచేదాకా.

చివరకి వామనాచారితో చెప్పాను:

32 సంవత్సరముల అనుభవముగల
రెడ్డి అండ్ కో. వారి
కుష్టు, బొల్లి, సుఖ రోగముల
చికిత్సలకు నేడే సంప్రతించుడి
హెడ్ ఆఫీసు రెడ్డి అండ్ కో.
గోపాలపురం.

"ఏమిటండీ అసలు మీలో బాధ? ఎందు కస్తమానం ఆడపిల్లల గురించే మాట్లాడు తారు? మీరు నన్ను తప్పుగా అర్థం చేసు కోవద్దు. మేమూ మాట్లాడుతాం వాళ్ళని గురించి. కాని ఇరవై నాలుగు గంట లూనా? ఎవర్నైనా ప్రేమిస్తున్నారా?"

రామాచారి కంగారుపడ్డాడు. "నువ్వు పొరపాటుపడ్డావు" అన్నాడు. "నేను నీతో కనక ఈ విషయాలన్నీ మాట్లాడుతు న్నాను కాని ఇంకెవరితోనూ ఈ విష యాలు మాట్లాడను. అదేనా నువ్వు నాకు అర్థంచేసుకొనేది. నువ్వే చెప్పు. నే నెప్పుడేనా క్లాసులో అల్లరి చెయ్యటం చూశావా? నా కలాంటి దురుద్దేశా లున్నా యా? నాకు కేవలం మన కాలేజీ అమ్మాయిలంటే గౌరవం. అంతా నాకు అక్క చెల్లెళ్లు. హృదయం పవిత్రంగా వుండాలి కాని... స్త్రీగురించి మాట్లాడితే నేం...... పురుషుణ్ణి గురించయితే నేం? ఇంతకీ ఈ కాలే జీ ఆడపిల్ల లెంతమందో తెలుసా..."

రామాచారి తలకి పట్టిన పిచ్చిలో అగ్ని పర్వతంమీద నిలబడ్డానని నాకు పూర్తిగా సాక్షాత్కారం కలిగింది. ఇంక అతన్ని మార్చటం ప్రయత్నతరం కాదని నాకు బాగా తెలిసింది.

* * *

ఒకసారి ఏదో ఉత్సవం విషయంలో మరో విద్యార్థితో కలిసి ఆడపిల్లల హాస్టలుకి వెళ్లాల్సివచ్చింది. నా కసలు ఎప్పట్నుంచో ఆతురతగా వుంది— మీ కేలా మాట్లాడుతారు? గౌరవంగా మాట్లా డుతారా? వీళ్ళ ఆలోచనలస్థాయి ఏమిటి? వచ్చిన అవకాశం పాడుచేసుకోవటం మంచిదిగా తోచలేదు.

కుర్చీల్లో కూర్చున్నాం. మావాడు వినయ వినమ్రం తో ముఖం దించుకున్నాడు. నాకూ లోపల భయంగానే వుంది. ఏమైనా మాట్లాడే బాధ్యత అంతా వాడిమీదే వదిలేశా కనక కాస్త ధైర్యంగానే కూర్చున్నాను.

"ఏమండీ" అని మా వాడు కాస్త చిరునవ్వుగా అనటంతో ప్రారంభమయింది సంభాషణ. టైము నాలుగున్నర.

సమాధానం, "ఏమండీ," అంటే వచ్చేరా అని అర్థం.

రెండో ఘట్టం. "ఎలా చదువు తున్నారు?"

"ఏదో ఓ మాస్తరుగా. మీరు?"

"ఏమిటోనండీ. ఏమీ అర్థం కావటం లేదండీ. క్లాసుకి రావటానికీ, ఇంటిదగ్గర నిద్రోడానికీ సరిపోతోందండీ టైము అంతా?"

సంభాషణలు తర్వాయి టైముతో పాటూ కాలేజీ మేష్టర్ల గురించీ, సినిమాల గురించీ... అన్నింటి గురించీ. మహాఆశ్చర్యం ఏమిటంటే, నాతో ప్రతి విషయాన్నీ గంటలు గంటలు వ్యతిరేకించి మాట్లాడే మా వాడు వాళ్లు చెప్పిందల్లా ప్రతిదీ రెట్టించి "ఔను" చెయ్యటం.

"నర్గీస్ బాగా నటిస్తుంది" అని వాళ్లంటే,

"ఔను చాలా బాగా నటిస్తుంది..." మా వాడు.

"సురయ్యా అంతకన్న బాగా నటి స్తుంది."

"ఔనౌను...నిజంగానే...అంతకన్న చాలా బాగా నటిస్తుంది."

"పస్తున్న సినిమాల్లో సంగీతం బాగు టోంది."

"ఔను. అన్ని సినిమాల్లో సంగీతం బాగా అద్భుతంగా వుంటోంది."

"కాని అన్నీ ఒకే కథ."

"కేవలం కాత్తేసుకోండి."

మనిషి పట్టుకు ఎలాపడితే అలా వది లించే శక్తి వాళ్లలో వుందేమో మన కనపడ దంగాని, స్త్రీత్వం, ఆత్మగౌరవం, అభి మానం గురించి గంటల కొద్దీ లెక్చర్లు కొట్టే మా వాడు వాటి వేదాంతాన్నంతా వదిలి వాళ్లన్నదానల్లా అలా సంతో షంతో ఎగిరి కేరింతాలు కొడుతూ బల పరిచే ఈ దౌర్బల్యం, అంత భక్తిం బట్టింకా నాకు అర్థం కాలేదు. టైము ఆరు న్నర.

కొంతసేపు వాకిట పిచ్చి తిట్లపాలం అయింది. ఇంతకీ నేను పెట్టుకున్న ఆశ లేవి పూర్తి కాలేదు. ఏ విషయమైనా సీరి యస్ గా మాట్లాడుతారేమో నన్న ఆశ పోయింది. ఏదో ఒచ్చపాటి, నవ్వులూ, గోంగూరా. పిల్ల జీవితంలో దేన్ని సీరియస్ గా తీసుకొంటారో అర్థం కాలేదు నాకు. ఈ తిట్ల పాలంలోనే వచ్చాడు మా రామా చారి.

ఇందాకటి నుంచీ అతన్ని కనిపెడు తూనే వున్నాను. సీటు అవతల ఇటూ అటూ తిరుగుతున్నాడు. కాస్తదిగా ప్రై చూస్తున్నాడు. మనస్సు మనస్సు-ఎవరు లోపల మాట్లాడుకున్నా అదృష్టవంతులని. వాడి గుండెలు బాదేయి. ఇంటికెళ్ళి ఈ నాటి నాటకం అంతా అతనికి చెప్పాలిరా దేవుడా అని. లేకపోతే నాకింక నిద్ర పోవాలా యోగం వుండదు.

ఇంతలో ఒకామె అన్నది..."ఆ రామాచారి వున్నాడేం...మా ప్రాణం తీసేస్తున్నాడు. ఒక్కడు పోరే వినకపడ తాడు. అలా చూడండి. చీకటి పడేదాకా అలా తిరుగుతూనే వుంటాడు. ఏమిటో అతని వుద్దేశం?"

భారతప్రశస్తి

Lodhra

UTERINE TONIC

స్త్రీల ఆరోగ్య భాగ్యానికి

లోధ్ర

కేసరికుటీరం లిమిటెడ్, మద్రాస

కుష్ఠు ★ బొల్లి

వగైరా చర్మవ్యాధులు, తెగ, దవాయి వాడకం, గ్యారంటీ చికిత్స, కొంటె లాగు ఉచితం. జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "ఖాన్కర్ాశ్రమము" గోపాల పురం, తూ. గోదావరి.

"ఏమోగానీ మరి అతని పుస్తకం...పోలీసు వాళ్ళ కేమిటండీ..." మా వాడు.

"మొన్న కాలేజీనుంచి వస్తూ పుస్తకాలు పోగొట్టాను" ఫకాలుమంది మరొకామె.

ఇంకో ఆమె అన్నది: "గొప్ప దూతలా వాడూ పశువులాగ ఎలా చూస్తాడో..."

"ఇతనింటి పక్క చేతనిల్లు" అన్నాడు మా వాడు నన్ను చూపిస్తూ.

"బాగా చివాట్లు పెట్టారా!" అంటూ ఆమె తన బాధ్యత నాకు తప్పగించేస్తూ. మరో చిత్రం కనిపెట్టాను. మా వాడు నేను వాళ్ళతో మాట్లాడే అవకాశాన్ని సంపాదించేస్తానేమోనని భయపడుతున్నట్లు, వాళ్ళనోటమ్మట మాట జారిపడకుండానే సమాధాన మిచ్చేస్తున్నాడు. టైము ఏడున్నర.

నాకు ఆకలి దహించుకు పోతోంది. ఈ కేపన్ పెంకులు తింటూ ఇలా గంటలు గంటలు...నాకు మతి పోతోంది...మా వాడు అన్నాడు.

"ఇంక పొద్దు పోయింది. వెళ్లొస్తాం.." నాపై ప్రాణాలు పైకి పోయినాయి. అసలు వచ్చిన పని కాలేదు. నా చేతులో దండా పుస్తకాలు తీశాను. దీని కేమి చేశానని.

"మీరంతా తప్పకుండా విరాళాలివ్వాలి. పూర్తిసహకారం కోరుతున్నాం." అంటూ రెండు పుస్తకాలు వాళ్ళకిచ్చాడు. దీనికి-ఇంతకీ వచ్చిన పనికి పట్టింది నాలుగు నిమిషాలు.

మా వాడు వస్తూ వస్తూ అన్నాడు... "మళ్లీ ఎప్పుడైనా వస్తాము లెండి."

వాళ్లు రమ్మనందే! అతని వదనకాంతి ఛాయలు దేరాను. టైము ఎనిమిది.

నా ప్రశ్న మాత్రం ప్రశ్నగానే వుండి పోయింది.

దారిలో మా వాడితో సంభాషణ మొదలు పెట్టా. "మనం వెళ్లినపనేమిటి! ఈ నాగుపంతా ఏమిటీ నువ్వు! నాతో సినిమాలగురించి హిందీవన్నీ వట్టి చెత్త అన్నవాడివి, సురయ్య, నర్గీస్‌ల శాధాలన్నింటికీ ఈ గొట్టడమేమి"టన్నాను.

"ఒరేయ్" అన్నాడు. "నీకు తెలియని విషయాల గురించి నువ్వు నోరు మూసుకో. ఆడపిల్లల్తో ఎలా మాట్లాడాలో, ఏమి మాట్లాడితే బాగుంటుందో నాకు తెల్సు. వాళ్ళతో పొద్దు గడవాలంటే వాళ్లు చెప్పిన దానికంతా ఒప్పుకోవాలి. దేనినీ కాదన కూడదు" అన్నాడు. నేనన్నాను: "నువ్వు పొరపాటు పడుతున్నావు. మన దేశంలో కాలేజీల్లో చదువుతూన్న ఆడపిల్ల లెంత మందికి దేశంలో జరుగుతాని ఆడవాళ్ళని చిన్నా చూస్తారు! నీకు అంటే, నిజమైన అంటే ఏమిటి! వీళ్ల ఈ నాటి ప్రపంచం నుంచి తెగ్గొట్టుకుంటున్న పాతా లేమిటి! వీళ్లు కేవలం గాలి మేడల్లో నివసిస్తున్నారా? చుట్టూ ప్రపంచం గురించి తెలుసా? అంత చెత్త మాట్లాడితేనా గంట సేపయినా వాళ్లకుంటే కొద్ది అవకాశంలో, ఎంతో మందికి ఈ రోజు లభించని, తమకుమాత్రమే లభించిన ఈ అవకాశాన్ని వినియోగించుకో రాదూ! ఈ ప్రశ్న లన్నింటికీ సమాధానం దొరుకుతుందనుకున్నా-పోనీ వాళ్లు ఆలోచించరు. అది వాళ్ల లోటు. అంతే కాదు తప్పంతా వాళ్లది కాదు. గంటలు గంటలు అలా లెక్చర్లు దంచే మీరంతా శక్తివంచనుతూ, వాగుతూంటే తల లూగిస్తూ కూచోపోతే, వాళ్ల ఖాళీ బుర్రలకి కొద్ది ఆలోచన లివ్వరాదూ! నీ వాదనలన్నీ నా దగ్గరాకే అక్కడకుపోయి చేసేవన్ని పూర్తి అర్థంలేని సంభాషణలా!" నాకు ఆవేశం ఆగలేదు..."నీలాంటి వాళ్ళే నిజంగా ఈ అనుకూల వాతావరణానికంతకీ కారణం."

మా వాడు నన్ను తంతొమ్మిది వందల పద్నాలుగు-పద్దెనిమిది మనిషి వన్నాడు. నేను కాలాన్ని బట్టి నడుచుకోటం లేదన్నాడు. అసలు నాకు "స్త్రీ" అంటే అర్థం తెలీదన్నాడు.

"ఇంతకీ వామనాచారి అంటే ఇదన్న మాట వీళ్ల అభిప్రాయం. ఎంతమేలయిందో చూశావా ఈ వేళ..." అన్నాడు మా వాడు. వాడి కళ్లల్లో సంతృప్తి మెరపింది.

దారిపొడుగునా నా ఆలోచనలన్నీ వామనాచారిమీద వున్నాయి. ఇంత నీచంగా అతన్ని గురించి అనేటంత పరిస్థితి దిగజారిందా! పుస్తకాలు పోయిస్తే జీవితం సర్వం అయినట్లు భావించాలేమో!

ఇల్లు దగ్గర పడుతూంటే వామనాచారి ఇంట్లోంచి కకకకలు వినిపిస్తున్నాయి. అరడజనుమంది చేరినట్లున్నారు. కాళ్లు అప్రయత్నంగా వాళ్ళ దగ్గరకు ఈడ్చుకు పోయాయి. గది గుమ్మంముందు నిలబడి లోపలికి చూశాను. ఎవరూ నావైపు చూసేటంత తీరుబడిలేకుండా వున్నారు.

వామనాచారి ఏదో చదువుతున్నాడు... "...నీకోసం, ఈ నాగుండెల్లో బాధ, నిద్ర రాని ఈ పన్నెల రాత్రులు,... అహా! ప్రాణప్రియా నీకోసం కంటున్న ఈ కలలు ఎప్పటికి నిజమవుతాయో కదా!"

గొల్లుమన్నారంతనూ. బావుందన్నారు. "వామనాచారి ఒకే కవిత్వం రాస్తాడురోయ్" అన్నాడొకడు.

వామనాచారి మళ్ళీ చదువుతున్నాడు. "ఈ సంఘం పుట్టిది... ఈ ప్రపంచం కేవలం మోసం... నువ్వూ, నేనూ, నీలి మేఘం ఆకాశం..చంద్రుడు, నక్షత్రం... రెండుపద్యాలు... నీ అజ్ఞకోసం ఈ దాసుడు ఎదురు చూస్తున్నాడు... నువ్వొక ఒక్కసారి నవ్వితే, ఒక్కసారి చిన్న మాట మాట్లాడితే... ఈ విరహాగ్ని చల్లార్చి నీ పాదసేవకుణ్ణి చేసుకో... మాటలతో ఏం ప్రయోజనం ... నీవు లేందే జీవించ లేను..."

అందరూ చప్పట్లు చరిచారు. "చివరికి సంతకం పెట్టావా!" అన్నాడొకడు.

"పుట్టి 'ప్రియుడు' అని పూరుడున్నాను."

"ఎప్పుడు పోస్టుచేస్తావ్ ?" అన్నాడు మరొకడు.

జగద్విఖ్యాతి గాంచిన
జాండ్రపేట చూర్ణము
(రిజిస్టర్డు ట్రేడ్ మార్కు)
గ్యారంటీ ! వాడిచూడండి !!
సంజా, పాంసుక, గుల్మ, హృద్రోగములు, ఉన్మాదములు, రక్తప్రదరము, శ్వేతప్రదరములు, మొదలగు సర్వవ్యాధులను నివారించుటలో పాశుపతాస్త్రము వంటిది.
1 పొట్లము వాడిన పది హేనురోజులకే గుణము నిచ్చును.
15 రోజులకు సరిపడే పొట్లము 1-కి రు 5-0-0
వైద్యశేఖర, గుత్తి నాగయ్య
రిజిస్టర్డు ఫిజిషియన్
శ్రీ వెంకటేశ్వరాయుర్వేదాలయము,
జాంద్రపేట.
(వయా) చీరాల, గుంటూరుజిల్లా.

"ఇప్పుడే" అన్నాడు రామాచారి.

"సంతోషం కూడా చెప్పేయ్" అన్నాడింకో అతను.

"ప్రిన్సిపాల్ తో చెప్తే..." అన్నాడు కళ్ళల్లో భయం మెరుస్తూ!

"ఇంకేనా నీ ప్రేమ!"

"తమాషాకోయ్ ఇదంతా కూ" గది బద్దలయింది రామాచారి నవ్వుతో. లోపలికి వెళ్లాను. ఎవరూ మాట్లాడలేదు. రామాచారి ఉత్తరాన్ని మెల్లిగా పుస్తకంలోకి తోశాడు. అంతా నెమ్మదిగా జారుకున్నారు. ఆచారి గదిలో ఒదిగిల బడ్డాడు... "నీదంతా పోదర్ ప్రేమ అన్నావ్... ఇలా వినిపించేం!" అన్నాడు.

"ఎలా!" అన్నాను తెల్లబోయి. "ఓ అదా! అద్భుతం, అదేదో కథ రాస్తున్నారే! అయినా అది నాకేం నచ్చలేదు. చింపేస్తున్నా" కాగితం ముక్క ముక్క అయింది.

"అయితే నేను ప్రేమించకూడదా!" అన్నాడు కొంచెం తీక్షణంగా. నేను సమాధానం చెప్పలేదు. "నాకూ ఉంది కాని, సంతోషం పెట్టడానికైనా ధైర్యం లేనివాడిని, ఉత్తరం ఎందుకు వ్రాయడం!" అన్నాడు.

"మీతో చెప్పాల్సిన అవసరం లే" దన్నాడు. నువ్వు, మీరుగా మారటంలోనే ఆచారికి నాకూ మధ్య అగాధం ఏర్పడింది నాకు.

కోపంగానే అన్నాను... "రామాచారిగారూ! మీరు ప్రపంచజ్ఞానం ఏమాత్రం లేని వాళ్ళల్లా కనిపిస్తున్నారు. నిన్ను వాళ్లు 'గొర్రె' అంటున్నారు... తెలుసా! ఎందుకలా చూస్తారు నాకేసి! మీరు ఎదుటివాళ్ళ మనోభావాలు కనిపెట్టలేని వారు. ధైర్యం లేదు. అభిప్రాయాలు లేవు. జీవితం అంటే పోగుచేసుకోలేని గతం అనుకుంటే, సంతోషం లేని ఉత్తరాలనుకుంటే మీ అంతమాత్రం వక్కగలగాలే నరకం చేసుకోగలరు. మా పోదర్ ప్రేమ చివరికి ఈ స్థితి తెలపాలి. చివరికి ఏమయ్యిందో తెలుసా. మీరూ అనుకూలం గొప్పవాళ్ళలన్నా, మీరు చదువుకున్నా అయ్యోగ్యు" ఏదైనా అని మరింత గట్టిగా అన్నాను. "ఇది మనస్సు అయిష్టం అభిప్రాయం తపుర్చుకోండి."

అతనలా కోపం వచ్చినట్టు చేయిలో పడి పోయాడు.

రామాచారిలో ప్రశాంతమైన మార్పు వచ్చిందనుకుంటే చాలా పొరపాటు. ఇది జరిగిన కొన్నాళ్లలోనే అతనికి స్త్రీ స్నేహితులు దొరికారు. ఎవరని చూడనూ, ఇదివరకు ఇలాగే ఏదో ఘర్షణలో ఆవిల్లల్లో దెబ్బలాటలు పెట్టుకున్న అసంతృప్త జీవాలన్నీ రామాచారి వాళ్ళలాగే గళ్ళయ్యాలు కొలుచుకుంటూ గడుపుతున్నాడు. తమాషా పాలలన్నీ అలవాటు పడ్డాయి. వాళ్ళంతా తమ కసితీర్చుకుందుకు రామాచారిని వాళ్ళ చేతుల్లో బొమ్మను చేసుకున్నారు. రామాచారిలో విచిత్రధైర్యం వచ్చింది. వెకిలి వెకిలి మాటలు మాట్లాడటం, కన్నుగీటటం, రోడ్డు వారాల్లో పాత రామాచారి కాదు అతను.

కథలుమాత్రం చెప్పకు నేనారు. అతన్ని చెప్పు దెబ్బకొట్టిందో అమ్మాయి అని. ఇంకా ఇలాంటివి. నాకుమాత్రం నమ్మకం లేదు. కొందరు అమ్మాయిలు చూసీ చూడనట్టు పోతారు. కొందరు లోపల తిట్టుకుంటారు. కొందరు కొంతదూరం పోయినా భయపడి వెనక్కి తిరుగుతారు. ఓటమి మాత్రం ధైర్యం ఏమాత్రం లేని అనేక మంది కాలేజీ అబలలదే. జీవితం వాళ్ళకి నేర్పే పాఠాలేమీ లేవు. వాళ్లు నేర్చుకోరు కనక. నేర్చుకుందుకు ప్రయత్నించరు కనక... కృత్రిమ ఆనందాల్లో జీవితాన్ని చవిచూడబోయి, నిరాశ పొందిన, అంతా జీవితయాన ఆ ఎండమావుల్లోనే నీళ్లు తాగుతారు కనక...

రామాచారి నాచేతుల్లోంచి జారిపోయాడు. చివరకు నాలో మిగిలింది జాలి. అతనికి ఆత్మసంతృప్తి వుందా! నేను నమ్మను. ఆ వేదన, బాధ, తీరని తపన...

అతనికి ఇప్పటికీ అర్థంకాని ప్రశ్న: "ఇంత నేను ప్రయత్నం చేసినా, ఒక్క అమ్మాయి నావెంట పడదేం."

అతనికి నాక్కూడే సమాధానం: "జీవితం విలువలు నీ వనుకొన్నంత తేలిక కావు. నువ్వు జీవితాన్ని వెక్కిరించబోయావు. స్త్రీ అంటే నీదృష్టిలో ఏదో ఆటబొమ్మ. నీమార్గం నరకం కాకపోబట్టి నీకు దేనికీ ధైర్యం లేక పోయింది. సత్యానికీ, నీమ్యాదయదార్ధ్యల్యానికి జరిగిన యుద్ధంలో పాఠం నువ్వు నేర్చుకోలేదు. జారిపోయావ్. ఇంకా జారిపోతావ్. స్త్రీ కాని... పురుషుడు కాని ఎప్పుడేనా కాళ్లు జారతారు. జారతారు మనుష్యులు కాబట్టి. కూడగట్టుకోయి! యవ్వనాన్ని, జీవితాన్ని నేను నేరుగా బలిపెడితే చివరికి మిగిలేది అసంతృప్తి... అదే నీ పటువికి కారణం..."

అతను వదిలేస్తాడో లేదో నాకు తెలీదు. నా కవసరం కూడా. జీవితపు వది కలోమాత్రం అతను ఎప్పటికీ పొందు కాపడి, ఈనాడు కాలేజీల్లో చదువుతున్న వాళ్ళల్లో కొలకొద్ది అబ్బాయిల పాటిగా, జీవితం అంటే ఎప్పుడూ ఆలోచించటానికైనా వైముఖ్య బాధపడుతున్న అవతిల్లల పాటిగానూ చెప్పగలను. ★

ప్రకటన

తెలుగు పాఠకలోకానికి

మహాగావు రామకో 'మానవాణి'

నుంచి విరమించుకున్నట్లు తెలియజేస్తూ 'ధనస్సు' అనే మాసపత్రికను ఫిబ్రవరి 1 వ తేదీనుంచి ప్రచురించ దలచుకొన్నట్లు విన్నవించుకుంటున్నారు.

ధనస్సు ¼ క్రౌను సైజులో పుస్తకరూపమున వెలువడుతుంది. ముద్దులొల్కే ముఖచిత్రంతోను కొత్తస్టీల్సుతోను, ఆర్టు ప్లేట్లతోను చూడ ముచ్చటగా ఉంటుంది. 48 పేజీలలో విశాఖలోని డైరీ, వక్తృత్వప్రసంగము, భూగ్రహణం, కథలాశీరంగీసే, కి x రెట్ పక్షైన, ఇంకా సినిమా వార్తల వ్యాఖ్యలు, విమర్శలు, సమీక్షలతో విజ్ఞానవినోదాలు నిర్వగలదు.

ప్రారంభ సంచిక ఫిబ్రవరి 1 వ వెలువడుతుంది. విడిప్రతి 10 అణాలు. సాలుచందా 7-8-0 ఏజంట్లు అర్జనతో సొమ్ము పంపాలి. వివరములకు:

ధనస్సు కార్యాలయము,
మద్రాసు. 17.

ధాతువర్ధని


శుక్లనష్టమునకు ప్రశస్తమైనది. కాళ్ల నొప్పులు, బలహీనత, గుండెదడ, మేహము, నిస్సత్తువ, అతిమూత్రం మొ॥ వుండి ఇంద్రియమును వృద్ధిపరచి అధిక వంతోగళ కివిద్యుమ. సీసా రు. 4-12, వి. పి. రు. 6-14-0.

వైద్య మాకుకుంట మూత్రప్రశ్నల్కం

ఇండియన్ మెడికల్ హాల్

జింగ్ కొంపేట - విజయవాడ. 2.

([illegible])



తెలుగుబాల ★

శ్రీ మానేపల్లి సంగమేశ్వరకవి

౧

క్రీలనొసగీ, మేలునొసగే
పాలబుగ్గల పసిడిబాల!,
పూలకలిమీ తెలుగుదేశం
వెలుగో చిన్నారిబాల!!

౨

పచ్చపచ్చని భూములెల్ల
పైరులై బంగారుపండ
నిల్చి, ప్రకృతి కోకలొసగ
రాల్చరా రతనాల నవ్వులు!..

౩

కోడెదూడల నీడలాడే
పాడి, పంటల భాగ్యరాశీ!.,
వాడిపోవని తెలుగుపూల
మేడలో వారాడు బాల!! ...,

౪

కోసినవ్వుల భువనమోహన!
కానులా వరహాలనాన్న!!,
వాసికెక్కిన తెలుగుజ్యోతి,
వన్నెలా చిన్నారిమవాళి!!..,

౫

తెలుగుత్యాగయ దివ్యగానం,
తెలుగు బ్రహ్మయ దేవతత్వం,
తెలుగుతిక్కన తేటకవితా
తేజముల్ నీపూజ ఫలములు!...,

౬

ఆణిముత్తెపు సరులతీరా,
ఆంధ్రయక్షర పంక్తిబాలా!,
వీణపాడినయట్లు వినగా
వీనులకు నీ తెలుగు భాష!!,

౭

చందమామకు జ్ఞాతివై!, మా
మందిరములో జ్యోతివై!!., ఆ
నంద చందనసారు ముద్దుల
విందులిచ్చే యాంధ్రబాల!!!


★ పక్షులు ★



పికిలిపిట్టను బుల్బుల్ అని కూడా అంటారు. ఈ పిట్టలలో చాల రకాలున్నాయి. కొన్ని ఆకు పచ్చనివి, కొన్ని బూడిద రంగువి, కొన్ని గోధుమరంగువి. వీటిలో గోధుమరంగు పిట్టలు ముఖ్యమైనవి. ఎందుకంటే ఇవే సంగీత శబ్దాలు చేస్తాయి. దీని కూత ఎప్పుడూ ఉల్లాసంగా, మనోరంజకంగానే వుంటుంది. ఎక్కువగా తోటల్లో, దట్టటి ఆకుల నీడల్లో నివసిస్తుంది. ఇళ్ళలోకి కూడా వచ్చి గోలచేస్తాయి. ముఖ్యంగా కాశ్మీరంలోని శ్రీనగర్ లో ఇవి ఎక్కువ కనిపిస్తాయి. కాశ్మీర కవులు బుల్బుల్ పిట్టలమీద రాసి నన్ని పాటలు మరే పక్షులమీద రాయలేదు. ఈ పిట్టలు మార్చి, సెప్టెంబరు నెలల మధ్య గుడ్లు పెడతాయి. ఎండు పుల్లలను తెచ్చి పచ్చగడ్డి, ఆకులు మెండలైనవి చేర్చి దొన్నెలాగా గూళ్లు కడతాయి. తడవకు మూడు లేక నాల్గు గుడ్లు పెడతాయి.

భరద్వాజపక్షి

భరద్వాజపక్షి చూట్టానికి ఆడపిచ్చిక మాదిరిగా వుంటుంది. గోధుమరంగు. దీన్ని ఇంగ్లీషులో "స్కైలార్క్" అంటారు. ఇది ఎక్కువగా పచ్చిక మైదానాల్లోను, చెట్లు ఎక్కువగా లేని కొండప్రాంతాల్లోను కనిపిస్తుంది. జంటలుగాను, కుటుంబాలుగాను, అరుదుగా గుంపులుగాను కూడా తిరుగుతాయి. నేల మీద గింజలను, పురుగులను ఏరుకుని తింటాయి. చూట్టానికి అందంగా ఉండకపోయినా, ఈ పక్షి పాటలకు పెట్టింది పేరు. దీని ధ్వని అతి మధురంగా, ఓ గొప్ప సంగీతం వింటున్నంత అద్భుతంగా వుంటుంది. ఆడపక్షి గర్భిణిగా వున్న కాలంలో మగపక్షుల పాట విని తీరాలి. ఉదయవేళ, సాయంత్రవేళ మగ పక్షులు నేలమీద ఉన్నచోటనుంచే సూటిగా గాలిలోకి ఎగురుతాయి. తప తప రెక్కలు ఆడిస్తూ నిటారుగా చొచ్చుకుని పోతాయి. అలా ఎగురుతూ, ఎత్తుకుపోయిన కొద్దీ బిగ్గరిగా పాడుతూ కంటికిగాని, దూరదర్శిని యంత్రానికిగాని కనిపించనంత దూరానికి పోతాయి. అయినా దానిపాట స్పష్టంగా మనకి వినిపిస్తూనే వుంటుంది. అంత ఎత్తుకు పోయాక అక్కడ సుమారు పది నిమిషాలసేపు రెక్కలాడిస్తూ, పాటపాడుతూ, నిశ్చలంగా వుంటాయి. మళ్ళీ నేలమీదికి వచ్చేస్తాయి. ఆ దిగడంలో కూడా ఒక తమాషా చేస్తాయి. రెక్కలు ముడిచి కొంత దూరంవరకూ రాతిబెడ్డవలె పడిపోతాయి. మళ్లీ రెక్కలు విప్పి కొంచెంసేపు అల్లార్చి మళ్లీ సూటిగా పడిపోతాయి. మళ్ళీ కాసేపు రెక్కలు ల్లార్చి మళ్ళీ పడిపోతాయి. ఈ విధంగా అంచె లంచెలుగా గాలిలో దిగుతూ వస్తాయి. ఎక్కడనుంచి ఎగిరాయో అక్కడికే వచ్చి వాల్తాయి. ఫిబ్రవరి జూలై నెలల మధ్య గుడ్లు పెడతాయి. నేలలోనే చిన్న గొయ్యి తవ్వి పచ్చిక పరిచి దానిమీద తడవకు రెండునుండి నాలుగు వరకూ గుడ్లు పెడతాయి.



నూతిలో పులి

"చదువు కోవడం అయిం దన్నయ్యా...... కథ చెప్పవూ?"

"ఆ...బుద్ధిమంతుల లక్షణం అది. నిన్న చెల్లాయి చూశావా...పాఠం రాంకే కథ చెప్పమంటూ కూర్చుంది."

"ఇవాళ చెల్లాయికూడా చదువు కుంది అన్నయ్యా...అదుగో వస్తూనే ఉంది, పుస్తకాలు గదిలో పెట్టి."

"నిన్న చదువుకో లేదని కథ చెప్ప లేదు...ఇవాళ పాఠాలన్నీ వచ్చాయి.కథ చెప్పు పెద్దన్నయ్యా" అంటూ చెల్లాయి పరుగెత్తుకుంటూ వచ్చింది.

"ఆఁ...అయితే ఒక కథ చెప్తా వినండి."

అంటూ అన్నయ్య చెల్లాయినీ, తమ్ముణ్ణీ చెరోవైపు కూర్చో పెట్టు కొని కథచెప్పడం మొదలుపెట్టాడు.

"అనగా అనగా కొండపల్లిఅనే గ్రామం ఉంది. ఆ గ్రామానికి చేరువ లోనే ఒక పెద్ద గుట్టవుంది. దానినే కొండపల్లి ఖిల్లా అంటారు."


"అవునన్నయ్యా!... మొన్న మాబళ్లో మాష్టారు చెప్పారు ఆఖిల్లా సంగతి." అంటూ తమ్ముడు మధ్యలో అడ్డొచ్చాడు.

"అవును...ఆ ఖిల్లా యే ఇది. ఆఖిల్లామీద పెద్దపులులు, చిఱుత పులులు, సింహాలు, కోతులు, కొండముచ్చులూ ఇంకా ఎన్నో మృగాలు ఉంటాయి. గంధపుచెట్లు, కొలములు, తెలికొట్లూ ఉండేవి. బొమ్మల కొలువులో మనచెల్లాయిలు కొండపల్లి బొమ్మలని పెడు తూంటారు చూశావూ అవి ఈ ఊళ్లోనే నకాసాలు అనేవాళ్లు తయారు చేస్తూంటారు. ఇప్పటికీ కొండపల్లి బొమ్మలకి మన దేశం లోనేకాక, ఇతర దేశాలలోకూడా మంచి ప్రఖ్యాతి ఉంది. పూర్వం ఆఖిల్లా క్రింద దగ్గరలోనే ఎన్నో ఇళ్లు ఉండేవి. వేసవి కాలంలో చల్లగాలికని అంతా ఆరుబయటనే పడుకొనే వాళ్ళు. ఖిల్లామీద వుండే పెద్ద పులులు, చిఱుత పులులు ఈ ఆరుబయట పడుకున్న వాళ్ళ మీదు గానే గంతులు వేసుకుంటూ పోయే విట. అయినా ఆపడుకున్న వాళ్ళని ఏమీ చేసేవి కావట. తర్వాత తర్వాత ఆ ఖిల్లాక్రింద వుంటున్న మునలి వారంతా కాలం తీరి పోయాక, పడుచువాళ్లు అక్కడ వుంటానికి భయపడి, అక్కడి ఇళ్ళన్నీ వదిలేసి ఊళ్లోకి వచ్చి వుంటున్నారు. ఇప్పుడు అక్కడ పొలాలు, తోటలూ వున్నాయి. పశువులను మేతకై ఇప్పుడు అక్కడికే తోలుకు పోతుంటారు.

ఒకరోజున ఏమైందంటే, మామూలుగా గొడ్లను తోలుకొని రామన్న అనే కాపుల కుర్రాడూ, అతని నేస్తగాళ్లూ వెళ్లారు. అక్కడ దగ్గరిలోనే ఒక పాడుబడిన బావి వుంది. రామన్న ఆ బావి గట్టు మీద కూర్చుని పిల్లంగోరు వాయిస్తు న్నాడు. అతని నేస్తగాళ్లంతా కొంచెం దూరలో చెడుగుడి ఆట ఆడు కుంటున్నారు. ఇంతలో ఒక పెద్ద పులి రామన్నను చూసి, మింగే ద్దామని అమాంతం వాడిమీదకి

శ్రీ సింగరాజు లింగమూర్తి

దూకింది. బావి గట్టు మీదనే రామన్న ఏమరుపాటుగా పిల్లంగోరు వూదుతూ కూర్చున్నాడు కదూ, పులి మీద పడడంతోనే "అమ్మరోయ్యా" అంటూ బావిలో పడ్డాడు. రామన్నతో పాటు పెద్ద పులికూడా ఆ దూకుడికి బావిలో పడిపోయింది. "ధాం" అని బావి లోంచి పెద్ద చప్పుడైంది. ఆ



మా సంక్రాంతి కానుక

మూర్ఖపు సిద్ధాంతాల హద్దులలో మెలగుతూ, అధికార దుర్వినియోగం చేసేవారి దర్యలతులలోనైన యువతీయువకుల విషాదగాథ!



నటీనటులు:

పృధ్విరాజ్, నర్గిస్, రాజ్‌కపూర్, శశిరాజ్,
K. N. సింగ్, లీలాచిట్నిస్ లు

★

కథ:- కె. ఎ. అబ్బాస్
మ్యూజిక్:- శంకర్, జైకిషన్

★

రాజ్‌కపూర్

"ఆవార"

విజయవాడ: శ్రీ లీలామహల్
రాజమంద్రి: శ్యామలాటాకీస్
కాకినాడ: మినర్వా.

త్వరలో:- సరస్వతి - గుంటూరు.
సరస్వతి - విశాఖపట్టణం.

విడుదలకు సిద్ధంగావున్న చిత్రాలు:

R. పద్మనాభన్ ప్రొడక్షన్సువారి **రాజేశ్వరి** ★ ప్రతిభావారి **చిన్నకోడలు**

నవయుగ ఫిలిమ్సు

విజయవాడ :: గుంటకల్.

దూరంలో ఆడుకుంటున్న రామన్న స్నేహితులు ఈ చప్పుడు విని అంతా బావిదగ్గరకు పరుగెత్తివచ్చి, బావిలోకి తొంగిచూశారు. పాడుబడిన బావికదా నీళ్లు పచ్చగా, ఆకు అలములతో వున్నాయి. అందులో ఆ బావి చాలా లోతైందికూడా. రామన్న, పెద్దపులీకూడా మునుగుతూ తేలుతూ ఉండటం వాళ్లు చూశారు."

"భలే బాగుం దన్నయ్యా... రామన్నను చంపే స్తుందేమో పులి." అంటూ తమ్ముడు మధ్యలో ప్రశ్న వేశాడు.

"చెప్తా విను మరి...పెద్ద పులికి నీళ్లతో చెరలాటలాడడం ఎప్పుడూ అలవాటు లేదు. దానికి దాహం వేస్తే ఎంతో జాగ్రత్తగా ఏ చెరువు వద్దనో నిలబడి తాగుతుంది. అందులో ఇది లోతైన బావి. పాపం! రామన్నకు మునగలో మునక లేదు. పై ప్రాణాలు పైకే పోతున్నట్లు అనిపించాయి. పెద్దపులి గాండ్రుమని అరుస్తున్నది. రామన్న స్నేహితులు బావిలోకి చూస్తున్నారే కాని వాళ్లకి ఏం చేయాలో తోచలేదు. పెద్దగా కేకలుపెట్టి అక్కడికి కొంత దూరంలో పొలంలో పని చేసుకుంటున్న వారిని పిలిచారు. వాళ్లుకూడా పరుగెత్తి వచ్చారు. ఎవరికీ ఏం చేయాలో తోచడం లేదు. వాళ్లల్లో గఫూర్ సాహెబ్ అనేవాడు ఇదివరకు దొరల్తోపాటు తుపాకితో పులుల్ని చంపడం నేర్చుకున్నాడు. "ఇప్పుడు బావిలో ఉన్న దాన్ని చంపడం ఎట్లాగా?" అని గఫూర్ సాహెబ్ గడ్డం తడుముకుంటూ ఎంతోసేపు ఆలోచించాడు. చివరికి అక్కడవున్న వాళ్లతో "బావిలోకి తాడువెయ్యండి" అన్నాడు. అందులో ఒక పిరికి దద్దమ్మ "రామన్నకు బదులు పెద్దపులే తాడు పట్టుకొని వస్తే ఎట్లా?" అన్నాడు. "నీకి అకల్ లేదురా ఎంకన్నా! పులి తాడు పట్టుకొని పైకెట్లా వస్తాదిరే...నీకి ఫికర్ వుంటే పో—అరే, బావిలో తాడు దాలో భాయీ, నాకి ముఖం హెమీ దూస్తార్" అని సాహెబ్ తతిమ్మా వాళ్ళని హెచ్చరించాడు. ముత్తానికి ఎట్లాగైతే నేం ఒక పెద్ద తాడు సంపాదించి బావిలోకి వేశారు.

"రామన్నా—నీకి ఫికర్ లేదూ భాయీ!—అన్నీ ఘట్టిగా పకడో" అని సాహెబ్ కేకవేశాడు.

"తాడు పట్టుకున్నా" అని బావిలోంచి రామన్న జవాబిచ్చాడు.

అక్కడున్న పది పదిహేను

కొత్త ఆకర్షణ! **కొత్త ఆకర్షణ!**

ఆంధ్రదేశపు బాలబాలికాసీకానికి
మా సచిత్ర వారపత్రిక పాఠకలోకానికి
మేము సమర్పించే మరొక బంగరు కానుక

మార్క్ ట్వేన్ రచించిన !

హాకల్ బెరీఫిన్

జనవరి 23 నుండి బొమ్మరిల్లులో సీరియల్‌గా ప్రకటించబడుతుంది.

ఈ నవలలో మళ్ళీ టామ్‌సాయర్ వస్తాడు. హాకల్ బెరీతో కలిసి మళ్లీ అల్లరి పనులు చేస్తాడు. మొదటినుండి ఆఖరువరకూ పాఠకులను హాస్యంలో ముంచెత్తుతుంది యీ నవల. వింత మనుషులు, విచిత్ర మనస్తత్వాలు, విశాలమైన విజ్ఞానం, విశ్రాంతినిచ్చే వినోదం ఈనవల ప్రత్యేకతలు. అద్భుతమైన నవల చదివామనే సంతృప్తి కలగాలంటే "హాకల్ బెరీ ఫిన్" చదవండి.

1951 మొదల్

బెడ్‌ఫోర్డు ట్రక్కులు

మరియు

సింగర్, రోవర్, లాండ్‌రోవర్ కార్లు

మా విశాల స్టాకులలోనుండి డెలివరీకి దొరకును.

విక్రయించువారు: గోగినేని బ్రదర్సు బిజినెస్ లిమిటెడ్

కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాలకు

బెడ్‌ఫోర్డు ట్రక్కులకు డీలర్లు.

నెల్లూరు, గుంటూరు, కృష్ణా, తూర్పు పశ్చిమగోదావరి, విశాఖపట్నం జిల్లాలకు

సింగర్, రోవర్, లాండ్‌రోవర్ కార్లకు డీలర్లు.

పో. బా. నెం. 73
టెలిఫోన్ నెం. 237
విజయవాడ 1.



బ్రాంచి
టెలిఫోన్ నెం. 108
గుంటూరు.

సాంఘిక చిత్రకళా సృష్టిలో ప్రజావాణి మెప్పును పొందగల చిత్రం.

త్వరలో!

మెజస్టీ ప్రొడక్షన్ వారు సమర్పించనున్న

ప్రథమ తెలుగు సాంఘిక చిత్రం

అందాలు పెళ్లి

నిర్వహణ

స్వామి-పద్మనాభం



Majesty Production

For Particulars: MAJESTY PRODUCTION.

నుండి తాడు పట్టుకొని లాగలేక లాగుతున్నారు. కొంత సేపై లాగాకో లేదో, "ఢాం" అంటూ బావిలోంచి శబ్దం విన వచ్చింది. లాగుతున్న వారు క్రింద పడి పోయారు. "అరే... కోడిగా అయిందే రామన్నా" అంటూ బావిలోకి తొంగి చూశాడు సాహెబ్!

తమాషాగుంది, దురదృష్టం కాక పోతే! చిత్రం ఏమిటంటే, అక్కడ పులికున్న ఆకలిపోయి, ప్రాణం దక్కించుకోటం ఎక్కువగా అది భయపడింది. తన ప్రాణం దక్కాలంటే రామన్న ఒక్కడే సాధనం అనుకొని, పులి రామన్న భుజాలు పట్టింది. రామన్న అదృష్టం బాగుండలేక, కొంత దూరంలోనే పట్టు వదిలేశారు. ప్రాణం మీద వుండే తీపివల్ల కాబోలు, పులికి, రామన్నకి స్నేహం కుదిరింది.

మళ్లీ బావిలో రామన్నతో పాటు పులికూడ పైకివచ్చి, అంతరికీ చెమటలు పోశాయి. అంతా భయపడ్డారు. కపూర్ సాహెబ్ "అపాయంలేని ఉపాయం ఏమిటా" అని బాగా పరిశీలించుకుంటూ ఆలోచించ సాగాడు. ఎక్కువ ఆలస్యం చేస్తే పులి రామన్నను తినేస్తుందేమోనని కూడా సాహెబ్ భయపడ్డాడు. ఆలోచించి ఆలోచించి, చివరికి సాహెబ్, "అరేభాయీ!...మరం కోపిస్‌తో చేయాలిసవచ్చాడి. ఒకటి బడా ఎదుర్ కర్రా తెచ్చి దివిటీ కట్టండి" అన్నాడు. కొంత సేపట్లో సాహెబ్ పలుకో ప్రకారం చేశారు. మళ్లీ బావితో తాడువేశారు.

"రామన్నా భాయీ!...భయ పడొద్దు. పడుంకి దివ్వె పట్టిగా కట్టుకొని రామన్నటో—పులి నీకు దగ్గరలోకి భయం వస్తే, దాని మీద సెక సంగంలోనే పూరాచేస్తా" అని సాహెబ్ రామన్నకు ధైర్యం చెప్పాడు.

మళ్లీ అంతా తాడు పట్టుకొని లాగుతున్నారు. పులికూడా మళ్లీ రామన్న భుజాలను పట్టుకుంది. రామన్న పులితో సగానికి పైగా వచ్చాడు. "నీకు బయం వద్దు రామన్నా, కళ్లు మూసుకో— దాని పనిపట్టా" అంటూ, పెదుకు కర్రకు కట్టిన దివిటీని వెలిగించి, కపూర్ సాహెబ్ బావిలోకి వంగి, సూటిగా చూసి పులికళ్లకు అంటించాడు. ఇక చూసుకోండి. పులి గాండ్రు గాండ్రు మని బాధ్యం పెడుతూ రామన్నను వదిలి బావిలోకి పడిపోయింది. సాహెబ్ గంతులు వేస్తూ, అరే ఖుద్దీ లాగండి భాయీ!...ఇబ్బాట్ పులికి మార్ డాలాహాం" అని అరిచాడు.

పైకి లాగేప్పటికి రామన్నకు ఒంటిమీద స్పృహ లేదు. అతని భుజాలకు పులిగోళ్ల గాట్లుపడ్డాయి. బావిలోంచి పులి ఇంకా గాండ్రిస్తూనేవుంది. మెల్లిగా రామన్నకు స్పృహ తెప్పించారు. తర్వాత సాహెబ్ పలుకుతో రాళ్లు తెచ్చి ఒక అర్ధగంట సేపు బావిలోకి విసిరారు. ఆ రాళ్ల వర్షానికి పులి చచ్చిపోయింది. మెల్లిగా దానిని పైకితీసి చూశారు. దాని కళ్లు మాడిపోయి వున్నాయి.

చూశారా కపూర్ సాహెబ్ చెప్పిన అపాయంలేని ఉపాయం.

భలే బాగుందన్నయ్యా కథ— ఇహపోయి పడుకుందాం రారా చిన్నా అన్నయ్యా!" అంటూ చెల్లాయి తన పక్కమీదికి పోయింది. ★

సంక్రాంతి కానుకకు ప్రపంచ ప్రఖ్యాతిచెందిన యీ దిగువ H. M. V. రేడియోలు మా రెడి స్టాకునుండి సప్లయి చేయబడును.



(1)	H. M. V.	5 వాల్వులు	3 బాండ్సు	AC	- బోర్డ్	E37	రు 495/-
(2)	,,	5 ,,	3 ,,	AC	,,	5114	రు 485/-
(3)	,,	6 ,,	5 ,,	AC	,,	5113	రు 750/-
(4)	,,	7 ,,	5 ,,	AC	,,	5107	రు 995/-
(5)	,,	5 ,,	5 ,, 6 వోల్ట్సుమీద పనిచేయు కార బ్యాటరీ రేడియో			5605	రు 695/-
(6)	,,	5 ,,	3 ,, డ్రైబ్యాటరీ రేడియో			K 16 B	రు 445/-
(7)	R. C. A.	6 ,,	3 ,, కొత్త మోడల్ కం డ్రైబ్యాటరీ రేడియో			QB 431	రు 485/-

రేడియో రిపేరింగు గ్యారంటీగా చేయబడును.

మాధవ అండ్ కో॰ పాల్కుగోటై, పో. బా. నెం 55, విజయవాడ.

సంక్రాంతి కానుకలు

క్రొత్త సంవత్సరమునకు ప్రతి గృహమునకు, ఆఫీసులకు, హోటల్సుకు, సినిమాహాల్సుకు ఉపయోగకరమగు ప్రసిద్ధిచెందిన స్టీల్ మాస్టరు కంపెనీవారి ఇనప బీర్వాలున్నూ మరియు రెమింగ్‌టన్ కంపెనీవారి పోర్టబుల్ టైపురైటర్లు, H. M. V. కంపెనీవారి యెలక్ట్రికల్ గృహోపకరణములు (రేడియోలు, గ్రామఫోను, రూమ్‌హీటర్సు, టోస్టర్సు) యెలక్ట్రికల్ రిఫ్రిజిరేటర్లు మా వద్ద దొరుకును.

మాధవ అండ్ కో, పార్కు రోడ్డు, పోస్టుబాక్సు నెం. 56, విజయవాడ.

TONSINOL CURES

ENLARGED TONSILS

Without Operation

31,000 టాన్సిల్సు కేసులకు పైగా టాన్సినాల్ మందుచే గ్యారంటీగా కుదిర్చెను. గొంతు, ముక్కు చెవి బాధలను ఆపరేషను లేకుండా మా టాన్సిల్సు కి స్పెషలిస్టుగారి సలహా పొందండి.

40 రోజులకు 9-0-0; 20 రోజులకు 5-0-0.

నాస్ట్రినాల్: ముక్కులో కండలు పెరుగుట, వాసన తెలియకుండుట, తలనొప్పి వీటిని ఆపరేషను లేకుండా కుదుర్చును. పెద్దబుడ్డి 4-8-0; చిన్నబుడ్డి 2-8-0. ఆర్డరుతో ¼ సొమ్ము అడ్వాన్సు పంపాలి. అన్ని మందుల షాపుల్లో అమ్మబడును.

టాన్సినాల్ లేబరేటరీ 58, గోవిందప్ప నాయకన్ వీధి, మద్రాసు.

"సంక్రాంతి కానుక"

గడియారములు తగ్గింపు ధరలు

8½ & 10½ లైన్ల వాటర్ ప్రూఫ్ వాచీలు, 15 x 17 జూవెల్సు.
ధరలు రూ 70/- నుండి రూ 120/- వరకు

ఇతర గడియారముల వివరములకు వ్రాయుండి.

"రిపేరింగు గ్యారంటీ"

మినర్వా వాచి కంపెనీ (రిజిష్టర్డు)

పార్కు రోడ్డు : : విజయవాడ.

జీర్ణ వృద్ధికి

స్త్రీలకు టానిక్

గర్భిణీలకు

రక్తస్రావ టానిక్

బాలురకు

కస్తూరి మాత్రలు

గోరోజనమాత్రలు

విరేచన మాత్రలు

బాలురకు టానిక్

ది యునైటెడ్ కనసరన్,
54, బందరు వీధి, మదరాసు.

1952

తిథి, వార, నక్షత్ర, వర్జములు గంటల్లో గుణించబడి ప్రసిద్ధిచెందిన మా నవ సంవత్సర

శ్రీ రామా

ఆఫీసు క్యాలండరు విక్రయమువలన పెద్దమొగా వున్నది ఆర్డరుకు త్వరపడుడు.

శ్రీరామా ప్రింటింగు వర్క్సు.
54, నారాయణ ముదలి వీధి, మదరాసు-1.

కాశ్మీర్

గిరిజా & కో. రాజమండ్రి

మహాసూతికావాత గజాంకుశము

ఈ ఔషధరాజము శిశువులకు కలుగులక్షీర్ణం, విరేచనములు, మలబద్ధకము, వాంతులు, దగ్గు రొంప, జ్వరం వీరి పాపచిన్ని, అజీర్ణ ఐబ్బులకున్ను, పెద్దలకు దగ్గు, వగర్పు, ఆయాసము, గుండెనొప్పి, కలరా, మూర్ఛ

వాతవాతము, యిందువలన మూతి వంకరబోవుట, మాట రాకపోవుట, ధనుర్వాతాది ఎనుబది వాతములు. ఆస్త్మా మొదలగు వ్యాధులకున్ను, స్త్రీలకు కలుగు ఋతుశూలం గర్భస్రావము, గర్భవిచ్ఛిత్తు, ఎనిమిది మాసములు లోపల గర్భము చెడుట, గర్భము నందు శిశువు మృతినొందుట ప్రసవించిన వెంటనే శిశువు మృతిచెందుట, నెలల పూర్తికాకనే గర్భిణులకు కలుగు కడుపునొప్పి, మందు సేవించినవెంటనే నొప్పి ఆపి సుఖముగ ప్రసవింపచేయుటకు 1-2 మోతాదులలో సుఖముగ ప్రసవింపజేయుట, సూతికాది మహావాతములు, బాలింతలకు వాసనతో కూడియుండు తెలుపు 1-2 మోతాదులలో నివారించును, శ్లేష్మవ్యాధులు, న్యుమోనియా, డబల్ న్యుమోనియా వగైరా సన్నిపాతములకు (1-2 మోతాదులలో నివారించును.)

ఇయ్యది శరీరము చల్లబడి నాడి తగ్గి శ్లేష్మము కంఠగతమై పండ్లు గిట్టకరచి మందు దిగవిడకయున్నను ఇంజక్షను చింతామణి మొదలగునవి నిరుపయోగమైనపుడు ఈ ఔషధము 1-2 మోతాదులు ఉపయోగించిన మరుక్షణమందే రోగిని మాట్లాడించి నిల్లవగైరాలు వ్రాయించుటకు శక్తి కలుగజేయును, లేక చాలాకాలము జీవింపజేయును.

ఇయ్యది మూడు దినములనుండి మాఆశ్రమమున వాడబడుచు ఎటువంటి భయంకర అసాధ్య దీర్ఘవ్యాధులయందైనను 6 మొదలు 16-20 నిముషములలో కస్తూరి ఇతర మందులు దినములకొలది వాడినను చేయలేని సుగుణము తెల్పినయో యీమందు ఉపయోగించిన వెంటనే వ్యాధిని అణంకపరచి సుఖముగ కలుగజేయును. అప్పుడు జన్మించిన శిశువు లగాయతు వీరు యవ్వనవృద్ధులవరకు స్త్రీ పురుషులెల్లరు సేవించవచ్చును. మోతాదు హెచ్చుతగ్గులవల్లగాని అపథ్యములవల్లగాని ఎట్టి దుర్గుణములు కలుగజేయదు.

ఈ ఔషధము ఇండియా, బర్మా, సిలోను మొదలగు అనేక ప్రదేశములలోని వైద్యులు, ఉద్యోగస్తులు, శ్రీమంతులు, సామాన్యులవలన వాడబడుచు మిక్కిలి కీర్తి సార్జించి అనేక యోగ్యతాపత్రములు బడసియున్నది.

రు. 45-0-0, రు ½ 23-0-0, రు ¼ 12-0-0; రు 1/8 6-4-0; రు 1/16 3-4-0

పై ఒక మందుకు మాతన వివరములతో 24 పేజీల అనుపానదీపిక, అర్థ యిచ్చువారు రు 2-0-0లు అర్థాణా తపాలాకు 0-2-0 స్టాంపు పంపవలెను

శ్రీ రామచంద్రాయుర్వేదాశ్రమమ్,

రాజవైద్య: నరసింహం పంతులు, హెచ్. వి. వి. సన్సు,

రామచంద్రపురం, తూ|| గోదావరి జిల్లా,

మద్రాసుకు దక్షిణ ఇండియాకు డిస్ట్రిబ్యూటర్లు,

ఎస్. ఎన్. శర్మ, 9 మారెళ్ల స్వామిఅయ్యరు వీధి, మంగంబాకం, మద్రాసు 6.

గడియారములు కొనేముందు గాని, రిపేరు చేయించే ముందుగాని, మా షాపును దయచేయ ప్రార్థన.

షేక్ హీరా అండ్ సన్సు

పోస్టుబాక్సు నెం. 47-విజయవాడ

రీస్టు డీలర్లు:

వెస్టెండ్ ఫేవర్లూబా గడియారాలకు

ఇంకా మా వద్ద అన్ని రకముల, హైక్లాసు వాటర్ ప్రూఫ్, షాక్ ప్రూఫ్ గడియారములు సరసమైన ధరలకు కొనగల రిపేరింగు గ్యారంటీ

వైబ్రా
గర్భాశయ రోగనివారిణి

సర్వ గర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టి, సంతానము కలుగ జేయుటలో మా వైబ్రో ఎట్టి ఘనత వహించినది. అన్ని షాపులలో దొరకును.

రు 2-8-0

KL

కృష్ణా లేబరేటరి
బెజవాడ

తెలుగు విశ్వవిద్యాలయం గ్రంథాలయం
1073
-11-94

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St., Madras

R పద్మనాభన్
వారి

రాజేశ్వరి

తెలుగు

శ్రీరామమూర్తి, శ్రీరంజని, మాధురీదేవి,
కనకం, డా॥ సుబ్బారావు, రేలంగి...



డిస్ట్రిబ్యూటర్సు: ఆంధ్ర, సీడెడ్ జిల్లాలకు: నవయుగ ఫిలిమ్స్ విజయవాడ.

యువావారి

టింగ్ రంగా

డైరెక్టర్............B.A. సుబ్బారావు

స్టుడియో
వాహిని

ప్రొడ్యూసర్
P.S. శేషాచలం

రచన
తాపి

YUVA

(తమిళం - 'శ్యామల')

[illegible] - పూర్ణా పిక్చర్స్ లిమిటెడ్, విజయవాడ.